ఈనాడు హైదరాబాద్ HMDA
ఆదివారం అక్టోబరు 6, 2024

ఉలికిపడకే మనసా.. కుదుటపడేలా భరోసా

ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంలో..
- నిత్యం ఓపీకి వచ్చేవారు 700 మంది
- వీరిలో కుంగుబాటు లక్షణాలున్న వారు 20-30 శాతం
- ఏదోఒక మానసిక రుగ్మత 30 శాతం
- యాంగ్జైటీ (ఆత్రుత) 25 శాతం
- స్కిజోఫ్రీనియా 2 శాతం



ప్రారంభమైన ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

ప్రతి వ్యక్తికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యం. ఉరుకుల పరుగుల జీవితంలో తీవ్ర ఒత్తిడి కారణంగా చాలామంది ఏదో ఒక మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. దానిని నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్ర కుంగుబాటుకు దారి తీసి చివరికి ఆత్మహత్యలకు కారణమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రవారం నుంచి ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించనున్నారు.

ఈనాడు, హైదరాబాద్

ఈ లక్షణాలు ఉంటే..
- అతిగా భయపడటం, ఆందోళన, అనుమానం
- తనలో తాను నవ్వుకోవడం, మాట్లాడుకోవడం
- నిరాశ, నిస్సహాయతతో కూడిన అనుభూతి
- చిరాకు, మతిమరుపు, అల్ప స్వభావం
- ప్రతికూల ఆలోచనలు నియంత్రించలేకపోవడం
- ఆకలి, నిద్ర లేమి, లైంగిక నిరాసక్తి
- మంచి చెడుల మధ్య విచక్షణ జ్ఞానం కోల్పోవడం
- ఎవరికి వినిపించని మాటలు తనకి వినిపించడం
- సమాజానికి దూరంగా ఉండటం.

సామాజిక బిడియంతో చాలామంది మానసిక ఇబ్బందులను బయటకు చెప్పుకొనేందుకు ఇష్టపడరని, చికిత్సతో నివారించవచ్చునని పేర్కొంటున్నారు.

మానసిక రుగ్మతలకు కారణాలు..
- న్యూరో ట్రాన్స్‌మీటర్లు.. నాడీకణాలు ఒక దానితో మరొకటి సంకేతాలు పంపించుకోవడంలో సహాయపడతాయి. వీటిలో సమతుల్యం లోపిస్తే మానసిక సమస్యలకు దారితీస్తుంది.
- కుటుంబంలో ఒకరికి మానసిక అనారోగ్య లక్షణాలు ఉంటే మిగతా సభ్యులు కూడా వాటి బారిన పడే అవకాశం ఎక్కువ. అయితే అందరిలో ఈ సమస్య వస్తుందని కచ్చితంగా చెప్పలేం.
- అంటురోగాలు, మెదడు భాగాల్లో లోపాలు కూడా మానసిక రుగ్మతలకు దారితీస్తాయి. వ్యక్తి ఆలోచన విధానం, పరిసరాలు, పరిస్థితులు, అలవాట్లు, రోగాలు కూడా దోహదం చేస్తాయి.
- మానసిక సమస్యల్లో కుంగుబాటు, తీవ్రమైన ఆత్రుత, బైపోలార్ డిజార్డర్, మానియా, స్కిజోఫ్రీనియా ప్రధానమైనవి.

భయపడొద్దు.. బయటపడొచ్చు..
- అనిత రాయిరాల, ఎర్రగడ్డ ఆసుపత్రి సూపరింటెండెంట్

మారుతున్న జీవనశైలి, ఒంటరి జీవితాలతో చాలామంది మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుంగుబాటు పెద్ద ముప్పుగా మారుతోంది. వ్యాధి తీవ్రతకు అనుగుణంగా మందులు వాడటం చాలా ముఖ్యం. కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ, ఇంటర్ పర్సనల్ థెరపీలతో నయం చేయవచ్చు. ఈ వారోత్సవాల ద్వారా ప్రజలకు మానసిక సమస్యలపై చైతన్యం చేయడంతోపాటు చికిత్సలూ అందిస్తాం.

హైదరాబాదీ మృగరాజు



క్రూరమృగాలు, మద గజాలు..వన్యప్రాణులు ఏవైనా వాటికి హాయిగా జోల (ట్రాంక్విలైజేషన్) పాడేస్తారు నగరానికి చెందిన షఫత్ అలీఖాన్. సాయం అందించాలంటూ కోరితే చాలు తుపాకీ వేసుకొని వెళ్లిపోయే ఏకైక లైసెన్స్ హంటర్ ఆయన. ఏసీగార్డ్స్ ప్రాంతానికి చెందిన షఫత్‌ది ఐదేళ్ల ప్రాయం నుంచే తాతతో పాటు తుపాకీ పట్టుకుని వేటకు వెళ్లిన అనుభవం.. జంతువుల ప్రవర్తనను పసిగట్టే నైపుణ్యాలు నేర్పాయి. అవే ఇప్పుడు జనాలను రక్షించే 'మృగరాజు'ను చేశాయి. ప్రస్తుతం ఉదయ్‌పూర్‌లో పదుల సంఖ్యలో ప్రాణాలను పొట్టన బెట్టుకున్న చిరుతపులిని పట్టుకునే బృందంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. - **ఈనాడు, హైదరాబాద్**



క్రూర మృగాల నుంచి ప్రజలను రక్షిస్తున్న షఫత్ అలీఖాన్

ఉదయ్‌పూర్‌లో రెస్క్యూ ఆపరేషన్..
రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్రాంతంలో ఓ చిరుత స్థానికులకు, అటవీ అధికారులకు చుక్కలు చూపిస్తోంది. ఎనిమిది మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో అక్కడి అటవీశాఖ చిరుత కనిపిస్తే కాల్చేయాలని ఉత్తర్వులిచ్చింది. అక్కడి అటవీ అధికారులు 'షార్ప్ షూటర్' అయిన అలీఖాన్ సాయం కోరారు. ఇందుకోసం ఆరుగురితో కూడిన షూటర్ల బృందాన్ని ఎంపిక చేశారు. అందులో అటవీ, పోలీస్, ఆర్మీ సిబ్బంది ఉండగా బయటివారు షఫత్ మాత్రమే.

పట్టుకోవడమే తొలి ప్రాధాన్యం..
సాయం కావాలంటూ ఫోన్ వస్తే వయసు (65)ను లెక్క చేయకుండా తుపాకీ భుజాన వేసుకొని వెంటనే బయలుదేరుతారు. క్రూరమృగాలను పట్టుకోవడమే తొలి ప్రాధాన్యత అని.. చంపడం చివరి అంకమని అలీ చెప్పుకొచ్చారు. బిహార్‌లో 5 మందిని చంపిన గజరాజును చంపాలంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేస్తే మత్తు ఇచ్చి బంధించి అక్కడి 'జూ'కి తరలించానన్నారు. ఆ ఏనుగుకు తనకు మంచి అనుబంధం ఉందన్నారు.

100కు పైగా ఆపరేషన్లు...
షఫత్ అలీఖాన్ తాత నవాబ్ సుల్తాన్ అలీఖాన్ బహదూర్ బ్రిటిష్ దొరలకు వేట సంరక్షకుడిగా, సలహాదారుగా ఉండేవారు. చిన్నప్పటి నుంచే తాతతో కలిసి అడవుల్లోకి వేటకు వెళ్లడం, జాతీయ స్థాయిలో షూటింగ్ ఛాంపియన్ అయి ఉండటమూ ఆయనకు కలిసొచ్చింది. షఫత్ వద్ద ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు హిమాచల్‌ప్రదేశ్, బిహార్, కర్ణాటక రాష్ట్రాల్లోని అటవీశాఖ అధికారులు, పశువైద్యులు శిక్షణ పొందుతుంటారు. షఫత్ తొలిసారి తన 19వ ఏట 1976లో కర్ణాటకలోని మైసూర్‌లో వేర్వేరు సమయాల్లో 12 మందిని చంపిన మదగజానికి మత్తిచ్చి పడగొట్టారు. కర్ణాటకలోని హెచ్‌డీ కోటలో పులితో ఆయన 'వేట' ప్రారంభమైంది. 100కు పైగా ఆపరేషన్లలో పాల్గొని చిరుతలు, పులులు, ఏనుగులను బంధించారు. వైశాలీ జిల్లా (బిహార్) కలెక్టర్ చేతుల మీదుగా ఇటీవల లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు.

బాగోగులు చూడమన్నందుకు తండ్రిని చంపిన కొడుకు



మృతుడు రాములు

శంషాబాద్, న్యూస్‌టుడే: వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన ఒక్కగానొక్క కుమారుడు కసాయిగా మారాడు. ఇంటికి రాకుండా అత్తాగారింట్లో ఉంటున్నాడని మనోవేదనకు గురైన తండ్రి మందలించాడు. కోపోద్రిక్తుడైన కుమారుడు గొడ్డలితో తండ్రిని అతి కిరాతకంగా హత్య చేశాడు. ఈ సంఘటన శంషాబాద్‌లో శనివారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఊటుపల్లిలోని ఇంద్రానగర్‌కు చెందిన ఆకుల రాములు(55), పోచమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు శివకుమార్ సంతానం. రోజువారీ కూలీలు. వీరి పిల్లలందరికీ వివాహాలు చేశారు. శివకుమార్ ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవిస్తున్నాడు. కొంత కాలంగా అతడు ఇంటికి రాకుండా అదే ప్రాంతంలోని అత్తగారింట్లో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో తాము వృద్ధులమయ్యామని, తమను ఎవరు చూడాలని అక్కడికి వెళ్లి అతడిని రాములు మందలించాడు. ఈ క్రమంలో తండ్రీకుమారుడి మధ్య మాటామాట పెరిగింది. కోపోద్రిక్తుడైన శివకుమార్ గొడ్డలితో తండ్రి తలపై వేటు వేశాడు. స్పృహ కోల్పోయిన తండ్రిని ఆటోలో ఇంటికి తరలించి పరారయ్యాడు. సమాచారం అందుకున్న బంధువులు వచ్చేసరికి రాములు ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని ఉస్మానియా శవాగారానికి తరలించారు.

జలమండలి.. దసరా ధమాకా

- బకాయిలపై ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ
- ఈ నెలాఖరు వరకు అందుబాటులో పథకం



ఈనాడు, హైదరాబాద్: జలమండలి దసరా దమాఖా ప్రకటించింది. నీటి బిల్లులు బకాయి పడ్డ వినియోగదారులకు మరోసారి వన్‌టైం సెటిల్‌మెంట్ స్కీం(ఓటీఎస్) అందుబాటులోకి తెచ్చింది. ఈ నెలాఖరు వరకు పథకం అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు పట్టణ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. నీటి బిల్లుల బకాయిలను వినియోగదారులు ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా ఈ స్కీం ద్వారా ప్రయోజనం పొందవచ్చు. కేవలం బిల్లులు ఒకేసారి చెల్లిస్తే సరిపోతుంది. గ్రేటర్ వ్యాప్తంగా ఇప్పటికే గృహ, ఇతర నల్లాల బకాయిలు రూ. 1200 కోట్లకు చేరాయి. డివిజన్ 1 నుంచి 5 వరకు ఎక్కువ బకాయిలు పేరుకుపోయినట్లు తెలుస్తోంది. బకాయిలపై జలమండలి 18 శాతం వడ్డీ, ఆలస్య రుసుంలు విధిస్తోంది. గతంలో ఈ స్కీం ద్వారా రూ. 600-700 కోట్లు ఖజానాకు చేరాయి. ఈ నేపథ్యంలో మరోసారి ఓటీఎస్‌తో బకాయిలపై వడ్డీ, రుసుం రాయితీలను అందిస్తోంది. వినియోగదారులు స్థానిక జలమండలి కార్యాలయాల్లో సంప్రదించాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సూచించారు.

ఎవరు అర్హులంటే..
- ఓటీఎస్ అక్టోబరు 31 వరకు మాత్రమే అమల్లో ఉంటుంది.
- నల్లా కనెక్షన్ యాక్టివ్‌లో ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
- గతంలో ఓటీఎస్ పథకాన్ని వినియోగించుకోని వారు.. ఒకేసారి బిల్లు మొత్తం చెల్లిస్తే. ..ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ అవుతాయి.
- గతంలో ఈ స్కీం ద్వారా ప్రయోజనం పొందిన వారికి ఆలస్య రుసుం, వడ్డీలో 50 శాతం వరకు మాఫీ చేస్తారు.
- ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకునే వారు.. భవిష్యత్తులో రెండేళ్లపాటు క్రమం తప్పకుండా నీటి బిల్లులు చెల్లిస్తామని జలమండలికి అఫిడవిట్ ఇవ్వాలి.
- ఒకవేళ భవిష్యత్తులో బిల్లులు చెల్లించకపోతే.. ఈ పథకం ద్వారా పొందిన ప్రయోజనాన్ని రద్దు చేస్తారు. తిరిగి బిల్లులు మొత్తం వడ్డీ, ఆలస్య రుసుంతో చెల్లించాలి.
- మేనేజర్ స్థాయిలో రూ. 2000, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ. 2000 నుంచి 10 వేల వరకు, జీఎం స్థాయిలో రూ. లక్ష వరకు, సీజీఎం రూ. లక్షకు పైన మాఫీ చేసే అధికారం ఉంది.

హోటళ్లలో సీసీ కెమెరాలతో నిఘా
జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ



ఈనాడు డిజిటల్, హైదరాబాద్ : గ్రేటర్‌లోని 50మంది సామర్థ్యం దాటిన హోటళ్లలో వంటగదులు, భోజనశాలలో సీసీ కెమెరాలు ఇక నుంచి తప్పనిసరి. వినియోగదారులకు శుచి, శుభ్రమైన ఆహారం అందించేందుకు వీలుగా ఈ నిబంధనను తప్పకుండా అమలు చేయాలని జీహెచ్ఎంసీ ఆదేశించింది. నగరంలో చాలా హోటళ్లలో పారిశుద్ధ్యం దారుణంగా ఉంటోంది. రోజుల తరబడి ఆహార పదార్థాలను ఫ్రిజ్‌ల్లో పెట్టి అవే మళ్లీ మళ్లీ వేడి చేసి వినియోగదారులకు వడ్డిస్తున్నారు. కొన్ని హోటళ్లలో బొద్దింకలు, తల వెంట్రుకలు లాంటివి దొరుకుతున్నాయి. శుభ్రమైన తాగునీటిని కూడా అందించడం లేదు. ఈ నేపథ్యంలో హోటళ్లపై బల్దియా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి హోటల్‌లో సీసీ కెమెరాలు పెట్టి వాటిని జీహెచ్ఎంసీ కార్యాలయానికి అనుసంధానం చేయడం, లేదంటే ఏదైనా తప్పు జరిగినప్పుడు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోనున్నారు. నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.





సచివాలయం ఎదుట బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగినులు, కుటుంబ సభ్యులు

పడతుల వైభోగం.. బతుకమ్మ వైభవం

బతుకమ్మ సంబరాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం పలువురు సచివాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో వేడుకలు నిర్వహించారు. యువతులు దాండియా ఆడి సందడి చేశారు.



పేట్లబుర్జులోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో సందడి చేస్తున్న నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్, ఆయన భార్య లత, డీసీపీలు రక్షితాకృష్ణమూర్తి, స్నేహామెహ్రా, ధారా కవిత



ఓయూలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి సీతక్క



కోఠిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం (టీఎంవీ)లో విద్యార్థినులు, అధ్యాపకుల ఆట



ఎస్సీఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణంలో మేయర్ విజయలక్ష్మి

హెచ్-సిటీకి రూ.250కోట్లు

మొదటి త్రైమాసిక నిధులిచ్చిన ప్రభుత్వం

ఈనాడు, హైదరాబాద్: జీహెచ్ఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 250 కోట్లు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం పద్దులో జీహెచ్ఎంసీకి రూ. 2,654 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. అందులోని మొదటి త్రైమాసికం నిధులను శనివారం బల్దియా ఖాతాకు బదలాయించడంతో కమిషనర్ ఆమ్రపాలి సంతోషం వ్యక్తం చేశారు. పైవంతెనలు, వరద నాలాలు, ఇతర రోడ్డు అభివృద్ధి పనులతో రూపుదిద్దుకున్న హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నొవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఈ నిధులను ఉపయోగిస్తామని తెలిపారు.

అభివృద్ధి పనులకు ఊతం.. జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ఐదేళ్లుగా అప్పులతో నెట్టుకొస్తోంది. ప్రస్తుతం బల్దియాపై రూ. 6వేల కోట్లకు పైగా బ్యాంకు రుణాలున్నాయి. చిన్న తరహా గుత్తేదారులకు రూ. 1,000కోట్లు, పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి సంబంధించిన గుత్తేదారులకు రూ. 500 కోట్ల బకాయిలను ఏడాదిన్నరగా చెల్లించట్లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటీ ప్రాజెక్టును బల్దియాకు అప్పగించింది. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో హెచ్-సిటీ పనులకయ్యే వ్యయాన్ని భరించలేమని అధికారులు సర్కారుకు నివేదించింది. ఏటా రూ. 2,500కోట్ల నిధులు ఇస్తే మౌలిక సౌకర్యాలను మెరుగుపరిచే హెచ్-సిటీ సాధ్యపడుతుందని ఇంజినీర్లు స్పష్టం చేశారు.

ఇంటింటి చెత్త సేకరణపై నిఘా

- మొబైల్ యాప్‌తోనూ పర్యవేక్షణ



ఈనాడు, హైదరాబాద్: పారిశుద్ధ్య విభాగాన్ని గాడిలో పెట్టడంపై జీహెచ్ఎంసీ దృష్టిపెట్టింది. సాంకేతికతను ఉపయోగించుకుని ఇంటింటి చెత్త సేకరణను పకడ్బందీగా చేపట్టేందుకు కసరత్తు ప్రారంభించింది. రెండు, మూడు రోజులకు గానీ స్వచ్ఛ ఆటోలు చెత్తను తీసుకుపోవట్లేదని అన్ని డివిజన్ల నుంచి జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో.. లోటుపాట్లను సరిదిద్దాలని కమిషనర్ ఆమ్రపాలి దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ) పేరుతో నిఘా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆమేరకు ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్) టెండరు ప్రక్రియను పూర్తి చేసి.. కన్సల్టెన్సీ ద్వారా, ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) సాయంతో అధ్యయనాన్ని చేపట్టింది. త్వరలో సర్వే నివేదిక అందుతుందని, అనంతరం పూర్తిస్థాయి ప్రణాళికను(డీపీఆర్) రూపొందించి, కంట్రోల్ రూము, మొబైల్‌యాప్‌ను ఏర్పాటు చేయనున్నారు.

సమస్యలపై అధ్యయనం.. నగరంలో 25లక్షల ఇళ్లు ఉన్నాయి. వాటి నుంచి రోజూ చెత్తను సేకరిస్తే.. వీధుల్లో చెత్త కుప్పలు దాదాపు కనుమరుగవుతాయి. సగం మంది స్వచ్ఛ ఆటోల డ్రైవర్లు రోజూ చెత్త సేకరణకు వెళ్లట్లేదు. ఈ నేపథ్యంలో.. చెత్త సేకరణలో ఆటో కార్మికులకు ఎదురవుతోన్న సవాళ్లు, వారి వల్ల ప్రజలకు కలుగుతోన్న ఇబ్బందులు, ఇంటి చెత్తను రోజూ సేకరిస్తే.. వ్యాపార కేంద్రాల్లోని వ్యర్థాలను ఎవరు సేకరించాలి, పార్కులు, ప్రభుత్వ స్థలాల్లో ఉత్పత్తయ్యే చెత్తను ఏం చేయాలి, ఇలాంటి అనేక ప్రశ్నలకు సమాధానాలను గుర్తించేందుకు జీహెచ్ఎంసీ అధ్యయనం చేపట్టింది.

రోడ్లను కేటాయిస్తేనే..
జీపీఎస్ నగర పటాన్ని ఉపయోగించుకుని, గ్రేటర్ పరిధిలోని 150 డివిజన్లకు తమున్న 4,500 స్వచ్ఛ ఆటోలను పకడ్బందీగా కేటాయిస్తేనే పారిశుద్ధ్యం గాడిలో పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రతి ఆటోకు కొన్ని రోడ్లను కేటాయించి, ఇళ్లకు రోజూ వెళ్తున్నాయా, లేదా అని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచిస్తున్నారు. ఇప్పటికే 4,300 స్వచ్ఛ ఆటోలకు జీపీఎస్ పరికరాలను అమర్చామని, ఐసీసీసీ, మొబైల్ యాప్ ద్వారా వాటిపై నిఘా ఉంచాలని, రవాణా వాహనాలకూ జీపీఎస్ పరికరాలను అమర్చాలని కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు.

సొంతూరికి పోదాం... చలో చలో

కిటకిటలాడుతున్న రైల్వేస్టేషన్లు, బస్టాప్‌లు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: దసరా పండగ నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూబ్లీ బస్‌స్టేషన్లు శనివారం ప్రయాణికులతో కిటకిటలాడాయి. శనివారం నుంచి కళాశాలలకు సైతం సెలవులు ప్రకటించడంతో సొంతూళ్లకు వెళ్లేవారితో తాకిడి పెరిగింది. దక్షిణ మధ్య రైల్వే, ఆర్టీసీ ప్రత్యేక రైళ్లు, బస్సులు నడుపుతున్నా రద్దీ మాత్రం తగ్గడం లేదు. శనివారం మధ్యాహ్నం సికింద్రాబాద్‌లో దేవగిరి ఎక్స్‌ప్రెస్ రాగానే స్వల్ప తోపులాట జరిగింది. జనరల్ బోగీల్లో కాలుపెట్టే సందుకూడా లేకపోవడంతో చాలా మంది రిజర్వేషన్ బోగీల్లో ఎక్కారు. జూబ్లీ బస్టాండ్ నుంచి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్లే వారు పెద్దసంఖ్యలో వచ్చారు. దసరాకు ఆరు వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు ప్రకటించినా ఇబ్బందులు తప్పడం లేదు. అవసరమైతే 9,10,11 తేదీల్లో మరిన్నీ బస్సులు నడుపుతామని తెలిపారు.



రైల్వేస్టేషన్‌లో కిటకిట



జూబ్లీబస్టాండ్‌లో రద్దీ



పట్నం వాసి.. పల్లె బాట

దసరా సెలవులు కావడంతో స్వగ్రామాలకు జనం పెద్ద సంఖ్యలో బయలుదేరారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు విజయవాడ దిశగా జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిపోయింది. హయత్‌నగర్ బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ స్తంభించింది గంటల పాటు వాహనాలు నెమ్మదిగా కదిలాయి. - **న్యూస్‌టుడే, హయత్‌నగర్**

సేవా దృక్పథంతో మెలగాలి


నృత్యం చేస్తున్న దివ్యాంగులు

లాలాపేట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలని బొండద ఇంజినీరింగ్ లిమిటెడ్ ఛైర్మన్ రామచంద్రరావు అన్నారు. తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం తపస్ సొసైటీ ఫర్ ఏ స్మైల్ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రామచంద్రరావు మాట్లాడుతూ.. మానసిక ఎదుగుదల లేని చిన్నారుల కోసం పాటు పడుతున్న తపస్ సొసైటీ ఫర్ ఏ స్మైల్ సేవలను కొనియాడారు. సమాజం నుంచి నిరాదరణకు గురైన మానసిక దివ్యాంగులను అక్కున చేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

కాటమయ్య కిట్ల అందజేత

కార్ఖానా, న్యూస్‌టుడే: మేడ్చల్ జిల్లా వాసులు 14మందికి, మల్కాజిగిరి జిల్లా వాసులు 13 మందికి మంజూరైన కాటమయ్య రక్షణ కవచాలను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి శనివారం బోయిన్‌పల్లిలోని ఆయన కార్యాలయ ఆవరణలో అందజేశారు. వెనుకబడిన తరగతుల శాఖ అధికారులు కేశురాం, రాజేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ మోండామార్కెట్ ప్రాంతంలోని జైల్‌ఖానా వద్ద ప్రహరీ కూలిపోయి దుకాణాలను కోల్పోవడంతో పలువురు నష్టపోయారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని కార్పొరేటర్ కొంతం దీపిక అన్నారు. శనివారం జైల్‌ఖానా ప్రాంతాన్ని ఆమె సందర్శించారు.

పండగ ఏర్పాట్ల పరిశీలన


అధికారులతో కలిసి బతుకమ్మ పండగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న తలసాని

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ప్రకృతిని పూజించే గొప్ప పండగ బతుకమ్మ అని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం ఎస్పీ రోడ్డులోని బుద్ధ భవన్ ప్రాంతంలోని కర్బలా మైదానంలో ఈనెల 10న నిర్వహించే బతుకమ్మ పండగ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వేలాదిమంది మహిళలు పాల్గొననున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ మళ్లించేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను కోరారు.

భారాస, భాజపా అసత్య ప్రచారాలు మానుకోవాలి: చనగాని

లాలాపేట, న్యూస్‌టుడే: మూసీ పరీవాహక ప్రక్షాళనపై భారాస, భాజపా అసత్య ప్రచారాలు మానుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద శనివారం ఆయన మాట్లాడారు. నగరంలోని మూసీ పరీవాహక ప్రాంతం ప్రజలు కలుషిత నీటితో సతమతమౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భాజపా, భారాసలు మూసీ బాధితులను రాజకీయంగా వాడుకుంటున్నారని విమర్శించారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

లాలాపేట: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని 15 నుంచి 29 వరకు ఆదిలాబాద్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్ర గోడ పత్రికను శనివారం ఆవిష్కరించారు. ప్రొ. గాలి వినోద్ కుమార్, సంఘం అధ్యక్షుడు శ్రీశైలంతో పాటు పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల పైకప్పుల పెచ్చులూడి.. ప్రమాదాల్లో పడి

తుకారాంగేట్ మరాఠా బస్తీ వాసుల ఇక్కట్లు


బస్తీలో శిథిలమైన స్లాబ్

అడ్డగుట్ట, న్యూస్‌టుడే: రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద ప్రజలు తుకారాంగేట్ మరాఠా బస్తీలో డెబ్బై ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. గతంలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన జీ+1 భవనాల మెట్లు, ఇళ్ల పైకప్పులు శిథిలమై పెచ్చులూడి కూలిపోతున్నాయి. తరచూ కురుస్తున్న వర్షాలకు ఎప్పుడు ఎటువైపున ఇంటిపై కప్పు కూలుతోందోనని బిక్కుబిక్కుమంటూ స్థానికులు జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికే బస్తీలో నాలుగు ఇళ్లపై కప్పులు, ఓ భవనం పైకి వెళ్లే మార్గం మెట్లు కూలిపోవడంతో కుటుంబీకులు వాటిని ఖాళీ చేసి అద్దె ఇంట్లో తలదాచుకొంటున్నారు. అంతేకాకుండా భవనాల మెట్లదారి, పై అంతస్తు(బాల్కనీ) చుట్టూ ప్రహరీ నిర్మించకపోవడంతో పలువురు ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందిన సంఘటనలూ ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా, కొత్త నాయకులు వచ్చినా బస్తీలోని తమ తలరాతలు మాత్రం మారడం లేదని పలువురు వాపోతున్నారు. ఇళ్లపై కప్పులు కూలిపోయిన ప్రతిసారి అధికారులు, నేతలు వచ్చి చూసి పోవడమే కాని ఇంత వరకు ఎవ్వరూ స్పందించలేదని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

తెదేపా హయాంలో ఇళ్ల నిర్మాణం..

గతంలో తెదేపా హయాంలో 1997 సెప్టెంబర్ 28న కార్మికశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో వీకర్ సెక్షన్స్ హౌసింగ్ స్కీం కింద జీ+1గా 36 భవనాలను నిర్మించి స్థానికులకు అందజేశారు. బస్తీలో హౌసింగ్ అధికారులు ఒక వైపున 20 భవనాలు, మరోవైపున 16 భవనాలు నిర్మించారు. ప్రస్తుతం 400ల కుటుంబాలు స్థానికంగా నివాసముంటున్నాయి. ప్రస్తుతం అవి పూర్తిగా శిథిలం కావడంతో కూలుతున్నాయి. అంతగా చదువుకోని స్థానికులు వృత్తిరీత్యా కత్తులు సానపట్టడం, వినాయక ప్రతిమల నిమజ్జనం ఊరేగింపులు, పెళ్లి బరాత్‌లకు, అంత్యక్రియలకు డప్పు కొట్టడం వంటి పనులు చేస్తూ కుటుంబాలను వెళ్లదీస్తున్నారు. గత ఏడాది ఓ భవనం మెట్లు కూలడంతో చిన్న పాప కాలికి గాయమైంది. భారాస నేతలు, అధికారులు వచ్చి చూసి వెళ్లారు. అప్పటి ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ రెండుపడకల గదుల ఇళ్లను నిర్మించి ఇస్తామన్న హామీ నేరవేర్చలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సైతం రెండుపడకల గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలని గతంలో బస్తీ నేతలు వినతిపత్రాలు అందజేసిన ఫలితం శూన్యం. ఇప్పటికైనా నాయకులు బస్తీ సమస్యలను పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కష్టాలతో బతుకు బండిని లాగుతున్నాం: మహేష్ స్థానికుడు

కష్టాల కడలిలో బతుకు బండిని లాగుతున్నాం. కూలి పనులు దొరకడం లేదు. గతంలో కట్టిన ఇళ్లపై కప్పులు కూలుతున్నాయి. ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితి. పార్టీల నాయకులు, అధికారులకు విన్నవించినా ఫలితం లేదు.

మేమున్నాం..మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ.1 గంట మధ్య

సికింద్రాబాద్	:	8008573368
కంటోన్మెంట్	:	8008573361
సనత్‌నగర్	:	8008573356

న్యూస్‌టుడే, రెజిమెంటల్‌బజార్, సికింద్రాబాద్, కార్ఖానా

? సుభాష్‌రోడ్డులో రెండు వైపుల తోపుడు బండ్లు, దుకాణాలు ఉండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. –సురేష్, సుభాష్‌రోడ్డు

✓ ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటాం.
–ఉపశంకర్, మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

? సీతాఫల్ మండి మేడిబావిలోని డేడ్ లాక్ బిల్డింగ్ రోడ్డులో చెత్త పేరుకుపోయింది. – సూరజ్, మేడిబావి

✓ వర్షాల కారణంగా చెత్త తొలగించడంలో జాప్యం జరిగింది. తక్షణమే శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం.
–రజనీకాంత్, వైద్యాధికారి, సికింద్రాబాద్ సర్కిల్

? భారీ వాహనాల రాకపోకల కారణంగా అన్నానగర్ చౌరస్తాలో డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు తరచూ దెబ్బతింటున్నాయి.
– శ్రీనివాస్, అన్నానగర్

✓ భారీ వాహనాల రాకపోకలను నియంత్రించేలా చర్యలు తీసుకుంటాం.
– మధుకర్‌నాయక్, బోర్డు సీఈవో

చెక్కులు మంజూరు చేయించాలని వినతి

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సంబంధించి 1200 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయించాలని పలువురు భారాస నేతలు, ఎమ్మెల్యే శ్రీగణేశ్ నారాయణన్‌ను కోరారు. బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్ నేతృత్వంలో శనివారం పికెట్‌లోని క్యాంపు కార్యాలయంలో నేతలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. దేవులపల్లి శ్రీనివాస్, పనస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ ప్రతినిధులతో ఎమ్మెల్యే శ్రీగణేశ్


అమీర్‌పేటలో డా.కోట నీలిమ, కాంగ్రెస్ నాయకులు


మండపంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు


ఎల్లమ్మను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతురావు

భక్తి శ్రద్ధలతో నవరాత్రోత్సవాలు

సంజీవరెడ్డినగర్,కార్ఖానా, న్యూస్‌టుడే: దసరా శరన్నవ రాత్రోత్సవాలు దేవాలయాలు, అమ్మవారి మండపాల్లో వైభవంగా జరుగుతున్నాయి. రోజుకో అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తోంది. బోయిన్‌పల్లిలో టింకూగౌడ్ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సందర్శించారు. నిర్వాహకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఏడో వార్డు సెంట్రల్ బస్తీలోని స్వయంభు వేంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ఎమ్మెల్యే శ్రీగణేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ● అమీర్‌పేట కనకదుర్గ అమ్మవారిని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి డా.కోట నీలిమ దర్శించుకున్నారు. అమీర్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్‌రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ● బీకేగూడ దాసారం బస్తీ వీరహనుమాన్ సాయిబాబా దేవాలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.

రాష్ట్రపతి నిలయంలో కళామహోత్సవం సందడి


నృత్యప్రదర్శనలో కళాకారులు

బొల్లారం, న్యూస్‌టుడే: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళామహోత్సవం కోలాహలంగా కొనసాగుతోంది. శనివారం అధిక సంఖ్యలో సందర్శకులు తరలి వచ్చారు. ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాల, నృత్యాలను పరిశీలిస్తూ సందడి చేశారు. ఆదివారం ఉత్సవాలు ముగుస్తాయని నిలయం నిర్వాహణ అధికారి రజినిప్రియ తెలిపారు.

రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో అమరవీరులకు నివాళి

రెజిమెంటల్‌బజార్: రాణిగంజ్ డిపోలో అమరవీరులకు ఆర్టీసీ జేఏసీ ఉద్యోగులు నివాళులర్పించారు. ఐదేళ్ల క్రితం ఆర్టీసీ 55రోజుల సమ్మెలో 32మంది కార్మికులు అమరులయ్యారు. వాళ్ల ఆశయ సాధన కోసం ఆకాంక్ష కోసం ఆర్టీసీ జేఏసీ ముందుకు సాగుతుందని జేఏసీ కో కన్వీనర్ సుద్దాల సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని వాళ్లు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ప్రతినిధులు బి.శ్రీనివాస్‌గౌడ్, ఎం.శ్రీనివాస్, పిఆర్ గౌడ్ పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సర్వే

మారేడుపల్లి: మారేడుపల్లి మండల కేంద్రం పరిధి పలు ప్రాంతాల్లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ తెలిపారు. ఆయన సంస్థ ప్రతినిధులతో కలిసి తుకారంగేట్ మరాఠా బస్తీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బడులకు దూరంగా బాలకార్మికులుగా ఉన్నా పిల్లలను గుర్తించి వారిని బడికి పంపించి బాలకార్మిక రహిత మండలంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం

లాలాపేట, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని సెమినార్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం అనేక మంది యువకుల బలిదానాలతో, పోరాటాలతో ఏర్పడిందన్నారు. ఉద్యమకారులకు గత పదేళ్లుగా సరైన గుర్తింపు లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇళ్లస్థలాలతో పాటు తగిన గుర్తింపును కల్పించాలని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బాబా ఫసియుద్దీన్, అధ్యక్షుడు విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

సాంకేతికతలో నూతన పోకడలను అలవర్చుకోవాలి

లాలాపేట, న్యూస్‌టుడే: సాంకేతికతలో నూతన పోకడలను అలవర్చుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ గోర్ జాబ్స్ ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్, ఇండస్ట్రీ ట్రెండ్‌పై శనివారం గోర్ బంజారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నార్త్ లాలాగూడలోని రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి విశ్రాంత ఐపీఎస్ డీటీ నాయక్, రిటైర్డ్ ఐఆర్ఎస్‌లు బాలనాయక్, లక్ష్మణ్ నాయక్, బంజారా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ జాదవ్, ఐపీఎస్ లక్ష్మణ్ నాయక్‌లు పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని సూచించారు.

‘త్వరలోనే 60వేల సభ్యత్వాలు నమోదు చేస్తాం’

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో జిల్లాలో మొదటి స్థానంలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఉందని, కార్యకర్తలందరి సహకారంతో 60 వేల సభ్యత్వ నమోదును త్వరలోనే పూర్తి చేస్తామని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ఓబీసీ నాయకులు ఆకారం రమేష్ ఏర్పాటు చేసిన సభ్యత నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, సంజయ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నమోదును ప్రారంభించారు.

‘భారాస హయాంలోనే ఎలివేటెడ్ కారిడార్లకు అనుమతులు’


సమావేశంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, తదితరులు

కార్ఖానా, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: మల్కాజ్‌గిరి ఎంపీగా ఐదేళ్లు పనిచేసి కంటోన్మెంట్‌కు ఒక్క రూపాయి కేటాయించని సీఎం రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వాన్ని రూ.25వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు అనిత, నళినికిరణ్, లోక్‌నాథ్‌లతో కలిసి మాట్లాడారు. సీఎం డిఫెన్స్‌కమిటీ సభ్యుడిగా సైతం పనిచేసి రక్షణశాఖ నుంచి రావాల్సిన రూ.700కోట్ల బకాయిలనూ తీసుకురాకపోవడం ఆయన పనితనానికి నిదర్శనం అన్నారు. కంటోన్మెంట్ మీదుగా మంజూరైన ఎలివేటెడ్ కారిడార్ల అనుమతులు, నిధులు భారాస హయాంలోనే మంజూరయ్యాయని, అవి తామే చేసినట్లుగా చెప్పుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కంటోన్మెంట్ బోర్డు పాలక మండలికి నేటికి కేంద్రం ఎన్నికలు నిర్వహించకపోవడం దారుణమన్నారు. దీనిపై తాము త్వరలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వెల్లడించారు.

వర్గీకరణ అమలు తర్వాతే డీఎస్సీ నియామకాలు చేపట్టాలి

లాలాపేట, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే డీఎస్సీ నియామక పత్రాలు అందించాలని ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల మాజీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద మాదిగ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుషిపాక గణేశ్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ అజయ్, టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు తిరుమలేశ్ మాదిగ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కాకా సేవలు చిరస్మరణీయం


నివాళి అర్పిస్తున్న ఉప మేయర్ మోతే శ్రీలతరెడ్డి

లాలాపేట, న్యూస్‌టుడే: తార్నాకలోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ నాయకులు నేత జి.వెంకటస్వామి(కాకా) జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాకా చిత్రపటానికి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి నివాళి అర్పించారు. దేశానికి కాకా అందించిన సేవలను, కార్మికుల హక్కుల కోసం, ప్రత్యేక తెలంగాణ కోసం ఆయన చేసిన ఉద్యమాలను స్మరించుకున్నారు. మోతేశోభన్‌రెడ్డి, పవన్ కళ్యాణ్, గంధం రాములు తదితరులు పాల్గొన్నారు. ● వెంకటస్వామి(కాకా) జయంతి వేడుకలను ఆల్ మాలా స్టూడెంట్ అసోసియేషన్(అంసా) ఓయూ అధ్యక్షులు నామ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకా చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల లింగం గౌడ్, నాయకులు వలిగొండ నరసింహ, టీఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ నాయక్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరబోయిన లింగంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


వెస్ట్‌మారేడుపల్లి కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో..


సనత్‌నగర్‌లోని వాసవి సెంట్రల్ కోర్ట్ వద్ద బతుకమ్మ వేడుకల్లో కాలనీ మహిళలు

వైభవంగా బతుకమ్మ వేడుకలు

మారేడుపల్లి, లాలాపేట, న్యూస్‌టుడే: విద్యార్థినులు చదువుతో పాటు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో మానసిక ప్రశాంతత ఉంటుందని వెస్ట్‌మారేడుపల్లి కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాల కమిటీ ఛైర్మన్ ఉమమహేశ్వర్‌రావు, ట్రెజరర్ వనం సురేందర్, జాయింట్ సెక్రటరీ సరిత మార్గం, ప్రిన్సిపల్ డాక్టర్ చారుమతిదేవి అన్నారు. కళాశాలలో కమిటీ ప్రతినిధుల పర్యవేక్షణలో అధ్యాపకులు శనివారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మ ఆడారు. * తార్నాక విజయపురి కాలనీలోని న్యూ చైతన్య జూనియర్ కళాశాల, కోట రాజస్థాన్ కెరియర్ పాయింట్ జూనియర్ కళాశాలల విద్యార్థినీలు శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల వ్యవస్థాపక ఛైర్మన్ డా.ఉదయ్ భాస్కర్, డైరెక్టర్ డాక్టర్ ప్రదీప్, అధ్యాపకులు పాల్గొన్నారు.

152 కేసులు.. రూ.94.02 లక్షల సొత్తు స్వాధీనం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ఆపరేషన్ యాత్రి సురక్షలో భాగంగా రైల్వే ఆర్పీఎఫ్ పోలీసులు జీఆర్పీతో కలిసి ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 152 కేసుల్లో రూ.94.02లక్షల విలువైన సొత్తును రికవరీ చేసినట్లు ఆర్పీఎఫ్ సికింద్రాబాద్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ దేబాష్మితా చటోపాధ్యాయ బెనర్జీ తెలిపారు. గత నెల 13న సింహపురి ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణికురాలి బ్యాగులోని బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల్లో రికార్డులను పరిశీలించి నిందితులను ఈనెల 4న అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.3.50లక్షల నగదును స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

రూ.24.58 లక్షలకు టోకరా

నారాయణగూడ: ఫెడెక్స్ కొరియర్‌లో నిషేధిత వస్తువులున్నాయని బెదిరించి నగదు స్వాహా చేశారంటూ విశ్రాంత ఉద్యోగి హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన ఓ విశ్రాంత ఉద్యోగికి ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్‌నంటూ ఓ వ్యక్తి ఫోన్ చేసి మీరు సుమారు 20 కిలోల డయాబెటిక్ డ్రగ్స్‌తో పాటు వంద గ్రాముల ఎండీఎంఏను ఫెడెక్స్ కొరియర్ ద్వారా ఇరాన్‌లోని డా.అర్మాన్ అలీకి పార్సిల్ పంపించారన్నారు. తర్వాత సైబర్ క్రైమ్ డీసీపీ అంటూ ఫోన్ చేసి వేధించారు. డబ్బుతో పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఆర్‌బీఐ ఖాతాకు బదిలీ చేయాలని ఆదేశించారు. బాధితుడు రూ.24.58 లక్షలు నేరస్థుడు చెప్పిన ఖాతాకు బదిలీ చేసేశారు. ఆ తర్వాత మోసపోయినట్లు బాధితుడు గ్రహించాడు.

మొక్కజొన్నలు అమ్ముతామని.. రూ.40 లక్షలు స్వాహా

నారాయణగూడ, న్యూస్‌టుడే: మొక్కజొన్నలను అమ్ముతామని నమ్మించి మోసం చేశారంటూ ఎర్రగడ్డకు చెందిన వ్యాపారి సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధితుడు దిల్లీలోని బయోచెమ్ హెల్త్ అండ్ హైజెనిక్ కంపెనీ జేడీ జితేంద్రకు తనకు 150 టన్నుల మొక్కజొన్నలు కావాలని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. అందుకు ట్రక్కుల వారీగా నగదు రూ.40లక్షలు చెల్లించాడు. కంపెనీవారు 40.8 టన్నుల మొక్కజొన్నలను రెండు ట్రక్కులలో తిరుపతికి పంపించాల్సి ఉంది. ట్రక్‌లో మొక్కజొన్న లోడ్ చేస్తున్నప్పుడు వీడియోకాల్‌లో నాసిరకం కనిపించింది. కానీ ట్రక్ తిరుపతికి చేరుకోలేదు. అలాగే మరో రెండు ట్రక్కులు రామాయంపేట్‌లో ఉందని చెప్పాడు. కానీ దాని జాడ తెలియలేదు. వెంటనే బాధితుడు జితేంద్రకు ఫోన్ చేస్తే అందుబాటులో లేకుండా పోయాడు. చివరకు దిల్లీకి వెళ్లి కార్యాలయాన్ని సందర్శిస్తే.. రెండేళ్ల క్రితమే దుకాణం మూసేశారని తెలిసింది. బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.

ఇంటింటి సర్వే ప్రారంభం


వివరాలు సేకరిస్తున్న డీసీ సుభాష్ రావు, ఇతర అధికారులు

సికింద్రాబాద్: సీతాఫల్ మండి డివిజన్ మహ్మద్ గూడలో శనివారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఇంటింటి సర్వే ప్రారంభమైంది. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ డి.సుభాష్‌రావు ఆధ్వర్యంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంధ్యారాణి, మారేడుపల్లి తహసీల్దార్ భీమయ్యగౌడ్, అర్బన్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ ఏపీడీ టి.శ్రీనాథ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన 3 బృందాల ప్రతినిధులు సర్వేలో పాల్గొన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మహ్మద్‌గూడ ప్రాంతంలోని 750 గృహాల వివరాలు సేకరిస్తున్నారు.

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్‌ల పరిధిలోని కొన్ని బస్తీలను తీసుకుని జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఐదు టీములుగా ఏర్పడి సర్వే నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఈ ప్రాంతంలో లేనివారికి ఫోన్‌చేసి బీకే గూడలోని వార్డు కార్యాలయానికి పిలిపిస్తున్నారు. ఈనెల 7వ తేదీ వరకు సర్వే నిర్వహిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

బీ2బీ నగల ప్రదర్శన 18 నుంచి

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్ ఇంటర్నేషనల్ జ్యూవెలరీ షో (హెచ్‌ఐజేఎస్) ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకుని దక్షిణ భారత అతిపెద్ద బీ2బీ నగల ప్రదర్శన 18 నుంచి 20వ తేదీ వరకు హైటెక్స్‌లో నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. అమీర్‌పేటలోని హోటల్ మ్యారీగోల్డ్‌లో శనివారం నటీమణులు వర్షిణి, స్రవంతితో పాటు పలువురు మోడళ్లు ప్రదర్శనలో ర్యాంపు వాక్ చేశారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: గత నెల 6న గుర్తుతెలియని వ్యక్తి(55) రైలు నిలయం రోడ్డులో అపస్మారక స్థితిలో ఉన్నట్లుగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఈ నెల 3న మృతి చెందినట్లు గోపాలపురం ఎస్సై సుబ్బారావు తెలిపారు.

ప్రకృతిని పూజించే అరుదైన పండగ : సీతక్క

లాలాపేట: ప్రకృతిని పూజించే అరుదైన పండగ బతుకమ్మ అని, మన సంస్కృతిని ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. ఓయూలో ఉద్యోగ సంఘాలు నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు ఆమె హాజరై మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. సహజమైన ఔషధ గుణాలు కలిగిన పూలను పూజించి చెరువుల్లో నిమజ్జనం చేయడం ద్వారా నీరు శుద్ధి అవుతుందన్నారు. తెలంగాణలోని ప్రతి సంప్రదాయం వెనుక విజ్ఞానం ఉందని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొ.రెడ్యానాయక్, యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం, ఫ్యాకల్టీ ఆఫ్ లా డీన్ విజయలక్ష్మి, ఉద్యోగ సంఘాల నాయకులు జ్ఞానేశ్వర్, నాగరాజు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (శనివారం నాటివి..కిలో రూ.లో) టమాట 63, వంగ 28, బెండ 45, పచ్చిమిర్చి 28, కాలీ ఫ్లవర్ 23, క్యాబేజీ 21, క్యారెట్ 41, దొండ 45, ఆలు 38, ఉల్లి 34, సొర 19, పొట్ల 18, బీన్స్ 95, గోరుచిక్కుడు 35, చిక్కుడు 45, దోస 23, బీర 35, కాకర 38, చామగడ్డ 37, కీర 45, క్యాప్సికం 70, బీట్‌రూట్ 25, కందగడ్డ 55, మునగ 75, ముల్లంగి 6(ఒకటి).

రామకృష్ణాపురంలో.. డిఫెన్స్‌కాలనీ: టమాటా కిలో రూ.63, వంగ 40, బెండ 45, పచ్చిమిర్చి 28, కాకర 38, బీర 60, క్యాబేజీ 21, బీన్స్ 95, క్యారెట్ 41, దొండ 45, చిక్కుడు 45, క్యాప్సికం 70, ఆలు 38, కీర 26, దోస 23, చామగడ్డ 37, అరటి 10, బీట్‌రూట్ 25, సొర 19, గోకర 35, చిలకడదుంప 37, మామిడి 115, మునగ 76.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో భాజపా నేతల భేటీ



అల్వాల్, న్యూస్‌టుడే: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో శనివారం మచ్చబొల్లారం భాజపా నేతలు భేటీ అయ్యారు. డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలని ఆహ్వానించారు. డివిజన్ పరిధిలో పార్టీ సభ్యత్వ నమోదు వివరాలు తెలిపారు. పార్టీ సామాజిక మాధ్యం రాష్ట్ర ప్రతినిధి కరుణశ్రీ, శ్రీనివాస్, ఉదయ్ ప్రకాశ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఆర్డర్ రద్దు చేసే క్రమంలో సైబర్ వలలోకి..

అల్వాల్, న్యూస్‌టుడే: ఫుడ్ ఆర్డర్ రద్దు చేసే యత్నంలో సైబర్ నేరగాళ్ల వలలో పడిన ఓ బాధితుడు రూ.49వేలు పోగొట్టుకున్నాడు. అల్వాల్ పోలీసుల కథనం ప్రకారం... భోయిన్‌పల్లిలో నివసించే శేఖర్(38) అల్వాల్‌హిల్స్‌లోని సిమెంట్ డీలర్ వద్ద పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం ఆన్‌లైన్ ద్వారా జొమాటో ఫుడ్ డెలివరీకి రెండు బిర్యానీలు ఆర్డర్ ఇచ్చాడు. ఆ తర్వాత ఒక బిర్యానీ రద్దు చేసేందుకు గూగుల్‌సెర్చ్‌నుంచి ఫోన్ నంబరు సేకరించాడు. వారు కోడ్ పంపించారు. కోడ్ నమోదు చేయగానే బాధిత వ్యక్తి బ్యాంకు అకౌంట్ నుంచి నగదు డ్రా అయినట్లు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో సంక్షేమ పథకాలు

మౌలాలి: ఒకే రాష్ట్రం ఒకే కార్డు పేరుతో ప్రభుత్వం అందజేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో సంక్షేమ పథకాలన్నీ అందజేస్తారని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. డివిజన్‌లో జీహెచ్ఎంసీ అధికారులు నిర్వహిస్తున్న డిజిటల్ కార్డ్ సర్వే తీరుతెన్నులను శనివారం పరిశీలించారు. అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

మహిళే కుటుంబ పెద్దగా..

మల్కాజిగిరిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ★ పైలెట్ ప్రాజెక్టుగా గాయత్రీనగర్‌లో..

మౌలాలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ సర్వే మల్కాజిగిరి సర్కిల్లో ప్రారంభమైంది. సర్కిల్ పరిధిలో మల్కాజిగిరి, గౌతంనగర్, మౌలాలి, వినాయక నగర్, డిఫెన్స్ కాలనీ, తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్లు ఉండగా వాటిలో మౌలాలి డివిజన్‌కు చెందిన గాయత్రీనగర్ కాలనీని అధికారులు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. కాలనీలో అధికారులు, సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారు.

నాలుగు రోజుల్లో పూర్తవ్వాలని..

కాలనీలోని 531 కుటుంబాలను, 1,368 మంది కుటుంబ సభ్యుల వివరాలను సిద్ధం చేసి సర్వే చేసే బృందాలకు అందజేస్తారు. జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను, యూసీడీ అధికారులు, సిబ్బంది పట్టణ ప్రణాళిక విభాగంలోని సిబ్బందిని కలిపి 20 బృందాలుగా విభజించారు. ఒక్కో దానిలో నలుగురు సభ్యులు ఉన్నారు. వారికి బిల్ కలెక్టర్ టీం లీడర్‌గా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు..

కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే కుటుంబ పెద్దగా గుర్తించనున్నారు. కుటుంబంలోని సభ్యుల వివరాలు నమోదు చేయనున్నారు. వారి హెల్త్ ప్రొఫైల్‌ను నమోదు చేస్తారు. కుటుంబంలో కొత్త సభ్యుల వివరాల నమోదుతో పాటు ఎవరైనా మృతి చెందితే తొలగిస్తారు. ఇల్లు సొంతమా, అద్దెదా తదితర వివరాలు సేకరించనున్నారు.



సర్వే చేస్తున్న జీహెచ్ఎంసీ ఉద్యోగులు

కాలనీ:	గాయత్రీనగర్
మొత్తం కుటుంబాలు:	531
కుటుంబ సభ్యులు:	1368
సర్వే పూర్తిచేయాల్సిన గడువు:	4 రోజులు
పని చేస్తున్న బృందాలు:	20

కొందరు ఇళ్లవద్దకు వెళ్లకుండానే

సర్వే పూర్తిచేసి ఉన్నతాధికారులకు అందిస్తే..ఒకే రాష్ట్రం ఒకే కార్డు అన్న రాష్ట్ర ప్రభుత్వ నినాదం మేరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందజేస్తారు. సర్వే చేసే సమయంలో ప్రతి బృందం వారి వద్ద ఉన్న వివరాలతో ఇళ్ల వద్దకు వెళ్లాల్సి ఉండగా.. కొందరు ఫోన్ల ద్వారా సమాచారం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

200 కుటుంబాల సర్వే పూర్తి..

–రాజు, ఉపకమిషనర్, మల్కాజిగిరి

పైలెట్ ప్రాజెక్టు సర్వే కోసం మౌలాలి డివిజన్ గాయత్రీనగర్‌ను ఎంపిక చేశారు. కాలనీలో 531 కుటుంబాలు ఉన్నాయి. వాటిలో సుమారు 200 శుక్రవారానికి పూర్తయ్యాయి. మరో మూడు రోజుల్లో సర్వే పూర్తిచేసి ఉన్నతాధికారులకు అందిస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

మల్కాజిగిరి, డిఫెన్స్‌కాలనీ, నేరేడ్‌మెట్, గౌతంనగర్, న్యూస్‌టుడే:

? తూర్పుఆనంద్‌బాగ్ డివిజన్ వసంతపురి కాలనీలో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగడం లేదు. – లక్ష్మణ్‌రావు, కాలనీవాసి

✓ మీ ప్రాంతంలో సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
– వెంకటేశ్, పర్యవేక్షకుడు, సర్కిల్ విద్యుత్ దీపాల విభాగం

? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి శైలిగార్డెన్‌లో పలు వీధి దీపాలు నాలుగు రోజులుగా వెలగడం లేదు. చీకటితో ఇబ్బందులు పడుతున్నాం.
– సుశీల, శైలిగార్డెన్

✓ పరిశీలించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటా.
–వెంకటేష్, వీధి దీపాల నిర్వహణ అధికారి

? సమతానగర్‌లో చెట్ల కొమ్మలు రోడ్లపై పడి కుప్పలుగా ఉన్నాయి. వర్షాలకు కుళ్లడంతో దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – విజయసారథి, సమతానగర్

✓ సమస్యను పరిష్కరిస్తాం. –నాగరాజు, పారిశుద్ధ్య అధికారి

? దయానంద్‌నగర్ అయిదో వీధిలో రోజుల తరబడి చెత్త తొలగించక పోవడంతో దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.
– గోవింద్, దయానంద్ నగర్



✓ చెత్త నిల్వలను డంపింగ్ యార్డుకు తరలిస్తాం.
– నాగరాజు, పారిశుద్ధ్య నిర్వహణ సూపర్‌వైజర్

ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వెంకటయ్య సూచించారు. సైనిక్ పురి భవన్స్ వివేకానంద కళాశాలలో శనివారం 'హెచ్‌ఆర్ ప్రొఫెషనల్ డే'ను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేశారు. గౌరవ అతిథిగా భారత్ బయోటెక్ హెచ్‌ఆర్ హెడ్ దక్షిణామూర్తి పాల్గొని ఉత్తమ ప్రతిభతోనే మంచి అవకాశాలు వస్తాయని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ చౌదరి, శశాంక్ కుమార్, వంశీ తదితరులు ఉన్నారు.

కోలాహలంగా బతుకమ్మ సంబరాలు

అల్వాల్, నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: అల్వాల్‌లోని వివిధ ప్రాంతాల్లో శనివారం బతుకమ్మ వేడుకలు కోలాహలంగా సాగాయి. భూదేవినగర్, టెంపుల్‌అల్వాల్, ఓల్డ్‌అల్వాల్, మచ్చబొల్లారం, కౌకూర్ ప్రాంతాల బస్తీలు, కాలనీల్లో నిర్వహించిన సంబరాల్లో మహిళలు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. వెంకటాపురంలో కార్పొరేటర్ సబిత పాల్గొన్నారు.



టెంపుల్‌అల్వాల్‌లో బతుకమ్మతో..

★ నేరేడ్‌మెట్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటర్ విద్యాధికారి కిషన్ సంబరాల్ని ప్రారంభించారు. ★ సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద డిగ్రీ కళాశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల మైదానంలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ప్రిన్సిపల్ చౌదరి అధ్యాపకులు పాల్గొన్నారు.



భూదేవినగర్‌లో...



నేరేడ్‌మెట్ జూనియర్ కళాశాలలో జరిగిన సంబరాల్లో జిల్లా ఇంటర్ విద్యాధికారి కిషన్



భవన్స్ కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



వెంకటాపురంలో బతుకమ్మలతో కార్పొరేటర్ సబిత, మహిళలు

డైట్ కళాశాలను పునరుద్ధరించాలని వినతి

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్‌లోని హైదరాబాద్ డైట్ కళాశాలను పునరుద్ధరించాలని కళాశాల అధ్యాపకులు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. డైట్ కళాశాలలో ఉర్దూ, ఇంగ్లిష్, తెలుగు మీడియంలో జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులు, విద్యా సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించవచ్చన్నారు. డిప్లొమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో మొదటి, రెండో సంవత్సరంలో మొత్తం 300 సీట్లు ఉన్నాయన్నారు. 2024- 25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరిగేలా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల పునరుద్ధరణ కోసం ఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, విద్యాశాఖ కమిషనర్‌తో పాటు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు వారు వివరించారు. కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు రామ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జహీరుద్దీన్, కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డిని సత్కరించిన డైట్ కళాశాల అధ్యాపకులు

హనుమాన్ చాలీసా పారాయణం

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్‌హిల్స్, సిటిజన్ కాలనీ, మచ్చబొల్లారంలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో శనివారం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అల్వాల్ భక్త సమాజం, ఆధ్యాత్మిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పారాయణంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు చండీ హోమం

గౌతంనగర్, న్యూస్‌టుడే: గౌతంనగర్ డివిజన్ గోపాల్‌నగర్ వరసిద్ధి వినాయక ఆలయంలో నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం చండీ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఏడాదిలో ఒకసారైనా రక్తదానం చేయండి

అల్వాల్: ప్రతి ఒక్కరు సంవత్సరంలో ఒకసారైనా రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. మచ్చబొల్లారంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. అల్వాల్ ఎస్‌హెచ్‌వో రాహుల్‌దేవ్‌తో కలిసి రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్పొరేటర్ జితేంద్రనాథ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.



ధ్రువపత్రం అందజేస్తున్న రాహుల్‌దేవ్. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు చర్యలు

మల్కాజిగిరి: తూర్పుఆనంద్‌బాగ్ డివిజన్ ప్రశాంత్ నగర్ సామాజిక భవనంలో పారిశుద్ధ్య కార్మికులకు చెత్త రిక్షాలు పంపిణీ చేశారు. డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్‌మార్ నలుగు రిక్షాలు అందజేశారు. డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చేందుకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేస్తే జరిమానా విధిస్తారన్నారు. సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రిక్షా అందజేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

పరిశుభ్రతతోనే స్వచ్ఛభారత్ కల సాకారం



ఉద్యానాన్ని శుభ్రం చేస్తున్న భాజపా నాయకులు

గౌతంనగర్: స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శనివారం గౌతంనగర్‌లో ఉద్యానాన్ని శుభ్రం చేశారు. చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. అప్పుడే స్వచ్ఛభారత్ కల సాకారమవుతుందన్నారు. బాలసుబ్రమణ్యం, స్వప్న, ఘణ, రాజేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.1.50 లక్షల విరాళం సమకూరింది. హైదరాబాద్‌కు చెందిన గోపిశెట్టి చంద్రశేఖర్ ఆ మొత్తాన్ని ఆలయ కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం.. దాతను ప్రత్యేకంగా అభినందించి, స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రం ఇచ్చారు.

నిత్యానందకరీ.. సౌందర్య రత్నాకరీ



నేరేడ్‌మెట్ కట్టమైసమ్మ ఆలయంలో అన్నపూర్ణగా



పాత మల్కాజిగిరిలోని ఉజ్జయిని మహంకాళి ఆలయంలో..



ఆనంద్‌బాగ్‌లో..



మారుతీనగర్‌లో..



సంతోష్‌నగర్ అంబ, భవాని

అల్వాల్, గౌతంనగర్, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: టెంపుల్‌అల్వాల్‌లోని ఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నపూర్ణదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ★ మల్లికార్జున్‌నగర్ మల్లన్నగుడిలోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు. ★ గౌతంనగర్ డివిజన్ మల్లికార్జున్‌నగర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన భక్తి సంగీత విభావరిలో భాగంగా డాక్టర్ చివుకుల మాధవి ఆలపించిన భక్తి గీతాలు వీనుల విందుగా సాగాయి. ★ వెంకటేశ్వర ఆలయంలో సామూహిక గానామృతంలో భక్తులు పాల్గొన్నారు. ★ పాత మల్కాజిగిరిలోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని పండ్లు, పూలతో అలంకరించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ★ సైనిక్‌పురి శృంగేరి శంకరమఠం విజయగణపతి ఆలయం, దేవినగర్ రామాలయం, మధురానగర్ రాజరాజేశ్వరి ఆలయం, జీకే కాలనీ శివసాయి ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మల్లన్నగుడిలో పారాయణం చేస్తున్న మహిళలు



వినోభానగర్ వేంకటేశ్వర ఆలయంలో ..



భక్తి గీతాలు ఆలపిస్తున్న చివుకుల మాధవి

భారీ వర్షం.. రహదారులు జలమయం

అల్వాల్: శనివారం ఉదయం రెండు గంటల పాటు కురిసిన వర్షంతో అల్వాల్ పరిధిలో పలు రహదారులు జలమయమయ్యాయి. అల్వాల్ హిల్స్, హైటెన్షన్ మార్గం, ఓల్డ్ అల్వాల్, మచ్చబొల్లారం ప్రధాన రహదారుల్లో వరద నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. మచ్చబొల్లారంలోని చాలా కాలనీలలో మట్టిరోడ్లు బురదగా మారడంతో స్థానికులు అవస్థలు ఎదుర్కొన్నారు.



అల్వాల్ హైటెన్షన్ మార్గంలో..

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

అల్వాల్: అల్వాల్‌లోని హెచ్ఎంటీ కాలనీలో రూ.37లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ జితేంద్రనాథ్ శనివారం శంకుస్థాపన చేశారు. కాలనీలో పాదయాత్ర చేశారు. రోడ్డు నెంబరు 1.3,7 వీధుల్లో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఇప్పటికే కాలనీల్లో డ్రైనేజీ, పార్కు అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు.



కార్యక్రమంలో కార్పొరేటర్ జితేంద్రనాథ్

వైకుంఠవాసుడి బ్రహ్మోత్సవాలకు వేళాయె

రేపటి నుంచి మిర్జాలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రారంభం

గౌతంనగర్, న్యూస్‌టుడే: మల్కాజిగిరికే మకుటాయమానంగా నిలిచే మిర్జాలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. సోమవారం నుంచి ఈనెల 13 వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ప్రస్తుతమున్న ఆలయ ప్రదేశంలో 1969కి ముందే ఆంజనేయ దేవాలయం చిన్నదిగా ఉండేది. 1972లో ఆలయ కమిటీని శ్రీ అంజనేయ సేవా భక్త బృందం పేరిట అధికారికంగా రిజిస్టర్ చేశారు. 1991 ఫిబ్రవరి 24న కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతీ స్వామి చేతుల మీదుగా కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీభూనీలా సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఆశ్వయుజ శుద్ధ పంచమి రోజున బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.



మిర్జాలగూడ వేంకటేశ్వరస్వామి ఆలయం

ఉపాలయాలు.. ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామితో పాటు సిద్ధిబుద్ధి సమేత విఘ్నేశ్వరుడు, గరుడ ఆళ్వార్ అమ్మవారు, పద్మావతి అమ్మవారు, ఆండాళ్ అమ్మవారి ఉపాలయాలు, నవగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠలు 30 ఏళ్ల క్రితమే పూర్తయ్యాయి. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీవారి అభిషేకం, సాయంత్రం ఆరు గంటలకు అంకురార్పణ, రక్షాబంధనంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 10న శ్రీవారి కల్యాణోత్సవం, అనంతరం రథోత్సవం నిర్వహిస్తారు. 13న శాంతి తిరుమంజనం, మహా అన్నదాన కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఘనంగా ఏర్పాట్లు



–లింగారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు

బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశాం. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని ఆధునికీకరించాం. భక్తులు తమ వాహనాలను రహదారిపై నిలిపి ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఆలయ కమిటీ సభ్యులకు సహకరించాలి.

ప్రత్యేక పూజలు.. విశేష అలంకరణలు

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ ఆనంద్‌బాగ్ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి వివిధ రంగుల రక్షాసూత్రాల దారాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఇదే దేవాలయంలోని ప్రసన్నాంజనేయుడికి తులసి మాలలతో.. మారుతీనగర్‌లోని ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు.




ప్రసన్నాంజనేయస్వామి



లక్ష్మీ వేంకటేశ్వరస్వామి

ఆదమరిచారో.. ప్రమాదం ఖాయం



మచ్చబొల్లారం మార్కెట్- సాయిరెడ్డి కాలనీ మార్గంలో ప్రమాదం పొంచి ఉంది. రోడ్డును ఆనుకొని ఉన్న నాలా పైకప్పుపై సిమెంట్ దిమ్మె విరిగిపోయింది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలు, పాదచారులు ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా నాలాలో పడటం ఖాయం. వెంటనే పైకప్పు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ముషీరాబాద్

•ముషీరాబాద్ •అంబర్‌పేట

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులు ఇస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, తహసీల్దార్ సంధ్యారాణి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ ఎంతో దోహదపడుతాయని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం స్థానిక బాగ్ లింగంపల్లి హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే, తహసీల్దార్ సంధ్యారాణి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భారాస నేతలు ముచ్చకుర్తి ప్రభాకర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించాలని వినతి

అంబర్‌పేట, న్యూస్‌టుడే: పోత లింగన్న (బొజ్జయ్య) ఆలయ నిర్మాణానికి వీలుగా రహదారి పక్కనున్న ఆక్రమణలను తొలగించాలని అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి కోరింది. శనివారం సమితి అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ గౌడ్, బొజ్జయ్య పునర్నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్ ఉప కమిషనర్ మారుతీదివాకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రతినిధులు జగన్‌యాదవ్, మహేందర్‌గౌడ్, శ్రీరామ్ తేగిరి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మారుతీదివాకర్‌కు వినతిపత్రమిస్తున్న శ్రీనివాస్ తదితరులు

'ఎన్‌కౌంటర్ పేరుతో చంపడం దుర్మార్గపు చర్య'

నల్లకుంట, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ పేరుతో 32 మందికి పైగా మావోయిస్టు కార్యకర్తలను కాల్చి చంపడం దుర్మార్గపు చర్య అని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. అన్యాయంగా కాల్చి చంపడాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్‌షా ప్రకటించినట్టు కగార్ ఆపరేషన్ ఎన్‌కౌంటర్లను స్పష్టమవుతోందన్నారు. చట్ట ప్రకారం అరెస్టులు, విచారణ, శిక్ష లేకుండా ఏకంగా చంపేయడం రాజ్యాంగ వ్యతిరేకమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (శనివారం నాటివి.. కిలోకు రూపాయల్లో) టమాటా 50, ఆలుగడ్డ 45, వంకాయ 40, బెండ 55, దొండ 40, దోసకాయ 35, కాకర 60, బీర 60, సోర 25, క్యాబేజీ 40, క్యాప్సికం 540, బీన్స్ 80, చిక్కుడు 70, క్యారెట్ 50, బీట్‌రూట్ 45, ఉల్లిగడ్డ 50, పచ్చిమిర్చి 45, వెల్లుల్లి 340, అల్లం 80.

సంక్షేమ పథకాలకు.. 'ఒకే రాష్ట్రం- ఒకే కార్డు'

గోల్నాక ఖాద్రీబాగ్‌లో పైలెట్ ప్రాజెక్ట్ సర్వే

అంబర్‌పేట, న్యూస్‌టుడే: జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్‌లో 'ఒకే రాష్ట్రం- ఒకే కార్డు' సర్వేను చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల అమలుకు ఈ కార్డే ప్రధాన ఆధారం కానుంది. అసలైన పేదలు, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. సర్కిల్‌లోని గోల్నాక డివిజన్ ఖాద్రీబాగ్ బస్తీని పైలెట్ ప్రాజెక్ట్ సర్వేకు ఎంపిక చేశారు. ఇది విజయవంతమైతే మిగిలిన ప్రాంతాల్లో ఈ సర్వేను చేపడుతారని సమాచారం.

ప్రత్యేక బృందాల ఏర్పాటు

ఖాద్రీబాగ్‌లో ఇంటింటి సర్వే కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మొదటి బృందంలో జీహెచ్‌ఎంసీ సూపరింటెండెంట్ నేతృత్వంలో ఇద్దరు టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, మరో ఇద్దరు బిల్ కలెక్టర్లు పనిచేస్తారు. రెండో దాంట్లో యూసీడీ పీవో పర్యవేక్షణలో ఇద్దరు టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, మరో ఇద్దరు బిల్ కలెక్టర్లు ఉన్నారు. మూడులో అంబర్‌పేట మండల తహసీల్దార్ నేతృత్వంలో నలుగురు రెవెన్యూ సిబ్బంది సర్వేను చేపట్టారు.



సిబ్బందికి సూచనలిస్తున్న ఉప కమిషనర్

ఐదు రోజులపాటు

ఇంటింటి సర్వేను ఈనెల 3 ప్రారంభించారు. ఇది 7 వరకు అంటే ఐదు రోజుల పాటు కొనసాగుతుంది. సర్వే సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబ పెద్ద అయిన మహిళ, సభ్యుల వివరాలు సేకరిస్తారు. వారి ఆర్థిక స్థితిగతులు తదితర వాటిని పొందుపరుస్తారు. దీనికి అనుగుణంగా వారికి 'ఒకే రాష్ట్రం-ఒకే కార్డు'ను అందజేస్తారు. ఈ కార్డును అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ప్రాతిపదికగా తీసుకుంటారు.

జీహెచ్‌ఎంసీ సర్కిల్‌లో..	
కాలనీలు, బస్తీలు మొత్తం	: 290
సర్వేకోసం ఎంపిక చేసిన బస్తీ	: 1 (ఖాద్రీబాగ్)
మొత్తం కుటుంబాలు	: 618
ప్రత్యేక బృందాలు	: 3

వివరాల సేకరణ: –మారుతీదివాకర్,
ఉప కమిషనర్, జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్

సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబ పెద్ద అయిన మహిళతో పాటు సభ్యుల వివరాలు సేకరిస్తున్నారు. సర్వే నివేదికను ప్రభుత్వానికి పంపనున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

ముషీరాబాద్ , న్యూస్‌టుడే:

? ముషీరాబాద్ డివిజన్ ఆశీర్వాద్ అపార్టుమెంట్ పరిసరాల్లో ఇటీవల దోమల బెడద అధికమైంది. –కె.వి.రత్నం, స్థానికుడు

✓ దోమల మందు పిచికారి చేయిస్తాం.
–యాదగిరి, జీహెచ్‌ఎంసీ అధికారి

? భోలక్‌పూర్ డివిజన్ దేవీచౌక్ సమీపంలోని జీహెచ్‌ఎంసీ వీధి దీపాలు వెలగడం లేదు. –రాజు, భోలక్‌పూర్

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.
–అనూష, జీహెచ్‌ఎంసీ వీధి దీపాల నిర్వహణ ఏఈ

మ్యాన్‌హోల్‌కు మూత ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

నల్లకుంట: న్యూనల్లకుంట సిండికేట్ చౌరస్తా సమీపంలో మ్యాన్‌హోల్ మూత ధ్వంసమైన సమస్యను ఈనెల 4న 'ధ్వంసమైన మ్యాన్‌హోల్ మూత' అనే శీర్షికతో ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే కొత్త ఇనుప మూతను ఏర్పాటు చేశారు. సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని జీహెచ్‌ఎంసీ ఏఈ మనీషా తెలిపారు.

ఆధార్ కార్డు తప్పులను సరిదిద్దుకోవాలి

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ఆధార్‌కార్డు లోపాలు, తప్పులను సరిచేసుకోవాలని కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఖైరతాబాద్ జిల్లా ఛైర్మన్ యాసిన్ షరీఫ్ కోరారు. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి ఆదేశాలతో శనివారం అహ్మద్‌నగర్ మదర్సా జియా ఉల్ ఉలూమ్ అరేబియాలో యువజన కాంగ్రెస్ కార్యదర్శి గౌస్‌పాషా బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. నేతలు యూసుఫ్ అలీ, మహమ్మద్ అలీం, నిజాముద్దీన్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

వీరాచారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్

రాంనగర్: గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చిలో ఆగస్టు 31న జరిగిన గొడవల్లో విరాచారిపై పోలీసులు కేసు నమోదు చేశారని, పరారీలో ఉన్న అతన్ని ఇప్పటికి అదుపులోకి తీసుకోలేదని ఫిర్యాదు దారులు జయరాజు శనివారం గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. వీరాచారి బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారని అయితే కోర్టు బెయిల్ నిరాకరించిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న అతన్ని విదేశాలకు పారిపోకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. చర్చి సభ్యులు జయప్రకాశ్, క్రిస్టోఫర్, జిమ్మి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యపై 27, 28 తేదీల్లో రాష్ట్రస్థాయి కార్యశాల

హిమాయత్‌నగర్: ఈ నెల 27, 28 తేదీల్లో పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యశాలను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు పిలుపునిచ్చారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యశాల గోడ పత్రికను విడుదల చేసిన వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ.. దేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య అధికమైందని, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కాలయాపన వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని విమర్శించారు. అన్ని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడానికే ఈ నెల 27, 28 తేదీల్లో పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహిస్తున్నామన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. వారి అభ్యున్నతికి ఇప్పటికే కోట్లాది రూపాయలను ఖర్చు చేశామన్నారు. శనివారం తులసీనగర్ కాలనీ క్యాంపు కార్యాలయం ఆవరణలో 20 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన రూ. 9.14 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ★ అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, తహసీల్దార్ సంధ్యారాణి లబ్ధిదారులకు అందజేశారు.

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కాకా కృషి ఎనలేనిది



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వినోద్ తదితరులు

బాగ్‌లింగంపల్లి: బడుగు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కాకా (జి.వెంకటస్వామి) నిర్విరామంగా కృషి చేశారని ఎమ్మెల్యే జి.వినోద్, అంబేడ్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి. సరోజ వివేక్ కొనియాడారు. శనివారం కాకా జయంతిని సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.. ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్రమంత్రిగా పని చేసి బహుజన కులాల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాచిగూడ: మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ కొనియాడారు. వెంకటస్వామి జయంతిని పురస్కరించుకుని శనివారం పార్టీ అధికార ప్రతినిధి గణేశ్, నేతలతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్ని వర్గాల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు.

చరవాణులకే పరిమితం కావద్దు



పురస్కారం అందజేస్తున్న అజయ్ మిశ్రా, తారిఖ్ అన్సారీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: యువత చరవాణులకే పరిమితమవుతూ మానవ సంబంధాలకు దూరమవుతున్నారని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా అన్నారు. రాయదుర్గం టీహబ్‌లో శనివారం రాత్రి తెలంగాణ బ్లాగర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐకాన్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఆయన పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిని పంచే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. యూట్యూబర్లు, బ్లాగర్లు, పారిశ్రామికవేత్తలు, సినీ, సంగీతం, టెలివిజన్, కళలు, లైఫ్‌స్టైల్ వంటి రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారీ, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త మహ్మద్ ఖలీకుర్ రెహమాన్, తెలంగాణ బ్లాగర్స్ కమ్యూనిటీ వ్యవస్థాపకుడు అబ్దుల్ ముయిద్, బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి



రవికిరణ్‌కు వినతి పత్రం ఇస్తున్న బి.పద్మ, వెంకటరెడ్డి, నేతలు

విద్యానగర్, న్యూస్‌టుడే: బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలని డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కోరారు. శనివారం ఆమె జోనల్ కమిషనర్‌ను కార్యాలయంలో కలిసి వినతి పత్రమిచ్చారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయని డ్రైనేజీ, తాగు నీరు పైపులైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి, వీధి దీపాలు వెలుగడం లేదని ఆమె వివరించారు. భారాస నేతలు బి.వెంకట్‌రెడ్డి, శ్రీను, రాజు, పాషా పాల్గొన్నారు.

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: కృత్రిమ మేధస్సు సాంకేతికతను అత్యున్నత రీతిలో వినియోగించుకోవడంతో పాటు రాబోయే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సమాచార, సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ది సౌత్ ఫస్ట్ డాట్ కామ్ సంస్థ మూడో వార్షిక సమావేశం శనివారం తాజ్ కృష్ణలో జరిగింది. 'దక్షిణ్ డైలాగ్స్' (పీపుల్ అండ్ టెక్నాలజీ) అనే అంశంపై దీనిని నిర్వహించారు. దీనిలో తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రభుత్వాలకు చెందిన ప్రముఖులతో పాటు విద్యావేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని అనేక అంశాలపై చర్చించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.. నగరానికి చెందిన కార్ పింగ్ సంస్థ రూపొందించిన యాప్‌ను ఆ సంస్థ వ్యవస్థాపకుడు రఘురాం మహంకాళితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల్లో సమాచార సాంకేతికత మెరుగ్గా ఉందని, నాణ్యమైన సేవలను అందించడంలో ఏఐని ఉత్తమంగా ఉపయోగించుకునే ప్రయత్నంలో తెలంగాణ రాష్ట్రం ఆయా రాష్ట్రాలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను గ్లోబల్ కృత్రిమ మేధస్సు రాజధానిగా అభివృద్ధి చేస్తుందని చెప్పారు. సౌత్ ఫస్ట్ డాట్ కాం వ్యవస్థాపకుడు జీఎస్ వాసు, తమిళనాడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డా. పళనివేల్ త్యాగరాజన్, కేరళ పరిశ్రమల మంత్రి పి.రాజీవ్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు బీవీఆర్ మోహన్ రెడ్డి, ఫణీంద్ర సామ, శరత్ బచ్చే గౌడ, ఆచార్య పీజే నారాయణన్, ఆచార్య రమేష్ లోగనాథన్, సతీష్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయంలో కళామహోత్సవం సందడి

బొల్లారం, న్యూస్‌టుడే: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళామహోత్సవం కోలాహలంగా కొనసాగుతోంది. శనివారం అధిక సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాల, నృత్యాలను పరిశీలిస్తూ సందడి చేశారు. ఆదివారం ఉత్సవాలు ముగుస్తాయని నిలయం నిర్వాహణ అధికారి రజినిప్రియ తెలిపారు.

భాజపా సభ్యత్వ నమోదుపై ఇంటింటి ప్రచారం

నల్లకుంట, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భాజపా సీనియర్ నేత వనం రమేశ్ సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా శనివారం నల్లకుంట డివిజన్‌లోని సరస్వతీ పాఠశాల, ఎస్బీహెచ్ లేన్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ పార్టీ సభ్యత్వాన్ని చేపట్టారు. నాయకులు శ్యామ్‌రాజ్, సురేశ్‌యాదవ్, రామ్‌జగదీష్, బ్రహ్మాజీ, రాహుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్, న్యూస్‌టుడే: భాజపా సభ్యత్వాన్ని యువత స్వచ్ఛందగా తీసుకుంటున్నట్టు ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు అన్నారు. శనివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ ఓయూ ఎన్‌సీసీ చౌరస్తాలో పార్టీ ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రధాని మోదీ దేశాభివృద్ధి, రక్షణకు చేస్తున్న కృషికి విద్యావంతులు, మహిళలు, యువత ఆకర్షితులవుతున్నాని పేర్కొన్నారు. పి.గోవర్ధన్‌రెడ్డి, ఆర్. రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం తీసుకుంటున్న వనం రమేశ్ తదితరులు



సభ్యత్వం ఇస్తున్న ఎన్.గౌతంరావు తదితరులు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: భాజపా సభ్యత్వ నమోదుపై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించాలని పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ కోరారు. శనివారం రాత్రి బాపూనగర్‌లో భాజపా అంబర్‌పేట అధ్యక్షుడు నాగభూషణం చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పేర్కొన్నారు. నేతలు భిక్షపతి, యశ్వంత్, యాదగిరి, కృష్ణముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ఆనంద్‌గౌడ్, నాగభూషణం తదితరులు

గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

కాచిగూడ, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, అడ్మిన్ ఎస్సై సుభాష్ కథనం ప్రకారం... గుర్తుతెలియని వ్యక్తి(60) మృతదేహాన్ని శనివారం ఉదయం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

రైలులో నగలు, నగదు చోరీ

కాచిగూడ, న్యూస్‌టుడే: రైలులో బంగారు ఆభరణాలు, నగదు, ఫోన్లు చోరీకి గురైన ఘటనపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం... శంషాబాద్‌కు చెందిన బాలాజీ కుటుంబ సభ్యులతో కలిసి నాగర్‌సోల్ నుంచి కాచిగూడకు అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నాడు. రైలు ఉమ్రీ స్టేషన్ వద్ద ఉండగా రెండు బ్యాగులు చోరీకి గురయ్యారు. ఒక బ్యాగులో 40 గ్రాముల నగలు, రూ. 32 వేల నగదు, సెల్‌ఫోన్, మరోదాంట్లో రూ. 8 వేలు, చరవాణి ఉన్నాయి. శనివారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి నాందేడ్ రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

జూదం ఆడుతున్న ఏడుగురి అరెస్ట్

అంబర్‌పేట: జూదం ఆడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్, అంబర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం... ప్రేమ్‌నగర్‌లో శనివారం తెల్లవారుజామున జూదం ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 23,590 నగదు, 8 ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి..

అంబర్‌పేట, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న యువకుడిని అంబర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం... శివంరోడ్డుకు చెందిన సాయి రమేశ్ గోల్నాక కొత్త బ్రిడ్జి వద్ద గంజాయిని అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ. 25 వేల విలువైన 270 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

అమ్మ దర్శనం.. ఆధ్యాత్మిక శోభితం



చిక్కడపల్లిలో అన్నపూర్ణగా..



శంకరమఠంలో కౌమారీ అలంకరణలో..



సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు



భోలక్‌పూర్ భవాని శంకరాలయంలో



జైస్వాల్‌గార్డెన్‌లో గాయత్రిమాతగా..

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు శనివారం అమ్మవారు అన్నపూర్ణ అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయాలు, మండపాల వద్ద ఆధ్యాత్మిక శోభ నెలకొంది. – న్యూస్‌టుడే బృందం

బంగారు బతుకమ్మ.. ఉయ్యాలో

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో బతుకమ్మ సంబరాలు కొనసాగాయి. విద్యాలయాల్లో, కూడళ్లలో మహిళలు, విద్యార్థులు బతుకమ్మలు పేర్చి ఉత్సాహంగా ఆడిపాడారు. – న్యూస్‌టుడే బృందం



బర్కత్‌పుర: విద్యార్థినుల సందడి



నారాయణగూడ జాహ్నవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో..



చాదర్‌ఘాట్‌లో..



చిక్కడపల్లి న్యూ ఎరా జూనియర్ కళాశాలలో..



సుందరయ్య ఉద్యానంలో..

భౌభౌ.. భయం భయం



ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆవరణలోని, బాగ్ అంబర్‌పేట డివిజన్ డీడీ కాలనీ, రహెత్‌నగర్, మల్లికార్జున నగర్‌కి ఆనుకొని ఉన్న 'ఆక్సీజన్ పార్కు'లో వీధి కుక్కలు పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

–న్యూస్‌టుడే, విద్యానగర్

ఉప్పల్
•ఉప్పల్ •మేడ్చల్

ఓం..సర్వ స్వరూపే శక్తిమాత



మధురానగర్ ఉద్యానంలో.. వెంకటరెడ్డినగర్.. రామంతాపూర్‌లో గాజులతో.. కీసరగుట్ట.. రామాలయంలో.. అన్నోజిగూడ.. తూంకుంట.. జవహర్‌నగర్ ఫైరింగ్‌రేంజ్‌లో.. ఉద్దెమర్రి.. నాచారం.. హెచ్ఎంటీనగర్ మల్లాపూర్ నందీశ్వరాలయం.. జై జవాన్ కాలనీ మేడ్చల్ వినాయక నగర్.. వెలుగుగుట్టలో.. వేదమాతగా నిమిషాంబికాదేవి

బాక్స్ క్రికెట్ ప్రారంభం బోడుప్పల్: క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం పర్వతాపూర్‌లో బాక్స్ క్రికెట్‌ను నగర మేయర్ అమర్‌సింగ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.

గీత కార్మికులకు కిట్ల పంపిణీ మేడ్చల్: జిల్లా వెనకపబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని 14 మంది, మల్కాజిగిరి నియోజకవర్గంలో 13 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లలను ఎమ్మెల్యే మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీసీడీవో కేశురాం, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం చిలుకానగర్ శాఖ కార్యదర్శి ఎన్నిక ఉప్పల్: సీపీఎం చిలుకానగర్ శాఖ కార్యదర్శిగా జె.లలిత ఎన్నికయ్యారు. శనివారం ఎన్నుకున్నట్టు సర్కిల్ సీపీఎం కార్యదర్శి జె.వెంకన్న తెలిపారు.

దొంగల ముఠా అరెస్టు

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల దొంగల ముఠాను సూర్యాపేట గ్రామీణ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వివరాలను డీఎస్పీ రవి శనివారం సూర్యాపేటలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునగలవీడు గ్రామానికి చెందిన దాసరి మురళి, దాసరి జంపయ్య, మాదగాని సుమన్, నెల్లకూడురు మండలం రాజులకొత్తపల్లికి చెందిన అంగడి సురేష్ కలిసి ముఠాగా ఏర్పడి రాత్రి తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. సూర్యాపేటలోని జనగామ చౌరస్తాలో వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం అనుమానాస్పదంగా కనిపించటంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా 13 ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు డీఎస్పీ వివరించారు. నలుగురి నిందితులలో దాసరి మురళీ అలియాస్ మురళీకృష్ణపై నెల్లికుదురు పోలీసులు పీడీయాక్ట్ కేసు పెట్టగా 15 నెలలుగా హైదరాబాద్‌లోని చర్లపల్లి జైలులో ఉండి వచ్చినట్లు తెలిపారు. 2023లో సిద్దిపేట జిల్లా కోడూరు పరిధితోపాటు, బెజ్జంకి మండలం దాచారం, సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మలపెన్‌పహడ్, బెజ్జంకి పోలీసుస్టేషన్ పరిధిలో, 2024లో సైఫాబాద్, నందిగామ పోలీసుస్టేషన్ల పరిధి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి, పెద్దపల్లి జిల్లా హనుమాన్‌నగర్, సూర్యాపేట జల్లాకేంద్రంలో పలు టౌన్‌షిప్‌లలో ఇళ్లల్లో ఆ ముఠా దొంగతనాలకు పాల్పడినట్లు డీఎస్పీ వివరించారు. నిందితుల నుంచి నుంచి పది తులాల బంగారం, 75 తులాల వెండి, నాలుగు చరవాణులు, ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీన పర్చుకున్నామని డీఎస్పీ తెలిపారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని శిల్పారామంలో సాంస్కృతిక సందడి కొనసాగుతూనే ఉంది. దసరా-బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం శిల్పారామంలో పద్మశ్రీ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.

అన్ని రంగాల్లో అభివృద్ధి



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఇతరులు

ఏఎస్ రావునగర్, న్యూస్‌టుడే: ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ పరిధిలోని హై టెన్షన్ లైన్ రోడ్డు, వినాయక నగర్, అరుణ్ కాలనీ, సీసీ రోడ్డు, బంజారా కాలనీలలో సామాజిక భవనాల నిర్మాణానికి రూ.75 లక్షలతో భూమిపూజ చేశారు. ఇందులో కార్పొరేటర్ స్వర్ణరాజు పాల్గొన్నారు.

నాచారం: మల్లాపూర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం పాత గ్రామంలోని వార్డు కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్ష చేశారు.

దాతల చేయూత..
విద్యార్థులకు తీరనున్న చింత



దమ్మాయిగూడ పాఠశాల



నిర్మించే స్థలం ఇదే

నాగారం, న్యూస్‌టుడే : ఎన్నో ఏళ్లుగా ఇరుకు గదుల్లో కొనసాగుతున్న తరగతులతో విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. పాఠాలు బోధించినా సరిగా అర్థమయ్యేది కాదు.. ఎట్టకేలకు దాతల సాయంతో ఈ సమస్యలన్నీ తొలగిపోనున్నాయి.

ఇదీ పరిస్థితి: దమ్మాయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల కూడా కొనసాగనుంది. 15 గదులే ఉన్నాయి. దాదాపుగా 926 మంది విద్యార్థులున్నారు. 24 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. కనీసం వంట గది, భోజన శాల లేదు. గ్రంథాలయం లేనేలేదు. 40 ఏళ్ల క్రితం 12వందల గజాల స్థలాన్ని దాత మాదిరెడ్డినర్సింహారెడ్డి ఇస్తే పాఠశాల భవనం నిర్మించారు.

నేడు భూమిపూజ: 541 సర్వే నంబర్ ఇందిరమ్మ కాలనీలో సుమారు ఎకరం పది గుంటల స్థలంలో కొత్త పాఠశాల భవనం నిర్మించేందుకు జిల్లా పాలనాధికారి అనుమతులు ఇస్తూ ఉత్తర్వులిచ్చారు. ఆదివారం రౌండ్‌టేబుల్ ఇండియా ఏరియా-9 హైద్రాబాద్ 1, 3, 4 ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 1.6 కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ట్రస్టు ఛైర్మన్ పునాల్ అగర్వాల్ భూమిపూజ చేయనున్నారు. ఇందులో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు 12 తరగతి గదులు, బాలుర, బాలికల రెండు మరుగు దొడ్లు, ప్రహరీ నిర్మించనున్నారు. ఆరు నెలల్లో భవనం పూర్తవుతుంది.

అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం



ఏఎస్‌రావునగర్, న్యూస్‌టుడే: కుషాయిగూడ పారిశ్రామిక వాడలో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగిస్తామని కుషాయిగూడ ఐలా కమిషనర్ ప్రభాకర్ అన్నారు. శనివారం పారిశ్రామికవాడ సొసైటీ బృందంతో కలసి ఆయన పర్యటించారు.

అన్నప్రసాద వితరణ

కీసర, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీభవానీ మాలాధరించి దీక్ష చేపట్టిన భక్తులకు శనివారం కీసరలో అన్నప్రసాద వితరణ చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.రమేష్‌గుప్తా, కీసరగుట్ట గురుకుల పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, నర్సింహాచారి, మురళీధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..



మేడ్చల్ ఛైర్‌పర్సన్ దీపిక, ఇతరులు



కలెక్టరేట్ లోడీఆర్వో హరి ప్రియ, చంద్రావతి



శామీర్‌పేటలో...



కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగులు



చీర్యాలలో..



గీతాంజలిలో..



కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో..

మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామికి నివాళి



5ఎండిసి105 కేంద్రమాజీ మంత్రి జి.వెంకటస్వామికి పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో మేయర్ అమర్‌సింగ్, డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్, కమిషనర్ త్రిల్లేశ్వర్‌రావు. పాలకవర్గం సభ్యులు నివాళి ప్రకటించారు.

బోడుప్పల్, న్యూస్‌టుడే:

ప్రతి వార్డుకు రూ.20లక్షలు



మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ ముల్లిపావని యాదవ్

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: ప్రతి వార్డులో వివిధ అభివృద్ధి పనులకు రూ.20లక్షల చొప్పున నిధులు కేటాయిస్తున్నట్టు ఘట్‌కేసర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ ముల్లి పావని యాదవ్ పేర్కొన్నారు. శనివారం కౌన్సిల్ సమావేశం జరిగింది. విలీనమైన గ్రామాలలో పారిశుద్ధ్యం, వీధిదీపాల నిర్వహణ, సిబ్బంది వేతనాలు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో కమిషనర్ ఎండీ సాబేర్ అలీ, వైస్ ఛైర్మన్ పి.మాధవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లోంచి వెళ్లిపోయిన యువకుడు

మేడిపల్లి(బోడుప్పల్), న్యూస్‌టుడే: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు తిరిగి చేరలేదు. కుటుంబ సభ్యులు మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం ఫిర్యాదు చేశారు. పర్వతాపూర్ సాయి ఐశ్వర్య కాలనీకి చెందిన డి.వెంకటేశ్వర్‌రావు గుప్తా(31) శుక్రవారం వికారాబాద్‌కు వెళ్లి వస్తానంటూ వెళ్లారు. అక్కడికి చేరలేదు. ఇంటికి రాలేదని అతని అన్న పవన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇళ్ల వద్దే ఉచిత వైద్య సేవలు



జెండా ఊపి ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో రఘునాథస్వామి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: డాట్ల, ఇంపాక్ట్ గురు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేర్ ఆన్ వీల్స్‌తో రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. టి.రఘునాథస్వామి తెలిపారు. శనివారం తుర్కపల్లి-కొల్తూరు జీనోంవ్యాలీలోని బీఈ, ఎస్ఇజెడ్ బయోటెక్ కంపెనీ ఆవరణలో వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాగారం),

న్యూస్‌టుడే:మేడ్చల్, హబ్సిగూడ,నాగారం

? మైసమ్మగూడ శ్మశానవాటిక సమీపంలోని పరిశ్రమల నుంచి రోడ్డుపక్కనే వ్యర్థాలు వదిలేస్తున్నారు. –శ్రీకాంత్, మైసమ్మగూడ

✓ చర్యలు తీసుకుంటాం. -స్వామినాయక్, కమిషనర్, గుండ్లపోచంపల్లి.

? హబ్సిగూడ డివిజన్ మధురానగర్ పార్కు వద్ద మురుగు పారుతోంది.

–డా.ఆనంద్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటా.

–రజనీకాంత్‌రెడ్డి, జలమండలి అధికారి

? నాగారం నేతాజీ నగర్ నుంచి బండ్లగూడకు వెళ్లే మార్గం గుంతలు పడింది.

– నర్సింహమూర్తి , నేతాజీనగర్ , నాగారం

✓ వర్షాలు తగ్గు ముఖం పట్టగానే గుంతలను పూడ్చుతాం. –రఘు,డీఈ, నాగారం

? సూర్యనగర్ కాలనీ నుంచి ప్రజాసాయి గార్డెన్‌తో పాటు ఘట్‌కేసర్ దారిలో కంకర, ఇసుకతో ఇబ్బందికరంగా ఉంది. –నగేష్, సూర్యనగర్‌కాలనీ, నాగారం

✓ పట్టణ ప్రణాళిక అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం చేస్తాం

– రామిరెడ్డి , శానిటరీ ఇన్‌స్పెక్టర్ , నాగారం

రూ.8కోట్లతో పనులు ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల, ఎమ్మెల్యేలు

మేడ్చల్, న్యూస్‌టుడే: మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 8 వార్డులలో రూ. 8కోట్లతో అంతర్గత మురుగు కాలువలు, సిమెంటు రోడ్లకు ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వామి, వైస్ ఛైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి



సీఎంకు వినతిపత్రం ఇచ్చిన పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, న్యూస్‌టుడే:ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. శనివారం పరమేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

దసరా ఉత్సవాలను జాగ్రత్తగా జరుపుకోవాలి: డీసీపీ

నాచారం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను జాగ్రత్తగా జరుపుకోవాలని మల్కాజిగిరి డీసీపీ పద్మజారెడ్డి పేర్కొన్నారు. శనివారం మల్లాపూర్‌లో దుర్గామాత మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు గురించి దిశానిర్దేశం చేశారు.

అటు కంకర... ఇటు మట్టి



కీసర పెద్దమ్మ చెరువు మూల మలుపులో కంకర



గురుకుల పాఠశాల సమీపంలో మట్టి

- **మార్గం:** కీసర నుంచి కీసరగుట్ట
- **దూరం:** 5 కిలో మీటర్లు
- **పరిధి:** రోడ్లు భవనాల శాఖ
- **మూల మలుపులు:** 11

కీసర, న్యూస్‌టుడే: **పరిస్థితి:** పెద్దమ్మ చెరువు వద్ద మూల మలుపులో దాదాపు వంద మీటర్ల వరకు రోడ్డుపై కంకర రాళ్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కీసరగుట్టతో పాటు ఉద్దమర్రి, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్‌తో పాటు యాదాద్రి-భువనగిరి జిల్లా బొమ్మల రామారం, చీకటిమామిడి, మాదాపురం, మల్కాపూర్, తుర్కపల్లికి ఈ మార్గంలోనే నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ● కీసరగుట్టకు వెళ్లే మార్గంలో ఎంజెపీటీబీసీ, సావిత్రిబాయిపులే గురుకుల పాఠశాల, వై జంక్షన్‌తో పాటు పలు చోట్ల మూల మలుపుల్లో రోడ్డు మధ్యలో మట్టి పేరుకుపోయింది. ● రాత్రి వేళ ఈ మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి

అధికారులు ఏం చేస్తున్నారు? మున్సిపల్, రోడ్లు భవనాల శాఖ అధికారులు రోడ్డుపై కంకర రాళ్లు, మట్టిని చూసుకుంటూ పోతున్నారేగాని తొలగించేందుకు చర్యలు తీసుకోవడం లేదు. చిన్న పనికి కూడా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఉప్పల్ రింగురోడ్డులో దసరా సందడి..!



కిక్కిరిసిన బస్టాండ్



మున్సిపల్ కార్యాలయం మార్గంలో స్తంభించిన ట్రాఫిక్

ఉప్పల్, న్యూస్‌టుడే: బతుకమ్మ-దసరా పర్వదినాలతో గ్రామాలకు తరలిపోయే ప్రయాణికులతో ఉప్పల్ రింగురోడ్డులో సందడి నెలకొంది. శనివారం రోజంతా కూడా ట్రాఫిక్ స్తంభించింది. జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులలో సీట్లకు ప్రయాణికులు పోటీపడ్డారు. రింగురోడ్డులో వాహనాల సంఖ్య భారీగా పెరిగిపోవడంతో ఈ ప్రభావం ఉప్పల్‌లోని మిగతా మార్గాలపై పడింది. అన్ని మార్గాలలోనూ ట్రాఫిక్ స్తంభించిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఉచిత పార్కింగ్‌ను కొనసాగించాలి



ఉప్పల్: ఉప్పల్‌లోని మెట్రో రైలు డిపో వద్ద ఉచిత పార్కింగ్‌ను యథాతథంగా కొనసాగించాలని పలు యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 6 నుంచి పెయిడ్ పార్కింగ్ చేసే ఆలోచనను వెంటనే విరమించుకోవాలన్నారు. శనివారం ఉప్పల్‌లోని మెట్రో రైలు డిపో పార్కింగ్ వద్ద ఏఐవైఎఫ్, పీవైఎల్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు

పండగకు ఊరెళ్తున్నారా..!

దొంగలతో జాగ్రత్త సుమా..!

ఘట్‌కేసర్,న్యూస్‌టుడే:

● ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిటౌన్‌షిప్‌కు చెందిన భాస్కర్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి పండగకు ఊరెళ్లారు. ఐదు రోజుల తర్వాత వచ్చి చూస్తే ఇంటి తాళం పగలకొట్టి ఉంది. బీరువాలోని బంగారు ఆభరణాలు చోరీకి గురికావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.

● ఇస్మాయిఖాన్‌గూడకు చెందిన లక్ష్మీ బతుకమ్మ పండగకు పూలు కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళ్లేందుకు రహదారిపై మీదకు వచ్చింది. ఎదురుగా ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారు.


ఇవీ గత దసరా పండగ సందర్భంగా చోటు చేసుకున్న చోరీ ఘటనలు జరిగిన తీరు.. ఇలాంటి చోరీలు అధికంగా పండగల వేళ జరుగుతుంటాయి. దసరా వేడుకలకు ప్రజలంతా సిద్ధమవుతున్నారు. సొంత ఊళ్లకు వెళ్లేందుకు కాలనీ వాసులు సిద్ధమవుతున్నారు.

కునుకు లేకుండా..:ఘట్‌కేసర్, ఉప్పల్, నాచారం, కుషాయిగూడ, శామీర్‌పేట, కీసర, మేడిపల్లి, మేడ్చల్, జవహర్‌నగర్ ప్రాంతాల్లో పెరుగుతున్న చోరీలు ఇటు పోలీసులకు అటు ఇంటి యజమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గతంలో ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ చోరీ ఘటనను పరిశీలిస్తే ఊరెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలేంట్లో మీకు అర్థమవుతుంది.



ఘట్‌కేసర్‌లో చోరీకి గురైన ఇల్లు(పాతచిత్రం)

ఇవీ పాటించండి.. చక్రపాణి, ఏసీపీ మల్కాజిగిరి



● ఒంటిపై బంగారు నగలు ధరించి రోడ్లపై మహిళలు ఒంటరిగా వెళ్లొద్దు.. నగలు బయటకు కనిపించకుండా చీరకొంగును, చున్నీని కప్పుకోవాలి. ● తమ వెంట అనుమానితులు వస్తున్నట్లు అనుమానం కలిగితే వెంటనే తోటివారికి లేదా 100 నంబరుకు సమాచారమందించాలి. ● ఎక్కువ రోజులు ఊరికి వెళ్లాల్సి వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. ● మనం నివసించే ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు, అనుమానితుల సంచారం గమనిస్తే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ● అపార్టుమెంట్లలో కాపాలదారు(వాచ్‌మెన్)లను నియమించుకునే ముందు వారి పూర్వాపరాలు సేకరించాలి. ● దొంగతనాల నివారణకు రాత్రి పగలు పోలీసు పెట్రోలింగ్ పెంచాం.

40 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ఉప్పల్: గుట్టు చప్పుడు కాకుండా రేషన్ బియ్యం తరలిస్తుండగా ఉప్పల్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రామంతాపూర్ విశాల్ మార్ట్ ప్రాంతంలో అయూబ్ వాహనంలో 40 బస్తాల బియ్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.


ద్విచక్రవాహనం ఢీ: వ్యక్తి మృతి

మేడ్చల్: ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు అలహాబాద్‌కు చెందిన జగదీష్(37) శనివారం ఉదయం అల్పాహారం చేసేందుకు మరో వ్యక్తితో కలిసి మునీరాబాద్ నుంచి కండ్లకోయ వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యలో ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

పక్కన చేరి.. ఘరానా చోరీ

భార్యాభర్తలు.. అపరిచితులు వాహనాల్లో పక్కనే కూర్చుంటారు. అనుమానం రాకుండా ప్రయాణికుల విలువైన వస్తువులు కొట్టేసి క్షణాల్లో మాయమవుతారు. నగరంలో అంతర్రాష్ట్ర ముఠాలు దృష్టిమరల్చి చోరీలకు పాల్పడుతున్నాయి. సిటీబస్సులు, ఆటోలు, రైళ్లలో పాగాలు చేస్తున్నాయి. కాజేసిన సొమ్మును రెప్పపాటులో నగరం దాటిస్తున్నాయి. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా కేటుగాళ్లను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

ఈనాడు, హైదరాబాద్



- దృష్టిమరల్చి దొంగతనాలు చేస్తున్న ముఠాలు
- సిటీబస్సులు, రైళ్లే లక్ష్యంగా హల్‌చల్

శివార్లలో నివాసం

మెహిదీపట్నం నుంచి గచ్చిబౌలి వెళ్లేందుకు ప్రైవేటు ఉద్యోగి సిటీబస్సు ఎక్కారు. టోలిచౌకి వద్ద ఇద్దరు యువకులు బస్సులోకి చేరారు. షేక్‌పేట్ దర్గా వద్దకు చేరగానే ఆ ఇద్దరూ దిగిపోయారు. గమ్యస్థానంలో దిగిన ఆ ఉద్యోగి తన జేబులో పర్సు, మెడలో గొలుసు మాయమైనట్టు గుర్తించాడు. బేగంపేట్ వద్ద ఆటోలో ప్రయాణించిన భార్యాభర్త చోరీకి పాల్పడినట్టు ఆటోడ్రైవర్ గుర్తించి ఫిర్యాదు చేశాడు. ఏపీ, దిల్లీ, హైదరాబాద్ ముఠాలు రెప్పపాటులో విలువైన వస్తువులు కాజేసి మాయమవుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ఏపీలోని బాపట్ల, సత్తెనపల్లి, నగరంలోని మాంగార్‌బస్తీలకు చెందిన పురుషులు, మహిళలు ముఠాలుగా మారి ఇలా చేస్తున్నట్టు అంచనా. ఏపీ, యూపీ, తమిళనాడుకు చెందిన దొంగలు శివారు ప్రాంతాల్లో ఇల్లు అద్దెకు తీసుకుంటారు. పగటి వేళల్లో ప్రయాణికుల్లా బస్సులు, మెట్రోరైళ్లు, ఎంఎంటీఎస్, రద్దీ ప్రాంతాల్లోకి చేరతారు.

కొట్టేయడంలో స్టైలే వేరు

తమిళనాడు ముఠాలు బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు, ట్రాఫిక్ కూడళ్లను ఎంచుకుంటాయి. ఒంటిపై ఉమ్మివేసిందని, టైరులో గాలిపోయిందంటూ ఏమార్చి వస్తువులు కాజేస్తారు. ఏపీ చోరులు నిరుపేదల్లా, గృహిణులను లక్ష్యంగా చేసుకుంటారు. తవ్వకాల్లో బంగారు కడ్డీ దొరికిందని తక్కువ ధరకు ఇస్తామంటూ మోసగిస్తారు. యూపీ బ్యాచ్ ప్రయాణికుల్లా నటిస్తూ చెంతన చేరతారు. దిల్లీ ముఠాలు డబ్బును ఎరగా వేస్తారు. విదేశీ కరెన్సీ ఉందని.. ఆశ చూపుతారు. నగరంలోనూ తరహా ముఠాలు సుమారు 10 మందికి పైగా మోసగించినట్టు సమాచారం. ప్రజారవాణా, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించేటపుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

పరిశుభ్రతకు దిక్కు లేదు..
ప్రజారోగ్యంపై లెక్క లేదు!

ఈనాడు, హైదరాబాద్


మూడేళ్ల క్రితం క్లీనింగ్ చేసినట్టు చూపుతున్న తేదీ

గ్రేటర్ వ్యాప్తంగా తాగునీటి సర్వీసు రిజర్వాయర్ల పరిశుభ్రత ప్రశ్నార్థకమైంది. ఎప్పటికప్పుడు వీటిని ఖాళీ చేసి శుభ్రం చేయాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ పనులు సాగడం లేదు. కొన్ని రిజర్వాయర్లను శుభ్రం చేసి 3-4 ఏళ్లు దాటుతుండటం గమనార్హం. చాలా రిజర్వాయర్లకు అమర్చిన సేఫ్టీ గ్రిల్స్ పాడవ్వడంతో పావురాలు, ఇతర పక్షులు సులువుగా లోపలికి వెళ్తున్నాయి. చెత్త, చెదారం, దుమ్ము ధూళి ట్యాంకుల్లోకి చేరుతోంది. ఈ నీటినే జనానికి సరఫరా చేస్తున్నారు. అంతేకాక శుభ్రత లేక ఈకోలి, ఇతర ప్రమాదకర బ్యాక్టీరియా పెరిగే ప్రమాదం లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు.

- ఏళ్లుగా క్లీనింగ్‌కు నోచుకోని సర్వీసు రిజర్వాయర్లు
- లీకేజీలు.. ఓవర్ ఫ్లోతో తాగునీటి వృథా

మహానగరానికి జంట జలాశయాలు, నాగార్జునసాగర్, ఎల్లంపల్లి, సింగూరు, మంజీరా నుంచి నీటిని సేకరించి శుద్ధి చేసి తరలిస్తున్నారు. నిత్యం 560 మిలియన్ గ్యాలన్ల వరకు పంపింగ్ చేస్తున్నారు. దాదాపు 100-200 కిలోమీటర్ల దూరం నుంచి భారీ గొట్టాల ద్వారా ఆ నీరు శివార్లలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు, అక్కడి నుంచి నగరమంతా పైపుల ద్వారా సరఫరా చేస్తారు. ఇంటికి చేరే ముందే స్థానికంగా చిన్న చిన్న సర్వీసు రిజర్వాయర్లలో ఈ నీటిని నిల్వ చేస్తారు. గ్రేటర్‌వ్యాప్తంగా 225 వరకు సర్వీసు రిజర్వాయర్లున్నాయి. పూర్తిగా శుద్ధి చేసి క్లోరిన్ కలిసిన నీళ్లు ఈ ట్యాంకుల్లో నిల్వ ఉంటాయి. ఈ సర్వీసు రిజర్వాయర్లు శుభ్రతకు నోచుకోవడం లేదు. ఏళ్ల తరబడి ఆ ట్యాంకుల్లో నీరు నిల్వ ఉంటోంది. జీడిమెట్ల, తార్నాక, మౌలాలి, గాంధీనగర్, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఉంది. వీటి చుట్టూ చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగాయి. క్లీనింగ్ జరగక ట్యాంకుల్లో పెద్ద ఎత్తున ఆల్గే చేరుతోంది. నిబంధనల ప్రకారం ప్రతి 6 నెలలకు ఒకసారి ట్యాంకులు శుభ్రం చేయాల్సి ఉండగా ఏడాదికి ఒకసారి కూడా అటువైపు చూడటం లేదు. పాత రిజర్వాయర్లు కావడంతో నీటి వృథా భారీగా జరుగుతోంది. ప్రయోగాత్మకంగా కొన్ని చోట్ల ఫ్లోమీటర్లను అమర్చినప్పటికీ తర్వాత ముందడుగు పడలేదు.

కార్యాచరణ చేస్తున్నాం

రిజర్వాయర్ల క్లీనింగ్‌పై దృష్టి సారించాం. నీటి సరఫరాలో ఇబ్బందికాకుండా ప్రాంతాల వారీగా షెడ్యూల్ తీసుకుని శుభ్రత కార్యాచరణకు రూపకల్పన చేస్తున్నాం. అంతకు ముందు సేఫ్టీ జాలీలు లేకపోతే వెంటనే ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించాం. ప్రస్తుతం మురుగు సమస్యకు 90 రోజుల కార్యాచరణ నడుస్తోంది.

- కె.అశోక్‌రెడ్డి, జలమండలి ఎండీ

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్


ఎస్.సైదులు

ఈనాడు- హైదరాబాద్, ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: హత్యకేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులుపై సస్పెన్షన్ వేటు పడింది. రాచకొండ సీపీ సుధీర్‌బాబు శనివారం ఆదేశాలిచ్చారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మహేశ్ హత్య దర్యాప్తు వ్యవహారంలోనే సస్పెన్షన్ విధించినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఘట్‌కేసర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు, స్థిరాస్తి వ్యాపారి గడ్డం మహేశ్(50)కు స్థానిక మున్సిపల్ ఉద్యోగి అనిగాళ్ల శ్రీనివాస్, కడపోల్ల ప్రవీణ్‌తో వివాదం నడుస్తోంది. కక్ష పెంచుకున్న ప్రవీణ్, శ్రీనివాస్.. స్థిరాస్తి వ్యాపారులు పోకల రాజు, కడపోల్ల శ్రీరాములుతో కలిసి కర్రలతో కొట్టి చంపి పూడ్చిపెట్టారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు క్రమంలో నిందితులకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధి ఒకర్ని తప్పించినట్లు తెలిసింది. దీనిపై క్షేత్రస్థాయి నివేదిక తెప్పించుకున్న కమిషనర్.. సీఐని సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. సైదులుపై 2022 లోనూ బదిలీ వేటు పడింది. అనుమతిలేకుండా నిర్వహిస్తున్న పబ్బు విషయంలో రాంగోల్‌పేట ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న సైదుల్ని బదిలీ చేసి కమిషనర్ కార్యాలయానికి అటాచ్ చేశారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్లు

ఈనాడు- హైదరాబాద్: సైబరాబాద్ పోలీసుల ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల్లో ముగ్గురు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల డ్రైవర్లు పట్టుబడ్డారు. ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై ఫిర్యాదుల నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు సోమవారం నుంచి ప్రత్యేకంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సోమవారం నుంచి శనివారం వరకూ ముగ్గురు పట్టుబడ్డట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ ఓ ప్రకటనలో తెలిపారు. ముగ్గుర్నీ న్యాయస్థానంలో హాజరుపరుస్తామని వివరించారు. ట్రావెల్ ఏజెన్సీలు కచ్చితంగా డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

యూట్యూబర్ హర్షసాయిపై లుకౌట్ నోటీసు జారీ!

నార్సింగి: యూట్యూబర్ హర్షసాయిపై నార్సింగి పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. తనపై అత్యాచారం చేయడమే కాకుండా సినిమా కోసం రూ.2కోట్లు తీసుకుని మోసం చేశాడని ఆరోపిస్తూ ఓ యువతి మూడు వారాల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్షసాయి ఇప్పటి వరకు పోలీసుల ఎదుట హాజరు కాకపోగా ఆయన చిరునామాల్లో అందుబాటులో లేకుండా పోయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు అతడి ఆచూకీ తెలుసుకునేందుకు లుకవుట్ నోటీసు జారీ చేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. కాగా నిందితుడు దేశం విడిచి వెళ్లాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

విభాగిని ఎక్కి.. వాహనాలు దాటి


పెరిగిన ట్రాఫిక్ రద్దీతో రోడ్డు దాటడం గగనంగా మారింది. కోఠి బస్టాండు వద్ద నిలిచిన ట్రాఫిక్‌లో అటువైపు వెళ్లేందుకు పాదచారుల కష్టాలివి.

ఉద్దేశం బాగున్నా.. అధ్వానంగా



సుందరీకరణలో భాగంగా అధికారులు పలు కూడళ్లు, పైవంతెనలకు ఆకట్టుకునే చిత్రాలు, మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు. హైటెక్‌సిటీ కూడలి వద్ద మొక్కలు ఏర్పాటు చేసే హ్యాంగర్లకు కొందరు చిరువ్యాపారులు బట్టలు, బెలూన్లు వేలాడదీశారిలా..

మహిళలను కోటీశ్వరులను చేస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు



ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు. చిత్రంలో రంజిత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు

శంషాబాద్, న్యూస్‌టుడే: మహిళలకు ఉపాధి రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించి కోటీశ్వరులను చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని రాష్ట్ర ఐటీ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. శంషాబాద్‌లో రూ.5.75 కోట్లతో నిర్మించిన పురపాలక సంఘం కార్యాలయ భవనాన్ని శనివారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొలన్ సుష్మారెడ్డి నాలుగున్నర ఏళ్లలో చేపట్టిన శంషాబాద్ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మంత్రి మాట్లాడుతూ.. భారాస ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో మహిళల కోసం ఏ ఒక్క కార్యక్రమం చేయలేదన్నారు. మహిళలందర్నీ కోటీశ్వరులను చేయడంలో భాగంగా వచ్చే నాలుగేళ్లలో రూ.20 వేల కోట్ల బ్యాంకు రుణాలను అందించి రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మంది మహిళలకు చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బహదూర్‌గూడ, ఘాన్సిమియాగూడ, కొత్వాల్‌గూడ భూసమస్యలను కలెక్టర్‌తో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ. . జీవో 111 పరిధిలోని 84 గ్రామాలను స్థిరమైన అభివృద్ధి జోన్‌గా ఏర్పాటు చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను వాడుకోవడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కలెక్టర్ శశాంక, ఆర్డీవో కె.వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీ జి.రంజిత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.సుమన్‌రావు పాల్గొన్నారు.

ఉమ్మడి రంగారెడ్డిలో పలువురు జడ్జీల బదిలీ

రంగారెడ్డి జిల్లా కోర్టులు, న్యూస్‌టుడే: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలువురు జూనియర్ సివిల్ జడ్జి (మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు)లకు ఉన్నత న్యాయస్థానం సీనియర్ సివిల్ జడ్జిలుగా పదోన్నతి కల్పించి బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.ఉషాక్రాంతి హనుమకొండ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.ఉషశ్రీ భువనగిరి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు. చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జి పీబీ కిరణ్‌కుమార్ హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా, షాద్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్‌సింగ్ గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జిగా వెళ్లారు. హయత్‌నగర్ 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సాంకేత్‌మిత్ర సికింద్రాబాద్ 22వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌గా బదిలీ అయ్యారు. మేడ్చల్ జిల్లా ప్రిన్సిపల్ జూ.సివిల్ జడ్జి టి.మురళీమోహన్.. కుషాయిగూడ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టుకు, మేడ్చల్‌జిల్లా 3వ జూ.సివిల్ జడ్జి రుబినా ఫాతిమా మెదక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జిగా, మేడ్చల్‌జిల్లా 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.దేవిమానస.. సికింద్రాబాద్11వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌గా బదిలీ అయ్యారు. మేడ్చల్ జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా నియమితులయ్యారు.

ముదిరాజ్ వధూవరుల రిజిస్ట్రేషన్ నేడు



సోమాజిగూడ, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన ఈనాడు పెళ్లిపందిరి ఆధ్వర్యంలో ముదిరాజ్ సామాజిక వర్గ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. సోమాజిగూడలోని ఈనాడు కార్యాలయంలో ప్రారంభించిన కార్యక్రమం ఈ నెల 6న ఆదివారం కూడా కొనసాగుతుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, వారి కుటుంబ సభ్యులు ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పాల్గొని ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 91543 40820, 91549 92572 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారానూ చేసుకోవచ్చని, అలాంటి వారు వధూవరుల ఫోటోలు, బయోడేటా పైన సూచించిన నంబర్లకు వాట్సప్‌లో పంపాలని తెలిపారు.

ప్రభుత్వ స్థలం క్రమబద్ధీకరణపై సమగ్ర నివేదికకు కలెక్టర్ ఆదేశాలు

ఈనాడు కథనానికి స్పందన

రాయదుర్గం, న్యూస్‌టుడే: ఖాజా గూడా సర్వే నంబర్ 40లో రూ.60 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని అధికారులు క్రమబద్ధీకరించడంపై జిల్లా కలెక్టర్ కె.శశాంక తీవ్రంగా పరిగణించారు. 'ఈనాడు'లో శనివారం ఈ అక్రమ క్రమబద్ధీకరణపై 'కాచు కూర్చున్నారు.. క్రమబద్ధీకరించుకున్నారు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన కలెక్టర్ ఈ అంశంపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. దీంతో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు నివేదికను అందజేశారు. క్రమబద్ధీకరణను నిలిపివేసే అవకాశాలున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. సర్కారు స్థలాన్ని హడావుడిగా అప్పగించిన వారిపైనా చర్యలకు ఉపక్రమించే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు.

చికెన్ ధరలు			
ఫాంరేటు	114-00	డ్రెస్డ్	197-00
రిటైల్	136-00	స్కిన్‌లెస్	224-00

ఉప ముఖ్యమంత్రి ఇంట్లో చోరీకి పాల్పడింది నలుగురు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యక్తిగత నివాసంలో చోరీ వ్యవహారంలో ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. బంజారాహిల్స్ రోడ్ నంబరు 14లోని బీఎన్ రెడ్డి కాలనీలో ప్లాట్ నంబరు 40లో భట్టి విక్రమార్క వ్యక్తిగత నివాసం ఉంది. అక్కడ కాపలదారుగా ఉన్న రోషన్ మండల్ అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి అల్మారాలో ఉన్న రూ.80 వేల నగదు, వెండి సామగ్రి చోరీ చేసుకెళ్లారు. ఈ విషయాన్ని గుర్తించి గత నెల 26న డిప్యూటీసీఎం వ్యక్తిగత సహాయకుడు భాస్కరశర్మ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు క్రమంలోనే పశ్చిమబెంగాల్‌కు చెందిన పోలీసులు రోషన్ మండల్‌తోపాటు అతడి స్నేహితుడైన ఉదయ్ కుమార్‌ను ఖరగ్‌పూర్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం అందించారు. వారి వద్ద నుంచి రూ.1.50 లక్షల నగదు, బంగారు బిస్కెట్, కొంత విదేశీ కరెన్సీ, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా బంజారాహిల్స్ ఠాణా నుంచి వెళ్లిన ప్రత్యేక బృందం నిందితులను పీటీ వారెంట్‌పై తీసుకొచ్చారు. వారిని విచారించిన క్రమంలో చోరీ చేసిన రోజు రోషన్ మండల్, ఉదయ్‌కుమార్‌తోపాటు మరో ఇద్దరు ఉన్నట్లు గుర్తించారు. సదరు ఇద్దరు తప్పించుకున్నారు. కాగా వీరు నలుగురు బిహార్ రాష్ట్రంలోని మధుబనికి చెందిన వారని, వీరంతా బంజారాహిల్స్‌లోని ఎన్బీటీనగర్‌లో తరచూ కలుసుకొనేవారని గుర్తించారు. నిందితులకు రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. వారిని వారంపాటు కస్టడీ కోరుతూ ఇప్పటికే బంజారాహిల్స్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు మేలు: సీతక్క


మాట్లాడుతున్న మంత్రి సీతక్క. చిత్రంలో మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే : అధికారంలో ఉండగా ఏనాడూ రైతన్నలకు మేలు చేయని వారు ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవీ ప్రమాణస్వీకారోత్సవానికి ఆమె హాజరయ్యారు. సీతక్క మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో ఒక్క గింజ ధాన్యానికి బోనస్ ఇవ్వాలనే ఆలోచన చేయని భారాస, ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ చేయలేకపోయి అసమర్థ పాలన సాగించి ఇప్పుడు రైతుల కోసం ధర్నాలంటూ డ్రామాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గత భారాస పాలనపై ధ్వజమెత్తారు.

కొలువుదీరిన పాలకవర్గం

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్‌గా సీహెచ్ భాస్కర్‌చారి, సభ్యులుగా అంజయ్య, లక్ష్మి, రఘుపతిరెడ్డి, నర్సింహ, మచ్చేందర్‌రెడ్డి, గణేష్, జైపాల్‌రెడ్డి, నవరాజ్, మధుసూదన్‌రావు, గోవర్ధన్‌రెడ్డి, ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మల్‌రెడ్డి అనురాధారెడ్డి తదితరులతో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు.

'మూసీ ప్రక్షాళన కాంగ్రెస్‌తోనే సాధ్యం'

నాగోలు, న్యూస్‌టుడే: మూసీ ప్రక్షాళన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోలులో శనివారం మూసీ పరివాహక ప్రాంత రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ ప్రక్షాళన ఎన్నో ఏళ్ల కల అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఆ కలను సాకారం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. కేవలం ప్రక్షాళనతో సరిపెట్టకుండా గోదావరి జలాలను మూసీలో పారించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ప్రజలను దుర్వాసన నుంచి రక్షించేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టును సమర్థించాల్సి ఉండగా, ప్రతిపక్షాలు పేదలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎగదోసేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. సీఎం ఆదేశానుసారం నిర్వాసితులందరికీ న్యాయం చేశాకే..ఇళ్లు తొలగిస్తామన్నారు. స్వచ్ఛమైన నీటిని మూసీలో పారేలా చేసి రైతులకు పంట దిగుబడి పెంచేలా చూస్తామన్నారు. ఎంపీలు మల్లు రవి, సురేశ్ షెట్కార్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సామ్యేల్, బత్తుల లక్ష్మారెడ్డి, మధుయాష్కీగౌడ్ పాల్గొన్నారు.

రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన సినీ ప్రముఖులు



రాజేంద్రప్రసాద్‌ను ఓదారుస్తున్న చిరంజీవి, అల్లు అర్జున్


రాజేంద్రప్రసాద్‌తో మాట్లాడుతున్న వెంకటేశ్

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: సినీనటుడు గద్దె బాబు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి(38) గుండెపోటుతో శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందారు. కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లోని ఇందూ విల్లాస్‌లో ఉంటున్న తండ్రి రాజేంద్రప్రసాద్ ఇంటికి మృతదేహాన్ని తరలించారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సినీ, రాజకీయ ప్రముఖులు గాయత్రి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. రాజేంద్రప్రసాద్, భర్త రాజ్‌కుమార్, కుమార్తె సాయితేజస్వినిని పరామర్శించారు.

మెట్రోలో భాజపా సభ్యత్వ నమోదు



భాజపా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో శనివారం మెట్రో రైలులో ప్రయాణిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు. ప్రయాణికుల నుంచి చక్కటి స్పందన లభించిందని ఆయన తెలిపారు. తొమ్మిది బృందాలుగా మెట్రోలో ప్రయాణించి జంటనగరాల్లోని అన్ని స్టేషన్లలో సభ్యత్వ నమోదు నిర్వహించినట్లు వెల్లడించారు. మోర్చా రాష్ట్ర కార్యదర్శి కె.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, గన్‌ఫౌండ్రీ

EENADU Classifieds

AUTO

అన్నిరకాల ఆటోమొబైల్ డీజిల్ ఇంజన్ ఆయిల్-వాటర్ సపరేటర్ ఫిల్టర్స్ మెషినరీ & లీక్ టెస్టింగ్ పెర్ఫార్మెన్స్ టెస్టింగ్ ఎక్విప్‌మెంట్ మంచి కండిషన్‌లో గలవి అమ్మకానికి కలవు. 94401 73597.

కార్ అమ్మాలనుకుంటున్నారా ? మేము అన్ని రకముల కార్లు కొంటాము. మీ ఇంటికి వచ్చి మీ కారుని సరైన ధరకు కొని స్పాట్ క్యాష్ ఇస్తాము. Ph: 9908000076

VEHICLES FOR SALE

Breeza 2018 Model, Final Price 5.8L and Fortuner 2010 Model, 8L, Good Condition, Vehicle for Sale. Contact: 8106134657.

2015 and 2016 Model 50 Seater Express hire Buses 12 No's For Sale. Ph: 9347778818.

TS07 FM9746, 2016 మోడల్ మహీంద్రా బొలెరో డీజిల్ వాహనం అమ్మకమునకు కలదు. ఆసక్తి కలవారు సంప్రదించగలరు. ✆ +91 8466997031. మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గండిపేట, Hyd.

న్యూ ఎలక్ట్రిక్ Ape Piaggio వెహికల్ ట్రాలీ 3 వీలర్ అమ్మకానికి కలదు. మోడల్ 11/2023, రిజిస్ట్రేషన్ తేది: 20/04/2024 Not Used. ✆: 8328102351.

అమ్మకమునకు కలదు
TS07 FE 3742
2016 మోడల్ మహీంద్రా బొలేర డీజల్ వాహనం.
అమ్మకమునకు కలదు
ఆసక్తికలవారు క్రింద తెలిపిన నంబరుకు
సంప్రదించగలరు:
+91 9908529850
చైతన్యభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
గండిపేట, హైదరాబాద్- 500075

VEHICLES WANTED

Required Bolero Camper, Mahindra Verito, Dezire, Ertiga (Rangareddy, Mekaguda) Telangana Location. Call: 9821493003.

BUSINESS SERVICES

1) Mech. Engineers or Fabricators to Make 1 Mini Crane-JCB of 500 Kgs Capacity for A Nut-Bolt Industry 2) Elec. Muffle Furnace. Cont: K.S.Rao. VJA. ✆ 92464 11595.

అద్భుతమైన అవకాశం. మీ ఇంటి వద్దే, మీ కాలనీలోనే తేనె వ్యాపారం ప్రారంభించండి. మేం సంపూర్ణంగా సహకరిస్తాం. ✆ 90592 90938.

ప్రముఖ సూపర్ మార్కెట్‌కు గ్రోసరీ సప్లయర్స్ (కందిపప్పు, మినపప్పు, పల్లీలు, చిల్లీ పౌడర్, పసుపు, ఆయిల్, రైస్, ఫ్యాన్సీ వస్తువులు) కావలెను. సంప్ర: 9963310222.

WANTED DEALERS/AGENTS

Dealership Opportunity with Tata Pravesh. Unlock potential with endless Opportunities for Success and Growth. Call: 9848103012, 9059048480.

Wanted Sales Exectuives & Distributors for Pruthvi Goli Soda Factory, B-16/1, Industrial Estate Moula-Ali, Hyderabad - 500040. Ph: 9347065757.

BUSINESS OFFER

I need Genuine Investors for my well running Dairy Farm. Good Profit will be the Paying Monthly for 24 Month. 9866549820.

Invest in Group of Companies & Earn High Returns with Daily Payments. An ISO Certified, 9 Yrs old Govt. Reg. Co., ✆ 6309345838.

Investment 26 Lakhs & above For Our Ongoing Project. Assured Returns in Short Term With Security. Ph: 8919508229

Investment Opportunity in new Start-up E-Commerce Co Excellent Long Term Returns. Details Call: 9059593782.

Wanted MLM Leaders, Distributors for Wel-Tech ® Clothes Drying Ceiling Hanger. Patented. www.rkproducts.co.in Ph: 7702959477, 9849859477

Good opportunity monthly income invites good investors for group of real estate business. Ph: 9281443459

Data Editing Software Projects are Available for Outsourcing to Companies with Min. 5 Computers. Ph: 9652438681

Franchise Store @ Sec-bad & Cloud Kitchen Opportunities in & around up Market Areas Avl. with Marketing Support, Low Investment, High Returns, Seriously Call/ W/App. 8889000989.

Investors Invited For AI/ML- Backed Drone Surveillance (UAV) Project. Ph: +919100884189

Hyderabad based successful Food & Beverages chain looking for Investors for expansion purpose. Ph: 9063273099

Seeking Investors for Stock Market, Garment and Hardware Sectors with Guaranteed Returns and high Profits. Offering Stock Market Training. Looking for Experienced Marketing Agents in garment and Hardware Industries. ✆ 63030 80858.

A reputed detergent company wanted sales force (for hotels and hospitals) and town wise distributors. Contact 7729991155.

మహిళలకు సువర్ణ అవకాశం. మీకు తెలిసిన వంట నైపుణ్యంతో ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచితసెమినార్ లో పాల్గొనేందుకై. Ph:6309527444

పెట్టుబడి దారులకు ఆహ్వానం మీరు ఎలాంటి బిజినెస్ & రిస్క్ చేయక్కరలేదు. మా యొక్క వెజ్ & నాన్ వెజ్ పచ్చళ్ళ వ్యాపారంలో పెట్టుబడి పెట్టండి ప్రతిరోజు ఆదాయం పొందండి. 8143909459.

గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, కొండాపూర్, అమీర్‌పేట, S.R. నగర్ లలో మంచి రన్నింగ్ లో గల P.G. హాస్టల్స్ బిల్డింగ్స్ అమ్మదలచిన వారు. Ph: 9037774333

50 లక్షలు పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్స్ ఫైనాన్షియర్స్ కావలెను. ల్యాండ్/ ప్లాట్స్‌ను సెక్యూరిటీగా పెట్టుకొని అప్పు ఇచ్చువారు కావలెను. 12 నెలలు టైం. ✆ 7995881007.

సూపర్ మార్కెట్‌కు ఫుడ్ ఐటమ్స్ సప్లై చేసేవారు కావలెను. ఆయిల్, రైస్, మిర్చి పౌడర్, పప్పులు, చక్కెర, చింతపండు, పసుపు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ సప్లై చేసే ఏజెన్సీ/ మిల్లర్స్. డైరెక్ట్ సంప్ర: 9959869256.

FOR SALE

Jewellery Shop for Sale in Kukatpally near Narayana Jr. College. Contact: Vistaraa Jewellers ✆ 9923855666

India's Leading Dry Cleaning and Laundry Service Brand 'Tumbledry' Shankarpally, Hyd. Franchise for Sale. ✆ 7093001260, 9849518888, 9701641555.

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

Running High- End, Skin & Hair Clinic @Kondapur. Fully furnished with Machines, 1700sft Sale. 40L. Neg. Ph: 8885688856.

Industry for Sale. Running Kitchenware Utensils Manufacturing Industry with orders for Sale. Contact ✆ 9381351256.

మా రెస్టారెంట్‌లో ఉన్న కిచెన్ సామాన్లు ఫర్నిచర్ బెస్ట్ రేట్‌కి అమ్మబడును. కావలసినవారు సంప్ర: 9133140848.

SAREES

మా వద్ద పాల్స్, పెట్టికోట్స్ అతి తక్కువ ధరకు హోల్‌సేల్‌గా అమ్మబడును. లేడీ టైలర్స్ కావలెను. S.R నగర్ వారికి ప్రాధాన్యత. 6303473113.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications @gmail.com

WEBSITES

Website@499 Digital marketing, Bulk sms & MobileApps @ low price VV Technology (Training & Development) Ph: 8142281001.

BUILDING CONSTRUCTION

Permission Planing Construction of Your House Starting @ 1800/- P. Sft. As per Vasthu. Min. Construction Area. 3000 Sft. ✆ 9390032209.

Poojitha Constructions 31yrs Exp. We Construct Buildings, Flats Good Quality Material & Vasthu. Ph: 9989422229.

100% వాస్తు, క్వాలిటీ మెటీరియల్స్‌తో, తక్కువ Sft రేట్లలో, ఇంజనీర్ల పర్యవేక్షణలో, తక్కువ సమయంలో ఇల్లు కట్టివ్వబడును. Ph:8333030667

రత్న బిల్డర్స్: కన్‌స్ట్రక్షన్‌లో 28 సం||లు అనుభవంగల ఇంజినీర్‌గా మంచి క్వాలిటీ మెటీరియల్స్‌తో మీ సొంత స్థలంలో వాస్తు ప్రకారంగా కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్. 97050 27207.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

SALE OF TDR
Builders and Building Constructing Owners, Gain Extra Construction Floor or Floors Permission, Just by Purchasing the TDR Bonds.
9502748447
8074527439

WATER PROOFING

Hi-Tech Water Proofing, All Leakage Works, Tanks, Bath Rooms, Slabs, Side Walls, Crock Filling, Pressure Grt. 10Y Gty. 7095112131.

ప్రభ వాటర్ ప్రూఫింగ్, సైడ్ వాల్స్, బాత్రూమ్స్, టెర్రస్, క్రాక్ ఫిల్లింగ్, ట్యాంక్ లీకేజీ (పగలగొట్టకుండా) ప్రెషర్ గ్రౌటింగ్‌తో బ్రాండెడ్ కెమికల్స్‌తో 10 సం||ల గ్యారెంటీతో అరికట్టబడును. 32 సం||ల అనుభవం. ✆ 9705496796.

రాజ్‌కమల్ వాటర్ ప్రూఫింగ్: సైడ్ వాల్స్, బాత్రూమ్స్, టెర్రస్, క్రాక్ ఫిల్లింగ్, ట్యాంక్ లీకేజీ (పగలగొట్టకుండా) ప్రెషర్ గ్రౌటింగ్‌తో బ్రాండెడ్ కెమికల్స్ 10 సం॥ గ్యారెంటీతో మేషన్, ప్లంబింగ్ & టైల్స్ వర్క్ 40 సం॥ అనుభవం. ✆ 8121107040.

EDUCATION

HMDA పరిధిలో స్టేట్ సిలబస్‌తో రన్నింగ్‌లో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ లీజుకు కావలెను. కాల్: 7569051656, 9346725756.

ACCOUNTS

Learn GST, TDS, TCS, ESI, EPF Online returns in 8 Sundays from OCT 27th in online classes. Ph: 9292959527

FINANCIAL SERVICES

We Arrange Private Finance & Bank Finance against flats, Villas HMDA Plots Commercial Spaces with CIBIL & with out CIBIL. Contact: 9866568999

CHITS

చిట్ ఫండ్ కంపెనీలో 25 లక్షలు, 50 లక్షలు చిట్స్ కలవు. ప్రాపర్టీ సెక్యూరిటీ లేకుండా చిట్ ఇవ్వబడును. Ph: 8019900849

మీ ఆర్థిక అవసరాలకు సరైన ఎంపిక. కపిల్, శ్రీరామ్, CVR చిట్స్‌లో 3 లక్షలు నుండి 1Cr, వేకెంట్, కొత్త చిట్స్ ఇప్పించబడును. రంగారావు: 9848071419

INSURANCE

SBI Life: Guaranteed Income (Pension) Upto 100Yrs & 1Cr. Financial Protection for Ur Wife, Kids & Health Policy. Ph: 9398143903

FINANCIAL PLANNER

All Types of Collateral loans available aganist(Lands, Vehicles & Gold) with reasonable interest. Ph: 9100096686/83

FOOD

BAKERIES & FAST FOOD

Fully furnished bakery with 25 seating capacity, advanced equipment, juice, Chinese, chat, and shawarma stalls, ready to occupy at Sithaphalmandi X Roads. Ph: 9618686677, 9618988266

HOTELS

కొత్తగా ప్రారంభించబోయే రెస్టారెంట్స్‌కి & రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్స్‌కి పూర్తి స్టాఫ్ ఇవ్వబడును. Smart సొల్యూషన్స్, హైదరాబాద్. ✆ 9391032872.

HEALTH & CARE

త్రాగుడు మానిపించండి. త్రాగేవారికి తెలియకుండానే 3 రోజులలో ఫలితం కనిపిస్తుంది. నో సైడ్ ఎఫెక్ట్స్. పూర్తి గ్యారెంటీ. 76618 58972.

HOME NEEDS

PEST CONTROL

Om Pest Control: Termites Cockroaches Cupboards Doors New Houses 5 Yrs Guaranty Treatment: 9550446581, 9666566081

INDUSTRY

Melamine Powder & Crockery Plant Aluminum Pesticide Bottle & Capacitor Can Plant for Sale. Sales across Five States. Ph: 9032123315, 9391032091.

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషిన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషిన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

INDUSTRIAL SHED

Shed/ Ware House Rental- Ideal for Steel Distributors or Hardware Storage or Tiles & Sanitary. 20,000 Sq.Feet, 2 Acres Land, 9 Feet Compound Wall, Highway Facing, near to ORR, Aliyabad, Shameerpet. Contact: 8688316420.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Bhupathiraju Chakravarthi, S/o. B.V.Krishnam Raju, R/o. 301, Aditya Mist, Green Hamlet, Kondapur, Hyd. Changed my name from Bhupathiraju Venkata Lakshmi Satya Surya Srinivasa Chakravarthi to Bhupathiraju Chakravarthi for all purpose.

PERSONAL INTEREST COURSES

MUSICAL INSTRUMENTS

Nadha Academy: Musical Classes, Vocal, Violin, Flute, Piano, Mrudangam, Tabla, Pad, Narayanaguda. Ph: 9490170189, 8790552299

PEOPLE CARE

OLD AGE HOME

సుజాత హోంకేర్ వృద్ధులను, పేషంట్స్‌ను, పిల్లలను చూసుకోవడానికి & వంటలో అనుభవం ఉన్న పనివారిని పంపగలము. @ నాగోల్. Ph: 7396140533, 7093617044

వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘ కాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & ECIL- కీసర రోడ్, చీర్యాల్ X రోడ్. భోజన వసతితో. Ph: 7981467036, 9391039990, 8074327715.

సాయి సురక్ష వృద్ధాశ్రమం: 24 గంటలు వృద్ధులు మరియు రోగులకు సేవలు అందించబడును. మేడిపల్లి, ఉప్పల్. Ph: 9705163322, 9705563322

ప్రాణహిత ఎల్డర్లీ కేర్ (ఓల్డేజ్ హోం) వృద్ధులకు, మంచాన పడ్డవారికి 24 గం|| వైద్య సౌకర్యం, అన్ని వసతులతో మన్సూరాబాద్, సహారా రోడ్. ✆ 9030906266, 7702399108.

ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

Shed For Lease - 15000 Sft @ Gowlidoddi, Gachibowli Warehouse/ Service Center Contact: 9765134567/ 8179007077

Prime Fully Furnished Commercial Office Space approx 1.5 Lacs Sq.Ft. for Sub Lease. Ideal for Telecom, Hardware R&D, Training and Related Facilities @ Campus location near Shamshabad, Hardware Park, Hyderabad. Key Features like State- of- the- Art Amenities, 24/7 Power backup, Well- Equipped Meeting Rooms and Work Stations, Cafeteria, Security and Parking facilities Etc. are in place. WhatsApp No: 9506424744.

Commercial Space Rent, beside Nexa Showroom Bowenpally- Balanagar Road, RAMP Facility Avbl, G+1, 5000 Sft (Parking Avabl). Ph: 9000556688.

Shops And Godown For Rent At Hitension Wire Road, Sainikpuri. Shop-250 Sft, Each Godown-1000 Sft. Ph: 7901691311

Commercial Space 1300 Sft, 2nd Floor, Opp: Muthoot Finance, NGO's Colony, Min. Road, Vanasthalipuram. ✆ 8497972190.

Comm Space (2 Rooms, Each 280 and 370 Sft, E/F) avail in 1st Floor at Block No.4, B.N.Reddy Nagar, Cherlapally, Kapra ✆ 8099065704.

Secunderabad New Bhoiguda, Main Road 2nd bit Corner Commercial Space for Offices, Godowns or any Commercial. ✆ 9246260657.

Offices & Stores only near BHEL, Kakatiya Nagar Road No.4, ICICI Bank back 4000 Sft, 2nd, 3rd Floor, Lift. 9848232133, 9000691234.

Near Nagole Metro @ Bandlaguda, (2) Shutters each 200 Sft for Shops/ Godown/ Office for Rent @ Rs. 12000 P.M, Spaciour Parking. Ph: 9440189854.

LB Nagar, Sahebnagar, Gayatri Nagar, Vanasthalipuram: Furnished bldg. for old Age Home/ Hostel. 2 BHKs-5, 1BHKs-2. Lift ✆ 98668 70671.

ఇండియన్ ఆయిల్ పెట్రోల్ దగ్గర శంషాబాద్ మెయిన్ రోడ్డు నాగారంలో 9000 చదరపు అడుగుల G+2 అంతస్తుల Building లీజుకు అందుబాటులో ఉంది 7416405772 సంప్రదించండి.

KNR తెలంగాణ చౌక్, గ్రీన్‌స్క్వేర్ ప్లాజా 3వ ఫ్లోర్‌లో 5000 Sft. 2 BHK ఫ్లాట్స్ 4, కార్పొరేట్/ IT ఆఫీసులకు, గెస్ట్ ఫ్లాట్స్‌కు, స్టడీ హాల్స్‌కు, హాస్టల్స్‌కు అద్దెకివ్వబడును. సెల్: 90595 22272.

చిక్కడపల్లిలో కమర్షియల్ స్పేస్ ఆఫీస్ కొరకు అద్దెకు ఇవ్వబడును. 1st ఫ్లోర్, 2nd ఫ్లోర్, 3rd ఫ్లోర్ పెంట్ హౌస్. మెట్రో పిల్లర్-1124. ఫోన్. 9346932991

WANTED

Wanted Land & Building for Lease/ Rent for School in and around Ameerpet. 12,000 Sq.Ft to 20,000 Sq.Ft. Ph/ WhatsApp: 9100774129.

JOBS

Wanted Female Assistant Managers & Tele Sales Executives for Swargaseema Real Estate company @ Gachibowli. Age: 18-25 yrs, Good Looking, Qual. 12th- Degree. Ph: 7731986846

Wanted Site Supervisors 1- 2Yrs- Exp. Salary: 15K- 20K, @ Balaji Prefab P. Ltd, Mahadevapuram, Gajularamaram. Ph: 9949328855

Wanted Facilities Manager for a gated community villas @ Gachibowli area. Candidates having with minimum two years of service as fecilities manager only send their resume to this mail ID: kp.kvl@12345@gmail.com

Wanted Front Office Executives, Three Languages must. Basic System knowledge, Vidyanagar. Details Call: 9100048991.

Noma Kalyana Vedika, Mallapur: Wanted Customers Relation Manager with 5 Years min Experience. ✆ 91771 09666 / 86398 42045.

Marketing Managers, Telecallers Male/ Female Age: 20 to 60 Yrs. Qualification 10+ English/ Telugu Speaking must. House Wife/ Retired Govt. Employees/ Freshers. Salary: 20K to 25K ✆ 7780705482, 9700770489.

EENADU eClassifieds

JOBS

Wanted Office Executive with any Degree, More than 2yrs, Experience with Communication Skills & MS Office, Languages English, Hindi & Telugu. Sec-bad. Ph: 9515591033/ 9618774044. Mail: arugondainfratech@gmail.com

Wanted Exp. Receptionist (F) Supervisor & Accountant for a Gtd Commty Apt Bldg @ Bachupally, Nizampet Rd. ✆ 9154829359.

Wanted Managers for Multi crore Corporate company Pref: Retd/ VRS & House wife. Package decided as per Norms ✆ 7981492738.

Required Experienced Telecallers Female for Jagruthi Finance @ Trimulgherry, Hyd. Ph: 8686788819, 9849449911.

Require Exp. Store Manager/ Cashier for Retail Showroom (Baby Store) at Karmanghat/ L.B. Nagar ✆ 6305780047, 8978028062.

Mylabs looking Marketing Executives, Telecallers & Collection Executives in Boduppal. Exp. must. Sal+ Petrol+ Inc. Age: below 40 Yrs. ✆ 8106112401.

Female SAP professional required in Trimulgherry. Take Home Monthly Salary 30,000/-. Call: 7045250282 / hr@ato.co.in

Sri Padmalaya Auto Finance., Wanted 2 Wheeler Collection Manager, Data Operators, Telecallers, Hyd. ✆ 9866675669, 9494954566.

Walkin Interview for Electrician and Plumber in Kukatpalli. Contact: 7989896938, 9542341512

Wanted Female for Data entry (B.Tech/MBA) & female Accountant, Exp: 3yrs. Ph. No: 9502574565, 8919939115

Lead India Mission 2047. Req. 1)Office Executives-2 & Admin cum Accountant 3) Social media Trainers. @ Shamshabad, Majid banda- Kondapur. Ph: 9247301264. Mail: acharya.leadindia2047@gmail.com

Lakshmi Builders & Co. Location: Gemini Colony, Ramnagar, Hyd. Wanted Role 1: Female Office Clerk. Role 2: Watchman. Call: 7774006685, 9966999252.

Vijetha College, Clock Tower near Secunderabad Railway Station Wanted Lady Telecaller, Lady Clerk. Cont: 9848407157.

Wanted Courier Pick-up Boys for International Couriers in S.R.Nagar, Hyderabad. Contact Ph.: 9291901305.

Walk-in. Required Staff for a leading Multi Crore Corporate Company Hyd. Region. 1.Chief Organisors: 4 Posts, Retd./ VRS Officers, State, Central/ Public Sector. Income: 70K/ P.M. (Nego.), 2.Jr. Manager: (Admn.)- 12 Posts, Female only. 35+, Educated Housewives Eligible. Income: 50,000/- P.M. Note: Training will be given after appointment. Interview @ Co-HR Dept. Con.: Gowri Nemani. 9154574627, 9848197936.

Wanted Office Executives Age below 35 Yrs Bike is a must. Sal. 25 to 30K + Fuel. Ph: 9848172914.

Wanted Exp.Telecallers (F), Marketing Executives & Helpers in Postik Water Purifier, Sagar Ring Road, L.B. Nagar. Ph: 9290092945

Wanted Office Asst. Good in Comp. for Fin. Services at B.Hills, Degree. Good Sal. ✆ 8977033673, mumsr2003@yahoo.com

Urgent Requirement Marketing Executives/ Business Development Managers for our Electrical Control Panel Manufacturing Company. MBA Marketing/ Diploma Ele. B.Tech Ele. Cont: SK Engineers & Infrastructures Pvt. Ltd., Jeedimetla, Hyd. ✆ 9550876269, 9246218172.

Looking for Packing Boys & Drivers for C&F Company. Location- Ramanthapur (Uppal). Cont: 9849998192, 9167371413.

Job Openings @ Hyderabad Site Supervisor with 2-3 years experience in HVAC with Documentation knowledge Especially in the Pharma Industry Interested candidates can Send CV to Email: info@neotericengineers.com Contact Nos.: 9959394321, 7675955234, 9700373507.

HR-Admin Managers Steno c/o, Office Boys, Field Officers, Supervisors. M/F, Drivers, Coordinaters, F/ Office. Sec-bad. 040-27813011/ 9440050036/ 7569783139

Wanted Nurses B.Sc or GNM or ANM with Experience/ Fresher Billing Executive Experience in Hospital and Pharmacist for Soumya Multi Speciality Hospital, Karkhana, Sec-Bad. Contact: 9666068057.

Wanted Office boy for Construction firm @ L.B. Nagar, Nearby Preferred. Ph: 9346461266.

Data Entry Operators/ Wanted experienced Data entry operators Male/ Female minimum 12th pass, accountants with experience for a reputed FMCG company near LB Nagar Email: foodfactory800@gmail.com Ph: 8121826535, 6301361026 Whtsap: 6301361026

Wanted Site Engineer Diploma/ Degree in Civil Eng. with 2-3 Years Experience in Kuntloor, Hyd. Ph: 9440632043.

Wanted Female Telecallers Cum Data Entry Operators to Work Office at Miyapur, Hyderabad. Contact: 8367652323

కపిల్ చిట్స్ (Hyd) ప్రై. లిమిటెడ్ భవానినగర్ లీగల్ సెల్‌లో పనిచేయుటకు లీగల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సబ్ స్టాఫ్ అనుభవం కల్గినవారు కావలెను. 30 సం|| లోపు. ECIL భవానినగర్ (Hyd) ✆ 8096912421, 9505022050.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబం నందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

బోడుప్పల్ హెర్బల్ సెంటర్‌లో పని చేయుటకు మహిళా ఉద్యోగిని డిగ్రీ సిస్టమ్ టచ్ స్పీకింగ్ స్కిల్స్, గుడ్ లుక్, జీతం: 15 వేలు, 2 సం|| అగ్రిమెంట్. ఉప్పల్ ఏరియా వారికి ప్రాధాన్యత. ✆ 9032152406.

కపిల్ చిట్స్ (Hyd) ప్రై. లిమిటెడ్ లీగల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, లీగల్ అసిస్టెంట్స్, Jr. అడ్వకేట్స్ కావలెను. ✆ 8096912424, 9848636884.

పిస్తా హౌజ్: అకౌంటెంట్ & స్టోర్ మేనేజర్, మేనేజర్స్, కెప్టెన్స్, స్టీవార్డ్స్, సేల్స్‌మెన్, క్యాషియర్స్, కావలెను @ తుక్కుగూడ. Ph: 9090434394

హైవేకు 5km దూరంలో ఉన్న మా యొక్క ఫామ్‌ల్యాండ్ రిసార్ట్ వెంచర్‌ను అమ్ముటకు కమిట్‌మెంట్‌తో కూడిన మార్కెటింగ్ డైరెక్టర్లు, మార్కెటింగ్ కోసం ఆఫీస్ మేనేజర్స్, సేల్స్ మేనేజర్లు, ఏజెంట్స్ కావలెను. జీతంతో పాటుగా ఇన్సెంటివ్స్, మంచి కమీషన్. Phone: 6301405889, 8121026963.

మా కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయడానికి భార్యాభర్తలు కావలెను. వసతి కల్పించబడును. జీ: 30,000/-. ఏరియా మౌలాలి. Ph: 8978780667, 7330911313.

Senior అడ్వకేట్ దగ్గర పనిచేయుటకు టైపింగ్ వచ్చిన అనుభవం గల జూనియర్ అడ్వకేట్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. 9392386123.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు|| ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో|| Hyd. 8317512135.

సువర్ణావకాశం: మీరు VRS/ రిటైర్డ్ అయ్యి బోర్ ఫీలౌచున్నారా? మరలా మేనేజర్‌గా పనిచేస్తూ నెలకు 60,000/- ఆపైన సంపాదన కొరకు స్త్రీ/పు. @ సుమిత్ర. Ph: 8374109968.

గండిపేటలో తోట, ఇంటి పని కొరకు భార్యాభర్తలు (వయస్సు 40 లోపల) కావలెను. గది ఇవ్వబడును. Ph: 7674805132, 9704567031

మల్కాజిగిరిలో గల సాయిశ్రీ ఉడిపి న్యూ రెస్టారెంట్‌కు అన్ని వంటలు చేయుటకు వంట మాస్టారు & టీ మాస్టారు, స్టాఫ్ కావలెను Ph: 8374215337

కాంప్లెక్స్‌కి సెక్యూరిటీ గార్డు కావలెను కార్ డ్రైవింగ్. ఎల్.బి.నగర్ సమీపంలోని వారికి ప్రాధాన్యత. వసతి సౌకర్యం కలదు. Ph: 9490746188, 9494099876

ఫిలింనగర్‌లో కటింగ్ & ఫిట్టింగ్ కొరకు టైలరింగ్ మాస్టర్ కావలెను. ఫిలింనగర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. వివరాలకు సంప్ర: 9440170468.

బంజారాహిల్స్ మరియు శంషాబాద్ ఫాంహౌస్‌లో పనిచేయుటకు అన్ని పనులు తెలిసిన వాచ్‌మెన్‌గా పని చేయుటకు భార్యాభర్తలు (30-35 సం||) కావలెను. 9100029360.

ప్రముఖ టిఫిన్ సెంటర్‌లో పని చేయుటకు దోశ, పూరి, ఇడ్లీ, వడ, మైసూరు బజ్జీ, పూరి మాస్టర్స్ కావలెను. జీ: 20K. 6 AM- 1 PM & సాయంత్రం చైనీస్ మాస్టర్స్ కావలెను. పురానాపూల్. ✆ 9394513993.

హైదరాబాద్‌కు 50 కి.మీ. దూరంలో గల పొలంలో పని చేయుటకు (భార్యాభర్తలు) కావలెను. ఇద్దరికి కలిపి జీతం: 25,000+ వసతి. వయస్సు 20- 45 సం|| ✆ 9059032034.

మా దగ్గర US Visa కలిగిన అనుభవం గల నానీలు మరియు పేషంట్ కేర్‌టేకర్స్ కలరు. కావలసినవారు సంప్ర: 8977941300.

కర్రీ పాయింట్‌లో వెజ్ & నాన్‌వెజ్ చేయుటకు మాస్టర్స్ కావలెను. & హాస్టల్‌లో పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. సింగిల్ ఆడమనిషి అయినా పర్వాలేదు. సికింద్రాబాద్. 9392457309, 9182276106.

అమెరికా వీసా ఉన్నవారు, బాబుని చూసుకొని, వంట చేయుటకు కావలెను. ఆసక్తి ఉన్నవారు కాల్ చేయొచ్చు. మంచి జీతం ఇవ్వబడును. ✆ 99850 84364/ 82477 53633.

USA లో చిన్న పిల్లలను చూసుకోవడానికి ఆయా (నాని) కావలెను వీసా ఉన్నవారు మాత్రమే. Ph: 9390801232

ప్యాకింగ్, సిస్టమ్ ఆపరేటర్, అకౌంట్స్, సూపర్‌వైజర్స్, ప్రొడక్షన్ QC, Autocad, అర్హత: 5th-డిగ్రీ, ITI డిప్లొమా, B-tech, జీ: 20-35 డైరెక్ట్ M/F. Ph: 9618240094

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

మల్కాజిగిరి, ఉత్తమ్‌నగర్, కర్రీ పాయింట్‌లో పార్శిల్స్ చేయుటకు యువతి కావలెను. మల్కాజిగిరి చుట్టుప్రక్కల వారికి ప్రాధాన్యత. ✆ 8688118775, 6305479334.

ప్యారడైజ్ ప్రముఖ ఆఫీస్ కొరకు అనుభవం గల ప్యాంట్రీ బాయ్స్ & హైదరాబాద్ అన్ని ఏరియాల కొరకు హెల్పర్స్ కావలెను. ESI+ PF+ మంచిజీతం. సంప్ర: 9032453413.

ప్రముఖ Transport కం|| Hub నందు Transhipment మేనేజర్‌గా పనిచేయుటకు పగలు & రాత్రి Shift, Exp- 10 Yrs. కావలెను. ✆ 8712011028.

2 & 4 వీలర్ డ్రైవర్స్/ ఎలక్ట్రీషన్స్ (ఇంటర్‌పాస్) & అకౌంటెంట్స్ కావలెను. జీడిమెట్ల పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత. Ph: 9391008145.

ఆయుర్వేద స్టోరు నందు పని చేయుటకు వర్కర్స్ (M/F) కావలెను. Salary: 15,000/-, అమీర్‌పేట్ & KPHB ప్రాంతాల వారికి ప్రాధాన్యత. Ph: 8899224455.

గచ్చిబౌలి లేడీస్ హాస్టల్‌లో పనిచేయుటకు లేడీస్ సూపర్‌వైజర్ లేదా ఫ్యామిలీ కావలెను. & హెవీ లైసెన్స్ గల డ్రైవర్ కావలెను. Ph: 9381790059/ 9908658135.

వంటపని చేస్తూ ఇంట్లో ఉండుటకు అనుభవం కల్గి ఉత్సాహవంతురాలైన ఏ బాదరబందీ లేని 35 లోపు స్త్రీ కావలెను. 9390113169.

హైదరాబాద్ నందు గల ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఆఫీసులో పనిచేయుటకు అనుభవంగల జూనియర్ అకౌంటెంట్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/ మేనేజర్ & రంగారెడ్డి జిల్లాలో లైసెన్సింగ్ వర్క్ చేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. జీతంతో పాటు ఇతర ప్రయోజనాలు కలవు. ఫోన్: 9490179829/ 8501907975.

50 సం|| పైబడిన బ్రాహ్మణ ఆడమనిషి, వైశ్య ఆడమనిషి ఇంట్లోనే ఉండాలి. వంట చేయుటకు కావలెను. ✆ 9966157723.

REQUIREMENT AT THE HYDERABAD BOAT CLUB
Require EXPERIENCED CATERER to run our club canteen. We invite applications from those capable of providing Quality & Hygienic food to our esteemed members.
Require candidate for F & B MANAGER & HOUSE KEEPING STAFF with good experience.
Interested candidates, contact : 9848584141, 8106724999 (or) thehyderabadboatclub@gmail.com

JOB VACANCY
Vacancy @ Corporate Office
- Sr. Accountant Proficiency in Focus 7 with 3 to 9 years experience preferably in Manufacturing industry
- M.Com, B.Com Fresher with knowledge in Accounts, Data Entry, Reconsulation and Costing.
- Marketing Persons in Mining Sector & Chemical Industry.
- Receptionist for Typing, Letter Drafting.

Vacancy @ Manufacturing Industry, Keesaragutta
- M.Sc & B.Sc Chemistry Experienced in Chemical Lab
- Experienced & Retired Army person for Transport Department (Data Entry).
- Civil Engineer & Supervisor at Financial District, Gachibowli.

Contact: Corporate Office at Vikrampuri, Secunderabad. Mail: apexindustriesprivatelimited@gmail.com Ph: 9010077277

WANTED
- DTP
- PRO's
- Telecallers - With good Communication Skills
- Girls Hostel Warden
- Boys Hostel Warden
- Security Guard
- SL Arabic: Part time

K.VENKANNA JUNIOR COLLEGE., Tarnaka, Hyd
Send Resume through Whatsapp 7416662820

MARKETING/ SALES

Wanted Male Sales Executives Freshers/ Exp. to Market Portable Office Containers. Salary Range 18-35K, + 2 Wheeler must. Isnapur, Patancheru. ✆ 9346500205.

Wanted AAC Blocks Reputed company, (Light weight Bricks) Wanted Senior Sales Executive Experience More than 3 years, Sec-bad. Ph: 8500555123, 9618774044. Mail: arugondainfratech@gmail.com

Aquaflow systems P.LTD Recruiting for ETP plant supervisors (Exp. 3-5Y) Ameerpet. Ph: 8712378590: hrd@aquaflowsystems.co.in

Medical Reps Required for Atlanta Biotec with experience 1-2 years or Fresh Graudates Below 25Years Contact Mr. Ravi Kumar DSM 9603043499 Email: hratlantabiotec@gmail.com

Required Sales/ Marketing executives for Reputed Real Estate Company on salary & commission basis. Ph: 9849592515.

Marketing Person Required for Earth Moving Machinery Spare Parts Co @ Hyd, AP & TS & Pan India. Call: 9849477492.

రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి/ యువకులు కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers only). Ph: 9550446057

దసరా ఆఫర్: కేవలం రూ. 6000/- తో బుకింగ్ ఇస్తూ 13 మెంబర్స్ తో బుకింగ్ ఇప్పిస్తే, ఫ్రీగా రూ.75000/- ఎలక్ట్రానిక్ బైక్ ఫ్రీ. (స్టూడెంట్స్/ లేడీస్/ రిటైర్డ్) Ph:8977884012

ఆర్గానిక్ హనీ (అరకు) Hyd లో మార్కెటింగ్ కొరకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్. కాంటాక్ట్: ప్రణయ్ ఫుడ్స్, సెల్: 79937 27917.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి అనుభవం గల మార్కెటింగ్ లీడర్స్ & మేనేజర్లు కావలెను. ప్లాట్స్ EMI సదుపాయం కలదు. సంప్ర: 9391551520.

FACULTY/ TEACHERS

Wanted Lady Teachers for Primary and High School (Physics, English, Social) near Radhika Theatre @ ECIL. Ph: 9948186227, 9848573917.

Indo American School, Santoshnagar, Wanted Teachers for High School Maths & Biology. Also Wanted Computer Teacher. 8121111299.

Wanted Exp.Principal with Professional & Academic Excellence for Junior & Degree College M/F. Mehdipatnam. Ph: 8801845484

DRIVERS

Wanted valet parking drivers for patny... Contact us: 9908221066, 7893599889

EVZIP Mobility, Wanted Drivers (60) at Gachibowli, Hyderabad. 12 Hours Duty. Free Food during Duty Hours. Decent Salary. Call: 9390051628, 9390373549.

ఘట్‌కేసర్‌లో ఇంజినీరింగ్ కాలేజీ నందు బస్సులు నడుపుటకు 5 సం|| లు హెవీ లైసెన్స్ గల డ్రైవర్లు కావలెను. కొండాపూర్, అజీజ్‌నగర్, బోడుప్పల్ ప్రాంతాల వారికి ప్రాధాన్యత. Ph:9951530159

డ్రైవర్లు కావలెను. 4 సం|| ల అనుభవం ఉన్నవారు కోకాపేటలోని ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్‌కి. జీతం: 16 వేలు + 2 వీలర్ + రూం + భో|| ఫ్రీ. వ|| 35లోపు. Ph: 7416396781

మారుతి Desire కార్ నడుపుటకు అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. అమీన్‌పూర్, కృష్ణారెడ్డిపేట్ ఏరియాల వారు సంప్రదించండి: 9985249352

జూబ్లీహిల్స్‌లో ఇంట్లో ఉండి పనిచేయుటకు డ్రైవర్ & మగ వంటమనిషి కావలెను. వసతి, మంచి జీతము ఇవ్వబడును. సం: 9959592959, 8886957837

ఫిలింనగర్ ఇంటినందు పని చేయుటకు డ్రైవర్లు కావలెను. సిటీ రోడ్స్ పూర్తిగా తెలిసిన వారికి ప్రాధాన్యత. వయస్సు 29 సం|| లోపు. జీతం: 26 వేలు- 30 వేలు. ఎటువంటి చెడు అలవాట్లు లేనివారు మాత్రమే కాల్ చేయండి. 8985678833.

ACCOUNTING

Female Tally Accountant Is Required For Acc. & Admin Work For Reputed Gem & Jew. Firm With 3 Years Experience. GST Knowledge Is Advantage. English, Hindi & Telugu Must. Walk-In On Any Working Day Between 4 To 5 Pm At GJA- The Gem & Jewellery Academy, Oasis Plaza, 3rd Floor, Tilak Road, Abids, Hyd. M: 9848017364

No Job? Don't worry. We can Provide Jr. & Sr. Accountant Jobs as per your Eligibility. Attend Interview SR Nagar ✆ 8897354072.

Required good skills from accounting background, good knowledge of Tally for Plastic Manufacturing industry @ pasha mylaram. ✆ 9848050575 pls send resumes npet99@gmail.com

BANKING/ INSURANCE

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఏజెంట్స్ కావలెను. No exam for LIC ఏజెంట్స్, ఇన్సెంటివ్స్, విదేశీయానం, life long income. 9247799830 Sr. మేనేజర్

MEDICAL

Wanted Pharmacist Receptionist Manager Marketing Nurses for Laxmi Sailaja Hospital. Quthbullapur. ✆ 9985401317/ 9885912686.

Wanted Gyneacologist, Female Scanning Assistant and Female Billing Executive @ Harsha Hospital, Vivekananda Nagar, Kukatpally. Ph: 9000855548.

Pharmacist required immediately to Krishna children's hospital @ Lakdikapool. Phone. 9246330660, 9182121820

Wanted for a new 250 Beded Hospital Incharge Nurses for ICU, OT, ER min 5yrs exp in Corporate Hospital apply: vhipl2020@gmail.com

Wanted Doctors, Nurse, Lab Technician For a Reputed Hospital & Exp Sales Men in medical Hall. Ph: 9866121683, 9951406000

SECURITY GUARDS

Female Security Guards Wanted at a School in Nanakramguda Very Good Salary Age below 40 yr. ✆ 7032812015/ 7337323035/ 7032812026.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. షాద్‌నగర్, ఆటోనగర్‌లో పని చేయుటకు. మంచి జీతం+ PF+ ESI సౌకర్యం కలదు. Ph: 9000403207, 6304816398

TOURS AND TRAVELS

కార్తీకమాసం జ్యోతిర్లింగాలు భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ఔండా నాగనాథ్, పర్లీ వైద్యనాథ్, షిరిడి, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ + 20 క్షేత్రములు 8 రోజులు మహారాష్ట్ర ఏసీ బస్సు Nov. 4 & 26. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

కాశీ, కామాఖ్య+ గంగాసాగర్ నవ ద్వారకలు, దివ్యదేశాలు నేపాల్ + ముక్తినాథ్, కేరళ+ శబరి, కర్నాటక, తెలంగాణ & ఆంధ్రా టూర్స్. సాయిచరణ్ ✆ 93983 36779.

తమిళనాడు యాత్ర 19/11 ★గుజరాత్ & M.P. 25/11. ★ వైష్ణోదేవి యాత్ర 2/12, ★ కర్నాటక యాత్ర 8 /12 , ఒరిస్సా, కలకత్తా, కామాఖ్య, భూటాన్ యాత్ర 15/12. ★ మహారాష్ట్ర యాత్ర 21/12 శ్రీ టూర్స్ ఫోన్: 8985246542.

సాయి టూర్స్ OCT 15 రామేశ్వరం, మదురై OCT-16 ఉజ్జయిని, సోమనాథ్, ద్వారక, Nov 2 అష్టగణపతులు, షిరిడి, భీమశంకర్ NOV: 10 కాశీ 9 నిద్రలు అయోధ్య Ph: 9848664831

3/11, రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం, కంచి, శ్రీరంగం, 10 రో|| 17/1 మధుర, సోమనాథ్, ద్వారక, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ 11 రో|| 13/2, కాశీ, అయోధ్య, రై|| బ|| వ|| భో||. ✆ 9849274315.

కార్తీక మాసంలో కాశీ యాత్ర 9 నిద్రలు ★ అయోధ్య, త్రివేణి సంగమం, 2 శక్తిపీఠాలు, కాలభైరవ మొ|| Nov, Dec. శ్రీ అన్నపూర్ణేశ్వరి ట్రావెల్స్ ✆ 9347067958.

మహర్షి యాత్రలు: (i)18/10 శృంగేరి - కర్నాటక 7 రో|| 22 క్షే|| (ii) 6/11 మహారాష్ట్ర జ్యోతి. 8రో. (iii) 22/11 నేపాల్, ముక్తినాథ్ 10 రో/16 రో||. (iv) 10/12 గుజరాత్ మ.ప్ర.; జ్యోతి. 14 రో|| శర్మ. ✆ 80198 21107.

కాశీ నేపాల్ యాత్రలు 15 Oct 12 రో|| 20 యా. కాశీ రామేశ్వరం Nov 2, 17 రో|| 24 యా. టిఫిన్+ భో+ వసతితో 50% డిస్కౌంట్. మా టూర్, Hyd. 9493652100, 6304230161.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సమయంతో పోటీ.. శ్రమంతా లూటీ

- లక్ష్యాలు చేరాలంటూ సంస్థల ఒత్తిళ్లు
- కష్టాల కొలిమిలో ఫుడ్ డెలివరీ బాయ్స్
- ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి



ఈనాడు, హైదరాబాద్: ఉదయం అల్పాహారం నుంచి రాత్రి భోజనం వరకూ ఇళ్లు.. ఫ్లాట్లకు నిర్విరామంగా అందిస్తున్న ఫుడ్ డెలివరీ బాయ్స్ సమయంతో పోటీపడుతున్నారు. వారితో పనిచేయించుకుంటున్న సంస్థలు వేగంగా లక్ష్యాలు చేరాలంటూ ఒత్తిడి చేస్తుండటంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్‌జాంలు, వర్షాల వంటి పరిస్థితుల్లో సమయానికి ఆహారాన్ని గమ్యస్థానాలకు చేర్చలేకపోతే కమీషన్ వెనక్కి తీసుకుంటున్నారు. పైకి రోజంతా తిరిగే ఉద్యోగమైనా మెట్రో నగరాల్లో ఫుడ్ డెలివరీబాయ్‌ల జీవితాలు కష్టతరంగా మారాయని ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ పరిశోధకులు అధ్యయనంలో వెల్లడైంది. కోహ్లి సెంటర్ ఫర్ ఇంటెలిజెన్స్ సిస్టమ్స్‌లో ప్రొఫెసర్ నిమ్మి రంగస్వామి, పరిశోధక విద్యార్థి తన్మయి గోయల్‌లు హైదరాబాద్, చెన్నై, ముంబయిలలో వేల మంది ఫుడ్ డెలివరీ బాయ్‌లను కలుసుకుని కష్టాలు తెలుసుకున్నారు. వారు గిగ్ వర్కర్ల జాబితాలో ఉన్నా.. కార్మిక చట్టాలు వర్తించడం లేదని గుర్తించారు. ఈ అధ్యయనం కొద్దిరోజుల క్రితం అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితం కాగా.. బార్సిలోనాలో ఇటీవల జరిగిన యూరోపియన్ అసోసియేషన్ ఆఫ్ సోషల్ ఆంత్రోపాలజిస్ట్ సదస్సులో ప్రత్యేకంగా ప్రస్తావించారు.

అందుకోలేని ప్రోత్సాహకాలు: ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్ సంస్థల్లోని ఫుడ్ డెలివరీబాయ్స్‌కి కనీస వేతనాలు లేవని ప్రొ.నిమ్మి రంగస్వామి, గోయల్ తెలుసుకున్నారు. ముంబయి, చెన్నై, హైదరాబాద్‌లో ఒకేలా పరిస్థితులున్నాయన్నారు. ఆయా సంస్థలు ఒక్కో డెలివరీకి కమీషన్‌తో పాటు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నా అవి అందుకోలేని పరిస్థితి. ఒకరోజు గరిష్ఠంగా వందకుపైగా ఆహార పదార్థాలు రవాణాచేస్తే నగదుబహుమతి ఇస్తామంటున్నా.. భారీ లక్ష్యం కావడంతో ఏ రోజూ దక్కని పరిస్థితి.



ప్రమాదాలైనా పట్టించుకోరు

వినియోగదారుడికి అనుకున్న సమయంలోగా ఆహారం చేర్చాలన్న లక్ష్యంతో ఫుడ్ డెలివరీబాయ్స్ వేగంగా వెళ్తున్నపుడు ప్రమాదాలైనా సంస్థలు పట్టించుకోవడం లేదు. సకాలంలో ఆర్డర్‌ను ఇవ్వనందుకు వినియోగదారులకు మరో ఆర్డర్ పంపిస్తున్నారు తప్ప వారిని ఆసుపత్రిలో చేర్పించడం లేదు. వినియోగదారులు ఆర్డర్లు రద్దు చేసినపుడు 'మీరు సకాలంలో ఆర్డర్ ఇవ్వలేదు.. అందుకే రద్దు చేశారం'టూ నెపం వారిపై వేసి జరిమానాలు విధిస్తున్నారు. డెలివరీ బాయ్స్‌గా ఎక్కువగా మైనర్ల నుంచి ఇరవై ఏళ్లలోపు ఉన్నవారినే ఎంచుకుంటున్నారని రంగస్వామి తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాలన్నారు.



గాయత్రీదేవిగా మహాకాళి అమ్మవారు

బన్సీలాల్‌పేట్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మహాకాళి అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. మహామండపంలో పండితులు, అర్చకులు చండీహోమం నిర్వహించారు.



రాజరాజేశ్వరి దేవిగా బల్కంపేట ఎల్లమ్మ

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: బల్కంపేట ఎల్లమ్మ శనివారం శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చింది. ఆలయ ప్రాంగణంలోని మండపంపై అమ్మవారు ఆశీనులయ్యారు. మూలవిరాట్‌ను బంగారు పట్టుచీర, వివిధ రకాల నగలు, ముత్యాల దండలు, వివిధ రకాల చీరలతో అలంకరించారు. వేదపండితులు సుబ్రమణ్యంశర్మ, ముఖ్య అర్చకులు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు.



అన్నపూర్ణాదేవిగా పెద్దమ్మతల్లి

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చింది. అలంకారంలో భాగంగా అమ్మవారు ఒక చేతిలో వెండి అన్నం గిన్నె, మరో చేతిలో గరిటెతో కనిపించారు. వేకువజాము నుంచే భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. పెద్దమ్మతల్లి ఆదివారం గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు.

మలబార్ గోల్డ్, డైమండ్ షోరూం ప్రారంభం



మేడిపల్లిలో షోరూం ప్రారంభిస్తున్న పీర్జాదిగూడ మేయర్ అమర్‌సింగ్, నేతలు

బోడుప్పల్: మేడిపల్లిలో శనివారం మలబార్ గోల్డ్, డైమండ్ షోరూంను పీర్జాదిగూడ మేయర్ అమర్‌సింగ్ ప్రారంభించారు. బంగారు నగల దుకాణంలో అన్ని రకాల నమూనాలు లభిస్తాయన్నారు. బంగారు, డైమండ్ నగలకు మలబార్ షోరూం పేరుగాంచిందన్నారు. మలబార్ గ్రూప్ ఛైర్మన్ అహమ్మద్‌తోపాటు టీపీసీసీ ఉపాధ్యక్షుడు టి.వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, పీర్జాదిగూడ నగర డిప్యూటీ మేయర్ కె.శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు. 13 దేశాల్లో 360 షోరూంలున్నాయని తెలిపారు.

చందానగర్‌లో నిధి అగర్వాల్ సందడి



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న నిధి అగర్వాల్

చందానగర్, న్యూస్‌టుడే: చందానగర్ గంగారంలో సినీ నటి నిధి అగర్వాల్ సందడి చేశారు. శనివారం సీబీజే గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్, శుభశ్రీ సిల్క్ వస్త్ర విభాగాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం పలు వస్త్రాభరణాల డిజైన్‌లను ప్రదర్శించారు. అభిమానుల కోసం ఇస్మార్ట్ శంకర్ చిత్రంలోని పాటకు కాసేపు జోష్‌గా నృత్యం చేసి అలరించారు. షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ జానా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద వైద్యుల నియామకానికి ఉస్మానియాలో ముఖాముఖి

ఉస్మానియా ఆసుపత్రి: ఉస్మానియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ల(ఒప్పంద) నియామకానికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సభ్యులు శనివారం ముఖాముఖి నిర్వహించారు. కమిటీ సభ్యులుగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఉస్మానియా సూపరింటెండెంట్ డా.రాకేశ్ సహాయ్, వైద్యకళాశాల ప్రిన్సిపల్ డా.నరేంద్రకుమార్, ఆర్ఎంవో-1 డా.జయకృష్ణ, ప్రొఫెసర్ కెఎంకే రెడ్డి(కార్డియాలజీ), ప్రొ.ప్రేమ్‌సాగర్ (జనరల్ మెడిసిన్)లు ఉన్నారు. 20పోస్టులకు 133 మంది దరఖాస్తు చేసుకున్నారు. తుది నివేదిక కలెక్టర్‌కు పంపించనున్నారు.

బుక్ ఫెయిర్ సర్వసభ్య సమావేశం

బాగ్‌లింగంపల్లి: హైదరాబాద్ బుక్ ఫెయిర్ సర్వసభ్య సమావేశం(2024) శనివారం సుందరయ్య కళానిలయంలో జరిగింది. 37వ బుక్‌ఫెయిర్‌కు గౌరవ సలహదారులుగా ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం, సాహితీవేత్త రాంచంద్రమూర్తిలను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. బుక్‌ఫెయిర్‌ను డిసెంబరులో నిర్వహించాలని నిర్ణయించారు. త్వరలోనే వాటి సమాచారం తేదీలతోపాటు స్టాళ్ల ఏర్పాటు తదితర విధి విధానాలను వెల్లడిస్తామని బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు, కవి యాకూబ్ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ ఉపకులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి



నివాళులర్పిస్తున్న బి.దీపక్‌కుమార్, వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు బి.దీపక్‌కుమార్ కోరారు. జి.వెంకటస్వామి జయంతిని పురస్కరించుకుని శనివారం మాల మహానాడు ఆధ్వర్యంలో అంబర్‌పేట నుంచి ట్యాంక్‌బండ్ వద్ద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

విదేశీ విద్యా పథకాలపై అవగాహన సదస్సు 7న

గోల్నాక: గ్రేటర్ పరిధిలోని బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వ విదేశీ విద్యా పథకాలపై అవగాహన సదస్సు ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు కెరియర్ అబ్రాడ్ డైరెక్టర్ పి.అరవింద్‌రెడ్డి తెలిపారు. శనివారం నింబోలిఅడ్డలో ఆయన మాట్లాడారు. పాల్గొనాలనుకునేవారు ఫోన్9347038873 ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఎల్.బి.నగర్
• ఎల్.బి.నగర్ • మలక్‌పేట

ఇంకుడు గుంతలతో జల సంరక్షణ

వనస్థలిపురం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని జలమండలి అధికారులు పిలుపునిచ్చారు. వనస్థలిపురం రైతుబజార్ సమీపంలోని జలమండలి కార్యాలయంలో శనివారం ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి డాక్టర్ జాల సత్యనారాయణ, డీజీఎం రాజగోపాల్, మేనేజర్లు శ్రీవాహిని, శ్రీనివాస్ తదితరులు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూగర్భ జలాలను పెంపొందించకపోతే, భవిష్యత్తు తరాల బతుకు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఈ విషయంలో సలహాలు, సూచనలు అందించేందుకు జలమండలి అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అందుబాటులో ఉన్నారన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం, న్యూస్‌టుడే: వనస్థలిపురం పరిధిలోని సచివాలయనగర్ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం తిరువారాధన, సువర్ణ పుష్పారాధన, అగ్ని ప్రతిష్ఠ, గరుడ హోమం, ధ్వజారోహణ, కల్యాణ మహోత్సవం, సాయంత్రం కల్పవృక్ష వాహనంపై ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపన ఛైర్మన్ కె.లక్ష్మయ్య, పాలకవర్గ సభ్యులు సత్యనారాయణ, గణపతి, జగదీశ్, పాపారావు, సత్తయ్య, శ్రీధర్, శ్యామల, రామలక్ష్మి పాల్గొన్నారు.


గరుడ పతాకం ఆవిష్కరణలో అర్చకులు

చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

వనస్థలిపురం, న్యూస్‌టుడే: రైతుబజార్ దగ్గర షెడ్లు తొలగించిన వ్యాపారులకు వేరే ప్రత్యామ్నాయం చూపాలని తూర్పు కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు దీపావళి శ్రవణ్‌కుమార్, గుప్తా లక్ష్మారెడ్డి, బాదం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. హుడా సాయినగర్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం 22 కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుబజార్ దగ్గర షెడ్ల కారణంగా గతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగేవన్నారు. షెడ్ల తొలగింపుతో 22 కాలనీల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి, చిరు వ్యాపారులకు వేరే ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. హుడా సాయినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, కాలనీసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చెట్లు నరికిన వారిపై చర్యలకు డిమాండ్

కర్మన్‌ఘాట్: అక్రమంగా చెట్లను నరికిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని చెట్ల పరిరక్షణ సమితి ప్రతినిధి వి.సన్నీ హెరాక్లియస్ కోరారు. సాగర్ రోడ్డు టీచర్స్ కాలనీలో ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారని తెలిపారు.

క్షణికావేశం.. పోతోంది ప్రాణం




హయత్‌నగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో ఇటీవల ఆత్మహత్య ఘటనలు పెరిగాయి. వయసుతో నిమిత్తం లేకుండా.. ప్రతి ఒక్కరూ సమస్యలను ఎదుర్కోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. చిన్న కుటుంబాలు.. మంచి, చెడు చెప్పే పెద్దలు దగ్గర లేకపోవడం.. తమ సమస్యకు పరిష్కారమే లేదని భావిస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వనస్థలిపురం ఏసీపీ డివిజన్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు 4వ తేదీ వరకు 49 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. వనస్థలిపురం పోలీసు ఠాణా పరిధిలోనే అత్యధికంగా 30 కేసులు నమోదయ్యాయి. పోలీస్ స్టేషన్‌కు రాని కేసులు అనేకం ఉంటాయి. హయత్‌నగర్ పోలీసు ఠాణా పరిధిలో గత ఐదేళ్ల వ్యవధిలో 143 మంది క్షణికావేశంలో ప్రాణాలు తీసుకున్నారు.

ఘటనలు ఇలా..

హయత్ నగర్‌కు చెందిన 24 ఏళ్ల అఖిల్ ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో రూ.లక్షలు నష్టపోయి, అక్టోబరు 3న ప్రాణాలు తీసుకున్నాడు. కుమారుడి మరణాన్ని తట్టుకోలేని తల్లి సైతం ఆత్మహత్యాయత్నం చేసి, మృత్యువుతో పోరాడుతోంది.

- హయత్‌నగర్ పరిధిలో నివాసముంటున్న స్వప్న (20) సంతానలేమి బాధతో జూన్ 14న మనోవేదనకు గురై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ప్రాణాలు తీసుకుంది.
- భర్త, అత్తింటి వేధింపులు భరించలేక రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కురుమిద్దెకు చెందిన రమావత్ సుజాత (21) జులై 30న ఉరేసుకొని చనిపోయింది. అభం శుభం తెలియని ఆరు నెలల పసిపాప.. తల్లి ప్రేమకు దూరమైంది.

హయత్‌నగర్ ఠాణా పరిధిలో కేసులిలా..



బతికి సాధించాలి..: కాశిరెడ్డి, ఏసీపీ, వనస్థలిపురం

సున్నిత మనస్తత్వం కలిగిన వారు సమస్యలను తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. పరీక్షలు, ప్రేమ వ్యవహారం, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం.. వంటి చిన్నచిన్న సమస్యలకే జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారు. ఎంత పెద్ద సమస్య అయినా, దానికో పరిష్కారం ఉంటుంది. కఠిన నిర్ణయాలు తీసుకునే ముందు.. ఒక్క క్షణం ఆలోచించాలి. జీవితంలో ప్రాణం కంటే ఏదీ ముఖ్యమైంది కాదు. ఏదైనా బతికే సాధించాలి. చచ్చి ఏం సాధించలేం. సమస్యలతో బాధపడుతున్న వారికి పోలీసు శాఖ తరఫున కౌన్సెలింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తాం.

కుటుంబసభ్యుల గురించి ఆలోచించండి :

– డాక్టర్ ఉమ, సూపరింటెండెంట్, సీహెచ్‌సీ, హయత్‌నగర్

ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవకుండా, జీవనశైలిలో తగిన మార్పులు చేసుకోవాలి. సమస్యలకు తమలో తామే కుమిలి పోకుండా, కుటుంబసభ్యులు, స్నేహితులతో చర్చించాలి. ఏదైనా కారణంతో మానసిక ఇబ్బందులు ఉంటే.. వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఆత్మహత్య ఆలోచన వస్తే.. మీ మీద ఆధారపడి బతుకుతున్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలి. ఎంతపెద్ద సమస్యైనా.. ఆ సందర్భానికి మాత్రమేనని గుర్తుంచుకోవాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030	మలక్‌పేట: 80085 73284
	హయత్‌నగర్: 98336 64897
	కర్మన్‌ఘాట్: 94400 32872
	బండ్లగూడ: 96034 78579
	మూసారాంబాగ్: 79933 00559

న్యూస్‌టుడే, మూసారాంబాగ్, సైదాబాద్

? మూసారాంబాగ్ డివిజన్ శాలివాహన నగర్, ఇంద్రానగర్ బస్తీల్లో మూడు రోజులకు ఒకసారి కూడా స్వచ్ఛ ఆటోలు రావడం లేదు.
–స్వర్ణలత, శాలివాహన నగర్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార చర్యలు చేపడతాం.
– గోవింద్‌రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారి, మలక్‌పేట

? అక్బర్‌బాగ్ పరిధి పల్టాన్ పోస్టాఫీస్ సమీపంలో నాలుగు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. – శ్రీధర్, అక్బర్‌బాగ్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే మరమ్మతులు చేయిస్తాం.
–రాజు, వీధిదీపాల అధికారి, మలక్‌పేట

రాజరాజేశ్వరి నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



హయత్‌నగర్, న్యూస్‌టుడే: హయత్‌నగర్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమ్యూనిటీ హాల్‌ను శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, స్థానికులు టంగుటూరి నాగరాజు పాల్గొన్నారు.

గుంతల దారి.. ప్రమాదకరంగా మారి



ఓ పక్క రహదారి విస్తరణ పనులతో అవస్థలు.. మరోవైపు గుంతలతో అధ్వానంగా మారిన రోడ్డుతో హయత్‌నగర్‌లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి అంచున కంకరతేలి ఉండటంతో రాకపోకల సమయంలో రాళ్లు ఎగిరిపడి తగిలి గాయపడుతున్నట్లు పాదచారులు చెబుతున్నారు.
–న్యూస్‌టుడే, హయత్‌నగర్

నిరుద్యోగ సమస్యపై 27, 28 తేదీల్లో కార్యశాల

హిమాయత్‌నగర్: ఈ నెల 27, 28 తేదీల్లో గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యశాలను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు పిలుపునిచ్చారు. హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యశాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వలీ ఉల్లాఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యపై చర్చించడానికే కార్యశాల నిర్వహిస్తున్నామన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, కునుకుంట్ల శంకర్, బిజ్జ శ్రీనివాసులు, టి.సత్య ప్రసాద్, యుగంధర్ పాల్గొన్నారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..


బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తాలోని సాహితి కళాశాలలో..


హస్తినాపురం అనయ కళాశాలలో..


న్యూ నోబుల్ కళాశాలలో..


మూసారాంబాగ్‌లో..

దిల్‌సుఖ్‌నగర్, కర్మన్‌ఘాట్ పరిధిలోని పలు డిగ్రీ, పీజీ కళాశాలల్లో శనివారం అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో హాజరైన విద్యార్థినులు అందమైన పూలతో బతుకమ్మలను పేర్చారు. మహిళా అధ్యాపకులతో కలిసి ఆడి పాడారు. బతుకమ్మలను పేర్చడంలో ప్రతిభ చాటిన పలువురు విద్యార్థినులకు ఆయా కళాశాలల యాజమాన్యాలు బహుమతులు అందజేశాయి.
– న్యూస్‌టుడే, కర్మన్‌ఘాట్, మూసారాంబాగ్


మూసారాంబాగ్ అవంతి కళాశాలలో..


సాకేత కళాశాలలో..


హస్తినాపురం అనయ కళాశాలలో..


దిల్‌సుఖ్‌నగర్ అనిబిసెంట్‌లో..

చరవాణులకే పరిమితం కావద్దు

రాయదుర్గం, న్యూస్‌టుడే: యువత చరవాణులకే పరిమితమవుతూ మానవ సంబంధాలకు దూరమవుతున్నారని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా సూచించారు. రాయదుర్గం టీహబ్‌లో శనివారం రాత్రి తెలంగాణ బ్లాగర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐకాన్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పలువురు తెలంగాణ బ్లాగర్స్‌కు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచిని పంచే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. యూట్యూబర్లు, బ్లాగర్లు, పారిశ్రామికవేత్తలు, సినీ, సంగీతం, టెలివిజన్, కళలు, లైఫ్‌స్టైల్ వంటి రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రదానం చేశారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారీ, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త మహ్మద్ ఖలీకుర్ రెహమాన్, తెలంగాణ బ్లాగర్స్ కమ్యూనిటీ వ్యవస్థాపకుడు అబ్దుల్ ముయిద్, బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనాషా పాల్గొన్నారు.


పురస్కారం అందజేస్తున్న అజయ్ మిశ్రా, తారిఖ్ అన్సారీ

మూసీ పరివాహక రైతులతో శనివారం నాగోలులో నిర్వహించిన సమావేశానికి భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు.
–న్యూస్‌టుడే, నాగోలు



మురుగు రోడ్డెక్కకుండా చర్యలు

● జలమండలి 90 రోజుల ప్రణాళిక ప్రారంభం

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: ప్రధాన, కాలనీ అనే తేడా లేకుండా అన్ని రోడ్లపై తరచూ మురుగు పారుతుండటంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారుల్లో గంటల కొద్దీ ట్రాఫిక్ నిలిచిన ఘటనలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో మురుగు రోడ్డుపైకి చేరకుండా చూసేందుకు జలమండలి అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించారు. మలక్‌పేట ఆస్మాన్‌గఢ్ జలమండలి పరిధిలో 90 రోజుల ప్రణాళికతో కసరత్తు ప్రారంభించినట్లు జీఎం శ్యాంసుందర్ తెలిపారు.


నల్గొండ చౌరస్తాలో మరమ్మతులు..

ఇదీ పరిస్థితి..

ఆస్మాన్‌గఢ్ జలమండలి పరిధిలో మలక్‌పేట, యాకుత్‌పుర నియోజకవర్గాల్లో పది సెక్షన్లు ఉన్నాయి. ఒక్కో సెక్షన్ పరిధిలో నెలలో సుమారు 40 నుంచి 50 మురుగు సమస్యలను పరిష్కరించాలని స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ఫిర్యాదు అందగానే యంత్రాలతో మరమ్మతులు చేసినా.. సమస్య తాత్కాలికంగానే పరిష్కారమవుతోంది. పక్షం రోజుల్లో మళ్లీ సమస్య తలెత్తుతోంది. నల్గొండ చౌరస్తా, చాదర్‌ఘాట్, మలక్‌పేట మార్కెట్, మలక్‌పేట ఏరియా ఆసుపత్రి ప్రాంతాల్లో వారంలో రెండు, మూడు సార్లు యంత్రాలతో మరమ్మతులు చేస్తున్నా.. సమస్య పరిష్కారం కావడం లేదు.

జల సంరక్షణ చర్యలూ..

మలక్‌పేట పరిధిలో ప్రస్తుతం వ్యక్తిగత నివాసాల కంటే అపార్టుమెంట్లు అధికమయ్యాయి. దీంతో భూగర్భజలాలు తగ్గిపోయాయి. 90 రోజుల ప్రణాళికలోనే ప్రజలకు ఇంకుడుగుంతల నిర్మాణంపై అవగాహన కల్పించి, ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూస్తారు. నిర్వహణ సరిగాలేక పూడిపోయిన వాటికి మరమ్మతులు చేయిస్తారు.


ఆజంపురలో కార్యక్రమ ప్రారంభం..

గతానికి భిన్నంగా..

గతంలో మాదిరి కాకుండా తాజాగా ప్రారంభించిన 90 రోజుల ప్రణాళికలో మొదటగా తరచూ మురుగు సమస్య తలెత్తే ప్రాంతాలను గుర్తిస్తారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్‌టెక్ లేదా మినీ జెట్టింగ్ యంత్రాలతో పూడికతీత పనులు చేస్తారు. మలక్‌పేటలో అక్షయ్ హోటల్, నల్గొండ చౌరస్తా, చంచల్‌గూడ జైలు పెట్రోల్ బంకు ఎదుట, మలక్‌పేట ఏరియా ఆసుపత్రి, మలక్‌పేట మార్కెట్, రైల్వే స్టేషన్ వద్ద లాలాజర్ హోటల్, చాదర్‌ఘాట్ చమన్, సవేరా హోటల్, నయాగరా హోటల్, చంచల్‌గూడ కొత్త రోడ్‌లో ఖాన్ డైరీ, చాదర్‌ఘాట్ కేర్ ఆసుపత్రి ప్రాంతాల్లో 90 రోజుల ప్రణాళికను అమలు చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.

యతి నర్సింహానంద్ సరస్వతిపై చర్యలు తీసుకోండి

సీపీకి ఎంఐఎం ఫిర్యాదు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: మహ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యతి నర్సింహానంద్ సరస్వతిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో నగర కమిషనర్ సీవీ ఆనంద్‌కు శనివారం ఆయన, పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ విలేకర్లతో మాట్లాడుతూ.. ఇదే తరహా వ్యాఖ్యల నేపథ్యంలో గతంలోనూ అతడు అరెస్టు అయినట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని సూచించి, న్యాయస్థానం అతడికి బెయిలు మంజూరు చేసిందన్నారు. అయినా పద్ధతి మార్చుకోకుండా.. ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారన్నారు. తప్పుగా, అసభ్యంగా ప్రవక్త గురించి మాట్లాడుతున్నారన్నారు. అతడి బెయిలును వెంటనే రద్దు చేయాలని, సుప్రీంకోర్టు ఈవ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించాలని కోరారు. అతడి వ్యాఖ్యలను యూట్యూబ్, ఇతర సామాజిక మాధ్యమాల నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలో యోగి ప్రభుత్వం, మోదీ ఆధ్వర్యంలో భాజపా ఈ వ్యవహారాన్ని ఖండించక పోవడంతో.. వారి మద్దతు ఉందని తెలుస్తోందన్నారు. ఈ వ్యవహారంలో ఎవరూ ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

అన్నపూర్ణగా అమ్మవారు

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: దేవీనవరాత్రి వేడుకలను భక్తులు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం పలు ఆలయాల్లో అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీకేఆర్ రోడ్డులోని భూపేశ్‌గుప్తానగర్ కాలనీలో కాలనీ అధ్యక్షుడు నారగోని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు.


అలంకరణలో అమ్మవారు..


పూజల్లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి దంపతులు

ఆలయ అభివృద్ధికి కృషి: కల్వకుర్తి ఎమ్మెల్యే

కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి అన్నారు. ధ్యానాంజనేయ ఆలయంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ధ్యానాంజనేయ ఆలయం నగరంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిందన్నారు. ఆలయ ఛైర్మన్ నల్లా రఘుమారెడ్డి, పలువురు ధర్మకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

శంకేశ్వర్ బజార్.. ట్రాఫిక్ రద్దీతో బేజార్



సైదాబాద్-సరూర్‌నగర్ మార్గంలో శనివారం రాత్రి ట్రాఫిక్ స్తంభించింది. పలు వ్యాపార సముదాయాల వద్ద కొనుగోలుదారులు, వారాంత సెలవు వల్ల సినిమా థియేటర్ వద్ద ప్రేక్షకులు గుమిగూడటంతో రద్దీ నెలకొంది. శంకేశ్వర్ బజార్ కూడలి మీదుగా గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సైదాబాద్ ప్రాంతాలకు వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. – న్యూస్‌టుడే, సైదాబాద్

ఉచిత పార్కింగ్‌ను కొనసాగించాలి

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని మెట్రో రైలు డిపో వద్ద ఉచిత పార్కింగ్‌ను కొనసాగించాలని పలు యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 6 నుంచి పెయిడ్ పార్కింగ్ చేసే ఆలోచనను విరమించుకోవాలన్నారు. శనివారం ఉప్పల్‌లోని మెట్రో రైలు డిపో పార్కింగ్ వద్ద ఏఐవైఎఫ్, పీవైఎల్, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో ఆందోళన నిర్వహించారు.

అలరించిన నృత్య ప్రదర్శన

ఉప్పల్, న్యూస్‌టుడే: శిల్పారామంలో సాంస్కృతిక సందడి కొనసాగుతూనే ఉంది. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం పద్మశ్రీ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. సంజన, సహస్రశ్రీ, హాసిని, హస్మిత, శాన్వి, స్వాతి, మణిప్రియ, భవిష్యలు చక్కటి నృత్యాలను చేశారు.

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం: మంత్రి శ్రీధర్‌బాబు

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: కృత్రిమ మేధస్సు సాంకేతికతను అత్యున్నత రీతిలో వినియోగించుకోవడంతో పాటు రాబోయే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సమాచార, సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ది సౌత్ ఫస్ట్ డాట్ కామ్ సంస్థ మూడో వార్షిక సమావేశం శనివారం తాజ్ కృష్ణలో జరిగింది. 'దక్షిణ్ డైలాగ్స్' (పీపుల్ అండ్ టెక్నాలజీ) అనే అంశంపై నిర్వహించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రభుత్వాలకు చెందిన ప్రముఖులతో పాటు విద్యావేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని.. అనేక అంశాలపై చర్చించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు.. నగరానికి చెందిన కార్ పింగ్ సంస్థ రూపొందించిన యాప్‌ను ఆ సంస్థ వ్యవస్థాపకుడు రఘురాం మహంకాళితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాల్లో సమాచార సాంకేతికత మెరుగ్గా ఉందన్నారు. నాణ్యమైన సేవలను అందించడంలో ఏఐని ఉత్తమంగా ఉపయోగించుకునే ప్రయత్నంలో తెలంగాణ, ఆయా రాష్ట్రాలతో కలిసి పనిచేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను గ్లోబల్ కృత్రిమ మేధస్సు రాజధానిగా అభివృద్ధి చేస్తుందని చెప్పారు. సౌత్ ఫస్ట్ డాట్ కాం వ్యవస్థాపకుడు జీఎస్ వాసు, తమిళనాడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డా. పళనివేల్ త్యాగరాజన్, కేరళ పరిశ్రమల మంత్రి పి.రాజీవ్, వివిధ రంగాల ప్రముఖులు బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఫణీంద్రసామ, శరత్ బచ్చేగౌడ పాల్గొన్నారు.



కార్ పింగ్ యాప్ ఆవిష్కరణలో మంత్రి శ్రీధర్‌బాబు


సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ స్వామియాదవ్


ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

కార్వాన్, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కార్వాన్ కార్పొరేటర్ స్వామియాదవ్ పేర్కొన్నారు. పన్నీపుర ప్రభుత్వ ప్రసూతి వైద్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. రోగులకు అందుతున్న సేవల్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, మందులు అందుబాటులో లేవని రోగులు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా స్వామియాదవ్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి ఫిర్యాదులొస్తున్నాయని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు


ధన్‌రాజ్ మాదిగకు నియామక పత్రాన్ని అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి

అబిడ్స్, న్యూస్‌టుడే: వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు డా.సి.రోహిన్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ దళిత గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ధన్‌రాజ్ మాదిగ డీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం రోహిన్‌రెడ్డి ఆయనకు నియామకపత్రం అందజేశారు. డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్‌లో గుర్తింపు ఉంటుందన్నారు. నాయకులు టి.సతీశ్, మహేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం: రైతుబజార్‌లో (శనివారం నాటివి, కిలో రూ.లో) టమాటా 63, వంకాయ 40, బెండకాయ 45, పచ్చిమిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 60, క్యాబేజీ 21, బీన్స్ 95, క్యారెట్ 41, దొండ 45, చిక్కుడుకాయ 45, గోకరకాయ 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 70, ఆలుగడ్డ 38, కీర 26, దోసకాయ 23, సొరకాయ 19, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 55, చామగడ్డ 37.

ఆర్ఎస్ఎస్ పద సంచలనం నేడు

ఆసిఫ్‌నగర్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) గోల్కొండ బాగ్ ఆధ్వర్యంలో ఆదివారం దసరా సందర్భంగా పద సంచలనం(రూట్ మార్చ్) నిర్వహించనున్నట్లు ప్రతినిధులు జి.విజయ్‌కుమార్, కోటం రాజరాశేఖర్, జమాల్‌పూర్ గంగాధర్ పేర్కొన్నారు. జాంసింగ్ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో శనివారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

గర్బా, దాండియా నృత్యాలు నేటి నుంచి

అబిడ్స్, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం నుంచి ఈ నెల 10 వరకు గర్బా, దాండియా నృత్యాలు నిర్వహించనున్నట్లు రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠీ తెలిపారు. మైదానంలో శనివారం ఏర్పాట్లు పరిశీలించారు. సొసైటీ ఉపాధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉత్సవ సమితి నేతలు గిర్ధారీలాల్ డాగా, సుమిత్ రాఠీ ఉన్నారు.

విశాల్ జాగరణ్ రేపు

కార్వాన్, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి విజయనగర్‌కాలనీ కూడలిలో మాతా వైష్ణవి విశాల్ జాగరణ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శంకర్‌లాల్ తెలిపారు.

ఉద్యోగ మేళా రేపు

కార్వాన్, న్యూస్‌టుడే: వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి సోమవారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉపాధికల్పనాధికారి జి.జయశ్రీ తెలిపారు. పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా కలిగిన నిరుద్యోగులు ధ్రువపత్రాలతో విజయనగర్‌కాలనీలోని రంగారెడ్డి జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో హాజరుకావచ్చన్నారు. వివరాలకు చరవాణి 98854 77482, 89771 75394.

పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీగా మంజులాసింగ్

అబిడ్స్, న్యూస్‌టుడే: గోషామహల్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీగా మంజులాసింగ్, సెక్షన్ అధికారిగా జేకే నరేశ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏసీపీ సయ్యద్ సయాఉద్దీన్ ఖైరతాబాద్ జోనల్ కార్యాలయానికి, సెక్షన్ అధికారి ముఖేశ్‌సింగ్ చార్మినార్ సర్కిల్‌కు బదిలీ అయ్యారు.

యశస్వి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: యశస్వి పథకం కింద ఉపకార వేతనాలకు బీసీ, ఈబీసీ విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ అధికారి జి.ఆశన్న తెలిపారు. ఎంపికైన 9, 10వ తరగతుల విద్యార్థులకు రూ.75 వేలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.1.25 లక్షల చొప్పున ఉపకార వేతనం అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంత అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించొద్దని తెలిపారు. ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కరపత్రం విడుదల

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళీ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మాతా విశాల్ జాగరణ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని రూపొందించిన కరపత్రాలను ఆలయకమిటీ ప్రతినిధులతో కలిసి ఛైర్మన్ సి.రాజేందర్ యాదవ్ శనివారం ఆవిష్కరించారు.

వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని వినతి

చాంద్రాయణగుట్ట: నియోజకవర్గంలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ భాజపా భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడి మహేందర్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి వినతి సమర్పించారు.

దేవాదాయ శాఖలో పదోన్నతులపై హర్షం

సుల్తాన్‌బజార్: దేవాదాయ శాఖలో ఆలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న 32 మంది జూనియర్ అసిస్టెంట్‌లకు కార్యనిర్వాహక అధికారులు(ఈవో)లుగా పదోన్నతులు కల్పించడంపై దేవాదాయ శాఖ అర్చక, ఉద్యోగ సంఘాల ఐకాల హర్షం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఐకాస ఛైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచార్యులు, అర్చకుల సంఘం అధ్యక్షుడు చింతపట్ల బద్రీనాథ్ ఆచార్యులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు అగ్నిహోత్ర చంద్రశేఖరశర్మ, బి.రామ్మోహన్‌రావులు శనివారం తెలిపారు.

ఎయిర్‌టెక్ యంత్రం ప్రారంభం

జియాగూడ, న్యూస్‌టుడే: మురుగు పొంగి పోకుండా అడ్డుకట్టవేయడం, భూగర్భజలాలు పెంచడమే లక్ష్యంగా 90 రోజుల ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన జలమండలి జియాగూడకు ప్రత్యేక ఎయిర్‌టెక్ మిషన్ వాహనాన్ని కేటాయించింది. దాన్ని శనివారం కార్పొరేటర్ బోహిని దర్శన్, జలమండలి సెక్షన్ మేనేజర్ సత్యనారాయణ ప్రారంభించారు.

దసరాకు డబుల్ ధమాకా

"గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా పంపిణీ చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖలతో కలిసి ఆయన వివిధ ప్రభుత్వ శాఖల పని తీరుపై సమీక్షించారు."
– న్యూస్‌టుడే, చాంద్రాయణగుట్ట

మంత్రి పొంగులేటి ప్రకటనతో పేదల్లో ఆశ

పాతబస్తీ జంగమ్మెట్ మున్సిపల్ కాలనీవాసులు తొమ్మిదేళ్లుగా రెండు పడక గదుల ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో ఎంసీహెచ్‌లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసిన 72 కుటుంబాలకు సుమారు ఏడు దశాబ్దాల క్రితం ప్రభుత్వం జంగమ్మెట్ ప్రాంతంలో క్వార్టర్స్ నిర్మించి ఇచ్చింది. వాటిలో ఒక్కో కుటుంబంలో మూడు తరాలకు చెందిన వారు నివసిస్తుండేవారు. ఇప్పటికి పలువురు జీహెచ్ఎంసీలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే మున్సిపల్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకోవడంతో అందులో నివసించేవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తొమ్మిదేళ్ల క్రితం ప్రభుత్వం డబుల్ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి వారిని ఖాళీ చేయించింది. రెవెన్యూ అధికారులు పట్టాలు కూడా అందజేశారు.


జంగమ్మెట్‌లో నిర్మించిన ఇళ్లు

స్థానికులకు ఇవ్వాలి



– ఎ.కృష్ణానాయక్, సీపీఎం కార్యదర్శి, జంగమ్మెట్ డివిజన్

జంగమ్మెట్‌లో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను జంగమ్మెట్ మున్సిపల్ కాలనీలో ఇళ్లు కోల్పోయిన వారితో పాటు స్థానికంగా నివసించే ఇళ్లు లేని పేదలకు కేటాయించాలి. జంగమ్మెట్, రవీంద్రనాయక్, శివాజీనగర్ పరిసర బస్తీల్లో ఇళ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారు. డబుల్ ఇళ్ల కోసం ఎనిమిదేళ్ల క్రితం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.

14 బ్లాకులు.. 288 గృహాలు

జంగమ్మెట్ మున్సిపల్ కాలనీలోని క్వార్టర్స్‌ను కూల్చివేసిన అధికారులు ఈ స్థలంలో 288 డబుల్ గృహాలు నిర్మించడానికి గాను సుమారు రూ.19.27 కోట్లు మంజూరు చేశారు. 2016 జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు 2015 డిసెంబరు 15న అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఈ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కేవలం 16 నెలల్లో నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పది అంతస్తులతో 14 బ్లాకుల్లో మొత్తం 288 ఇళ్లను నిర్మించతలపెట్టారు. టెండర్ల ప్రక్రియలో జాప్యం జరగడంతో శంకుస్థాపన జరిగిన తరువాత ఏడాదికి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే నత్తనడకన పనులు కొనసాగాయి. ఎట్టకేలకు యేడాది క్రితం నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి వసతుల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. వీరు కాకుండా సుమారు 200 మంది ఇళ్లు లేని పేదలు సైతం దరఖాస్తు చేసుకున్నారు.

స్థానికుల ఆందోళన

ఎన్నికల ముందు ప్రభుత్వం గ్రేటర్, శివారు నియోజకవర్గాల పరిధిలోని పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు అందజేసింది. అయితే జంగమ్మెట్‌లో నిర్మించిన ఇళ్లను మాత్రం పేదలకు కేటాయించలేదు. తాజాగా మూసీ రివర్ ఫ్రంట్ సుందరీకరణ ప్రాజెక్టులో ఇళ్లు కోల్పోతున్న వారిలో 180 మందికి జంగమ్మెట్‌లోని డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని అధికారులు నిర్ణయించడంతో స్థానిక పేదలు ఆందోళన చెందుతున్నారు. అద్దె చెల్లించలేక అవస్థలు పడుతున్న 72 కుటుంబాలు గత నెలలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను ఆక్రమించుకుని నివాసం ఉంటున్నారు. అధికారులు బాధితులకు ఇళ్ల పట్టా ఇచ్చినప్పటికి ఫ్లాట్ నెంబరు కేటాయించక పోవడంతో ఎవరికి నచ్చిన ఇంట్లోకి వారు చేరి పోయారు. అధికారులు తమను ఎప్పుడు ఖాళీ చేయిస్తారోనని వారు భయపడుతున్నారు. జంగమ్మెట్ రవీంద్రనాయక్ కాలనీలోని వాంబే పథకం కింద నిర్మించిన ఇళ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇందులో నివసిస్తున్న 36 కుటుంబాలను ఖాళీ చేయించి, వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. అయితే మూసీ నిర్వాసితుల కారణంగా స్థానికంగా నివసిస్తున్న ఇళ్లు లేని పేదలకు డబుల్ ఇళ్లు లభించని పరిస్థితి.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

– న్యూస్‌టుడే, కార్వాన్, జియాగూడ

? మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్ఏఎఫ్ఏ వర్సిటీ నుంచి మెహిదీపట్నం రైతుబజార్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. ఆసుపత్రులకు అత్యవసరంగా వెళ్లాలంటే సమయం వృథా అవుతోంది. **– ఆర్.శివశంకర్, మాసబ్‌ట్యాంక్, రోహిత్‌కుమార్, విజయనగర్‌కాలనీ**

✓ ట్రాఫిక్ రద్దీ తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తాం. **– బాలకృష్ణగౌడ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఆసిఫ్‌నగర్**



? మ్యాన్‌హోళ్ల నుంచి పూడిక తొలగించి తిరిగి వాటి పక్కనే వేస్తున్నారు. తిరిగి వాటిలోకి చేరే అవకాశం ఉంది. **– శివకుమార్‌యాదవ్, జియాగూడ**

✓ పూడిక తొలగించే చర్యలు చేపడతాం.
- సత్యనారాయణ, సెక్షన్ మేనేజర్, జియాగూడ

? జియాగూడ కురుమబస్తీ సమీపంలోని భుజంగరావు గల్లీలో ఇనుప విద్యుత్తు స్తంభం కిందిభాగంలో తుప్పుపట్టి ప్రమాదకరంగా ఉంది. **– లడ్డూ, కాలనీవాసి**

✓ ప్రమాదకర విద్యుత్తు స్తంభాన్ని మారుస్తాం.
– రియాజ్, ఏఈ, కార్వాన్

షూటింగ్‌లో గోల్కొండ విద్యార్థికి బంగారు పతకం

గోల్కొండ, న్యూస్‌టుడే: షూటింగ్‌లో గోల్కొండకు చెందిన విద్యార్థి సయ్యద్ మునావర్ హుస్సేన్ బంగారు పతకం సాధించారు. జిల్లా గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ పోటీలు గత నెలలో నిర్వహించారు. శనివారం విద్యార్థిని నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ అభినందించారు. విద్యార్థి తండ్రి సయ్యద్ అజర్ హుస్సేన్ ఉన్నారు.


సీపీతో సయ్యద్ మునావర్

ఓటమిపై మేధోమథనం చేసుకోకుంటే భారాస కనుమరుగే: వీహెచ్

హైదరాబాద్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడం మానుకొని ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామనే దానిపై మేధోమథనం చేసుకోవాలని భారాస నేతలకు పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు హితవు పలికారు. లేకుంటే భవిష్యత్తులో భారాస కనుమరుగు కావడం ఖాయమని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణలో అధికారం ఎందుకు కోల్పోయారు.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు ఎందుకు గెలవలేకపోయారో అనే విషయాలపై భారాస నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. హరీశ్‌రావు అంతరాత్మ ఉంటే గత సర్కారు చేసిన తప్పులేంటో ఆలోచన చేయాలన్నారు.

విద్యార్థినులు అధ్యాపకులుగా మారి..



గోల్కొండ: గోల్కొండలోని బీజేఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులు అధ్యాపకులుగా మారి పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ మాధవి, అధ్యాపకులు పాల్గొన్నారు.


రాంకోఠి మహాకాళి గుడిలో..


ముస్లింజంగ్‌పూల్ భూలక్ష్మీ దేవాలయం


అన్నపూర్ణాదేవి అలంకరణలో ఉప్పుగూడ మహాకాళి


ప్రత్యేక అలంకరణలో మేకలబండ నల్లపోచమ్మ

పాతబస్తీలో ఆధ్యాత్మిక శోభ

దేవీశరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానాలు జరిపారు. మీరాలంమండీలో గాజుల అంజయ్య ఆధ్వర్యంలో జాగరణ్ నిర్వహించారు.-న్యూస్‌టుడే, బృందం


సుల్తాన్‌బజార్ మోతీసింగ్ లేన్‌లో..


మీరాలంమండీలో...


సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయంలో లక్ష పుష్పార్చన


జంగమ్మెట్‌లో పూజలు

దళితులకు మత స్వేచ్ఛ కల్పించాలి


సమావేశానికి హాజరైన ప్రతినిధులు

బషీర్‌బాగ్: దళితులకు మత స్వేచ్ఛ కల్పించి ఉద్యోగ నియామకాలు, విద్యా, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం పెంచాలని మధ్యప్రదేశ్ విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ కె.బాబురావు డిమాండ్ చేశారు. 1950లో నాటి రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు రాజ్యాంగంలోని మౌలిక లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని, ఇది ప్రాథమిక హక్కులను హరించిందన్నారు. ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ ప్రధాన కార్యదర్శి రాధా మాథ్యూస్ అధ్యక్షతన శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించాలని సదస్సు నిర్వహించారు. బాబురావు మాట్లాడుతూ.. రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా దళితులను మత ప్రాతిపదికన వేరు చేసి విభజన సృష్టించడం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ.. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విషయమై కృషి చేస్తామని వెల్లడించారు. ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులు తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకెళ్లాలని కోరారు.

కేటీఆర్‌పై అసత్య ప్రచారం తగదు: భారాస


అబిడ్స్ ఠాణా ఎదుట ఫిర్యాదు పత్రాన్ని చూపిస్తున్న ఆశీష్‌కుమార్‌యాదవ్

గోషామహల్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పార్టీ సీనియర్ నేత, ఆశీష్ ఆయుష్ కేంద్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆశీష్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్, అబిడ్స్ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. అనంతరం అబిడ్స్‌లోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ అసత్య ప్రచారానికి పాల్పడటం తగదన్నారు.

నారీశక్తికి ప్రతీక రాణి దుర్గావతి

ఐఎస్ సదన్, న్యూస్‌టుడే: ధీర వనిత, నారీ శక్తికి ప్రతీక రాణి దుర్గావతి ఎంతో పరాక్రమశాలి అని వనవాసీ కళ్యాణ పరిషత్, మహానగర్ సహకార దర్శి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ అన్నారు. రాణి దుర్గావతి జయంతి సందర్భంగా శనివారం సరస్వతీనగర్ కాలనీలోని వైదేహి ఆశ్రమంలో ఉత్సవాలు నిర్వహించారు. ఆశ్రమ సేవా సమితి కార్యదర్శి ప్రకాశ్‌రావు, అధ్యక్షుడు సీతాకుమారి, సేవా భారతి దక్షిణ క్షేత్ర సేవ ప్రముఖ్ రామాచార్యులు పాల్గొన్నారు.

విద్యార్థులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డాగ్ బంగ్లా వద్ద గల ఎడ్యుకేషన్ ఛారిటబుల్ క్రిస్టియన్ ఫెలోషిప్ సెంటర్‌పై దాడి చేసి విద్యార్థులను గాయపర్చిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్రాంత అదనపు డీజీపీ కె.బాబురావు, సంఘాల నేతలు సుధీర్, ప్రభాకర్, సింగం విల్సన్, సీఏ డానియెల్, బెజవాడ రవీందర్, గడ్డం అశోక్, అరుణజ్యోతి, గొల్లపల్లి దయానందరావు తదితరులు మాట్లాడారు. సెప్టెంబరు 28న క్రిస్టియన్ ఫెలోషిప్‌లో కెరీర్ గైడెన్స్‌పై సదస్సు నిర్వహిస్తుండగా కొంత మంది మతం మార్పిడి చేస్తున్నారని ఆరోపిస్తూ మూకుమ్మడిగా దాడి చేశారని ఆరోపించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు.

ఫ్లోర్ కర్లింగ్ పోటీల్లో కాంస్య పతకాలు



బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 3 నుంచి 5 వరకు జరిగిన 3వ జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రం నుంచి మిక్స్‌డ్ డబుల్స్‌లో పాల్గొన్న వసంత మాధురి, టి.అనుదీప్‌రెడ్డిలు కాంస్య పతకాలు సాధించారని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు రొయ్యూరు సురేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఉమెన్స్ జట్టులో పాల్గొన్న వి.వసంత మాధురి, ఎం.నాగ అక్షయ, ఎం.లక్ష్మీ, చైతన్య, పద్మజలు రజత పతకాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు.

వెంకటస్వామి జయంతి

బషీర్‌బాగ్: కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతిని పురస్కరించుకుని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పీసీసీ మాజీ అధ్యక్షుడు వీహెచ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షుడు టి.కుమార్‌రావు నివాళులర్పించారు.


నివాళులర్పిస్తున్న చెరుకు రాంచందర్


కలెక్టరేట్‌లో.. అదనపు కలెక్టర్ కదిరివన్ తదితరులు

రూ.74 లక్షల నకిలీ సిగరెట్ల పట్టివేత.. ఒకరి అరెస్టు

మాదన్నపేట, న్యూస్‌టుడే: ఐటీసీ కంపెనీ బ్రాండ్‌కు చెందిన నకిలీ సిగరెట్లను విక్రయిస్తున్న ఒకరిని మాదన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. రూ.74 లక్షల విలువైన సిగరెట్ల కార్టూన్లు స్వాధీనం చేసుకున్నారు. మాదన్నపేట సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అన్వేష్ ఐపీఆర్ సర్వీసెస్ డిప్యూటీ మేనేజర్ చంద్రశేఖర్ ఆజాద్ ఫిర్యాదుతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. తమ కంపెనీకి చెందిన బ్రాండ్ సిగరెట్లని నమ్మించి నకిలీ సిగరెట్లను విక్రయించడంతో నష్టం వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. విశ్వసనీయ సమాచారంతో దక్షిణ తూర్పు మండలం డీసీపీ పాటిల్, ఏసీపీ వెంకన్ననాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించగా సైదాబాద్‌కు చెందిన పాతనేరస్థుడు మహమ్మద్ ఫైజల్(31) నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్నట్లు తెలిసింది. దాడులు నిర్వహించి రూ.51,17550 విలువైన 39 కార్టూన్ల నకిలీ గోల్డ్‌ఫ్లాక్ కింగ్‌సైజ్ సిగరెట్లు, రూ.23,47500 విలువైన 15 కార్టూన్లు గోల్డ్ ఫ్లాక్ నైట్ సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. శివరాంపల్లికి చెందిన మరో నిందితుడు మహ్మద్ హబీబుద్దీన్(35) పరారీలో ఉన్నాడు.

ముఖ్యమంత్రి చిత్రాల మార్ఫింగ్.. ఇద్దరి అరెస్టు

నారాయణగూడ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రాలను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న ఇద్దరిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బంజరుపల్లి, పెరుకపల్లికి చెందిన ప్రైవేటు ఉద్యోగి గడ్డం అనిల్‌కుమార్(27), రంగారెడ్డి జిల్లా కొందుర్గుకు చెందిన సెంట్రింగ్ కార్మికుడు కాశమోని రమేష్(48)లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సంబంధించిన చిత్రాలను మార్ఫింగ్ చేస్తూ.. అసభ్యకరమైన వ్యాఖ్యల్ని జోడించి 'కేటీఆర్ సేన రంగారెడ్డి' వాట్సాప్ గ్రూప్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నట్లు గుర్తించారు. ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు.


కాశమోని రమేష్


గడ్డం అనిల్‌కుమార్

మొక్కజొన్నలు అమ్ముతామని.. రూ.40 లక్షలు స్వాహా

నారాయణగూడ, న్యూస్‌టుడే: మొక్కజొన్నలను అమ్ముతామని నమ్మించి మోసం చేశారంటూ ఎర్రగడ్డకు చెందిన వ్యాపారి సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధితుడు దిల్లీలోని బయోకెమ్‌హెల్త్ అండ్ హైజెనిక్ కంపెనీ జేడీ జితేంద్రకు తనకు 150 టన్నుల మొక్కజొన్నలు కావాలని ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. అందుకు ట్రక్కుల వారీగా నగదు రూ.40లక్షలు చెల్లించాడు. కంపెనీవారు 40.8 టన్నుల మొక్కజొన్నలను రెండు ట్రక్కులలో తిరుపతికి పంపించాల్సి ఉంది. ట్రక్‌లో మొక్కజొన్న లోడ్ చేస్తున్నప్పుడు వీడియోకాల్‌లో నాసిరకం కనిపించింది. కానీ ట్రక్ తిరుపతికి చేరుకోలేదు. అలాగే మరో రెండు ట్రక్కులు రామాయంపేట్‌లో ఉందని చెప్పాడు. కానీ దాని జాడ తెలియలేదు. వెంటనే బాధితుడు జితేంద్రకు ఫోన్‌చేస్తే అందుబాటులో లేకుండా పోయాడు. చివరకు దిల్లీకి వెళ్లి కార్యాలయాన్ని సందర్శిస్తే.. రెండేళ్ల క్రితమే దుకాణం మూసేశారని తెలిసింది. బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.

కొరియర్ వచ్చిందని బెదిరించి.. రూ.24.58 లక్షల టోకరా

ఫెడెక్స్ కొరియర్‌లో నిషేధిత వస్తువులున్నాయని బెదిరించి నగదు స్వాహా చేశారంటూ విశ్రాంత ఉద్యోగి హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో శనివారం ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం. . సికింద్రాబాద్‌కు చెందిన ఓ విశ్రాంత ఉద్యోగికి ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్‌నంటూ ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. మీరు సుమారు 20 కిలోల డయాబెటిక్ డ్రగ్స్‌తో పాటు వంద గ్రాముల ఎండీఎంఏను ఫెడెక్స్ కొరియర్ ద్వారా ఇరాన్‌లోని డాక్టర్ ఆర్మాన్ అలీకి పార్సిల్ పంపించారని చెప్పాడు. బాధితుడు తాను పంపించలేదని చెప్పాడు. నార్కోటిక్ బ్యూరో ఇప్పటికే కేసు దర్యాప్తు మొదలుపెట్టిందని చెప్పాడు. ఆ తర్వాత సైబర్ క్రైమ్ డీసీపీ అంటూ ఫోన్ వచ్చింది. సుమారు ఆరు గంటల పాటు విచారణ పేరిట బాధితుడిని వేధించారు. చివరకు అతని వద్ద ఉన్న డబ్బుతో పాటు ఫిక్స్‌డ్ డిపాజిట్లు మొత్తాన్ని ఆర్‌బీఐ ఖాతాకు బదిలీ చేయాలని ఆదేశించారు. దాంతో బాధితుడు తన దగ్గరున్న రూ.24.58 లక్షలు నేరస్థుడు చెప్పిన ఖాతాకు బదిలీ చేసేశారు. ఆ తర్వాత మోసపోయినట్లు బాధితుడు గ్రహించాడు.

ట్రేడింగ్‌లో లాభాలు ఇప్పిస్తామని..

ట్రేడింగ్‌లో లాభాలు ఇప్పిస్తామని పెట్టుబడులు పెట్టించి రూ.5 లక్షలు దోచేశారంటూ నౌబత్‌పహాడ్‌కు చెందిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

పెట్టుబడి పేరిట.. పెట్టుబడుల పేరిట రూ.1.4 లక్షలు కొల్లగొట్టేశారంటూ సోమాజిగూడకు చెందిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

కస్టమర్ కేర్ ప్రతినిధినంటూ...

కొరియర్ కస్టమర్ కేర్ ప్రతినిధినంటూ రూ.2.34 లక్షలు మోసం చేశారంటూ నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

రాజేంద్రనగర్

• రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

ప్రభుత్వ బడి బలోపేతానికి గ్రామస్థుల తీర్మానం


సమావేశంలో పాల్గొన్న గ్రామస్థులు

చేవెళ్ల: కలిసికట్టుగా ప్రభుత్వ బడిని బలోపేతం చేద్దామంటూ దేవునిఎర్రవల్లి గ్రామస్థులు తీర్మానించారు. శనివారం పాఠశాలలో గ్రామస్థులు సమావేశమై ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దాలని నిర్ణయానికి వచ్చారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సామరంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కరికె శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా రమేష్, కోశాధికారిగా మాణిక్యంగౌడ్‌ను ఎన్నుకున్నారు. సొంతంగా వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, క్రీడాదుస్తులు, బూట్లు అందజేయాలని నిర్ణయించారు. ప్రధానోపాధ్యాయుడు రాములు, నాయకులు చంద్రయ్య, మాణిక్యరెడ్డి, జంగయ్యగౌడ్, శివయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

షాబాద్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం షాబాద్‌లో విశ్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు లింగప్ప, ప్రభాకర్, సాయన్న, నర్సింహులు, బ్రహ్మచారి, వెంకటయ్యలను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో వీరస్వామి, యాదగిరాచారి, లింగం, పెంటయ్య, నాగలింగం, బ్రహ్మచారి, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.


షాబాద్‌లో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా..

వైద్య విద్యార్థినికి రూ.లక్ష సాయం



చేవెళ్ల: పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కూతురు హిందు నీట్‌లో ప్రతిభ చాటి మెడిసిన్ ఫ్రీ సీటు సాధించడంపై చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి అభినందించారు. విద్యార్థిని చదువుల కోసం శనివారం రూ.లక్ష సాయం అందించారు. కార్యక్రమంలో భాజపా యువ నాయకుడు వైభవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తుల అందజేత

బండ్లగూడజాగీర్: పారిశుద్ధ్య కార్మికులకు బండ్లగూడజాగీర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి సొంత ఖర్చులతో దుస్తులు అందజేశారు. దసరా పండుగను పురస్కరించుకొని కార్మికులకు చీరలు, నగదు అందజేశానని తెలిపారు.

మణికొండ: కస్తూరి సత్తయ్య, నర్సమ్మ ఫౌండేషన్ ద్వారా శనివారం మణికొండ మున్సిపల్ సిబ్బందికి మున్సిపల్ ఛైర్మన్ కస్తూరి నరేందర్ నూతన దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, బాలరాజ్, జితేందర్ పాల్గొన్నారు.

పూల సాగు.. లాభాలు బాగు

★ చేవెళ్ల నియోజకవర్గంలో కనువిందు చేస్తున్న బంతి, చామంతి, గులాబీ సాగు ★ పండగ, శుభముహూర్తాల నేపథ్యంలో మార్కెట్‌లో డిమాండ్

చేవెళ్ల, న్యూస్‌టుడే: చేవెళ్ల నియోజకవర్గంలో పూల తోటలు కనువిందు చేస్తున్నాయి. విరబూసిన పూలు చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సంప్రదాయ పంటల సాగుతో లాభాలు లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా రైతులు ఇతర పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. కాలానుగుణంగా పంటలు సాగు చేస్తూ కొందరు రైతులు లాభాల బాట పడుతున్నారు. దసరా, దీపావళి సీజన్‌లో పూలకు డిమాండ్ ఉంటుందని గ్రహించిన కొందరు కర్షకులు పూల సాగు చేపట్టారు. ప్రస్తుతం పూలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉండటంతో సాగు చేసిన రైతుల్లో ఉత్సాహం నెలకొంది.


విరబూసిన బంతి పూలు

1200 ఎకరాల్లో పూల సాగు

నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, నవాబుపేట్ మండలాల పరిధిలో ఈసారి 1200 ఎకరాల్లో పూల తోటలు సాగు చేసినట్లు ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా బంతి, చామంతి, లిల్లీ, గులాబీ వంటి మార్కెట్‌లో డిమాండ్ ఉండే పూల రకాలను సాగు చేస్తున్నారు. జంట నగరాల్లోని పూల మార్కెట్లకు ఇక్కడి నుంచే ఎక్కువగా పూలను ఎగుమతి చేస్తున్నారు. కొందరు వ్యాపారులు రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి ఇతర జిల్లాల మార్కెట్లకు సైతం ఎగుమతి చేస్తుండటం విశేషం.

దీపావళి వరకూ డిమాండ్

ప్రస్తుతం దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు ప్రారంభమవడంతో పూలకు మంచి డిమాండ్ ఉంది. తర్వాత శుభ ముహూర్తాలు ఉండటంతో పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలు, వేడుకల సీజన్ ఉంది. దీపావళి, కార్తీకమాసం సందర్భంగా సైతం పూలకు మంచి ధర ఉంటుంది. ఈ నేపథ్యంలో దాదాపు 45 రోజుల వరకు పూలకు గిట్టుబాటు ధర దక్కుతుందని రైతులంటున్నారు. దశల వారీగా పూలు కోతకు వచ్చేలా రైతులు సాగు చేపట్టారు.


తెల్లచామంతి పంట

కేశంపేట, న్యూస్‌టుడే: ? దత్తాయపల్లి గ్రామంలో నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నాం. వర్షాలు పడుతుండటంతో పరిస్థితి సమస్య తీవ్రంగా ఉంది. – దత్తాయపల్లి గ్రామ ప్రజలు

✓ గ్రామంలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం మరమ్మతులు చేపట్టాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించాం. – కిష్టయ్య, ఎంపీవో, కేశంపేట

ఐటీ మంత్రికి వినతుల వెల్లువ


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న భాజపా నాయకులు. చిత్రంలో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

శంషాబాద్, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో శనివారం శంషాబాద్‌కు తొలిసారిగా వచ్చిన డి.శ్రీధర్‌బాబుకు స్థానిక సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు వెల్లువెత్తాయి. శంషాబాద్ పురపాలక సంఘం కార్యాలయ కొత్త భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్షకు పైగా జనాభా ఉన్న శంషాబాద్‌లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి గతంలోనే నిధులు మంజూరయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించాలని భాజపా నాయకులు విజ్ఞప్తి చేశారు. బహదూర్‌గూడ, కొత్వాల్‌గూడ, ఘాన్సిమియాగూడలో పెండింగ్‌లో ఉన్న పట్టాపాసు పుస్తకాలను పంపిణీ చేయాలని రైతులు కోరారు. పెరిగినధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలంటూ మున్సిపల్ కార్మికులు, మున్సిపల్ అధికారులు ఇష్టారాజ్యంగా పెంచిన మంచినీటి బిల్లులను మాఫీ చేయాలని కాంగ్రెస్ నాయకులతో కలిసి కౌన్సిలర్ సంజయ్ వినతి పత్రాలను అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులతో చర్చించి దశల వారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

ఉద్యోగుల హెచ్ఆర్‌ఏను అన్ని గ్రామాలకు వర్తింపజేయండి: యాదయ్య


ఉపాధ్యాయురాలికి జ్ఞాపిక అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల్లోని కొన్ని గ్రామాలకే ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏ వర్తిస్తుందని, డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు వర్తింపజేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం చేవెళ్లలో నిర్వహించిన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కూడా ఎమ్మెల్యే కోరారు. జిల్లాకు ప్రభుత్వం నుంచి రూ.540 కోట్లు మైనింగ్ నిధులు రావాల్సి ఉందని విడుదల చేసేలా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న జీవో 317 సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. పేద విద్యార్థులకు మంచి విద్య అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నవోదయ, ఆదర్శ పాఠశాలలు ఏర్పాటయ్యాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి గుర్తుచేశారు. త్వరలో కొత్త విద్యా విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టబోతుందని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లోనే ఇంటర్ విద్యను కొనసాగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందని, అలాంటి వారి శ్రమకు తగిన విధంగా గుర్తింపు ఇచ్చి గౌరవించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు గురుతర బాధ్యతతో పని చేయాలని కోరారు. ఉపాధ్యాయులు మరింత చిత్తశుద్ధితో పని చేసి ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి కోరారు. సదస్సుకు నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, నవాబుపేట మండలాలకు చెందిన 1300 మందికి పైగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు హాజరవగా వారిని ఎమ్మెల్యే యాదయ్య సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సత్యనారాయణరెడ్డి, భీంభరత్, వసంతం, దర్శన్, మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, పట్నం రాంరెడ్డి, మాలతి, శైలజ, పెంటయ్యగౌడ్, కృష్ణారెడ్డి, ఆర్డీవో సాయిరాం, తహసీల్దారు కృష్ణయ్య, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కాకా నిరంతర కృషి


నివాళులర్పిస్తున్న కస్తూరి నరేందర్, ప్రదీప్‌కుమార్

మణికొండ, నార్సింగి, న్యూస్‌టుడే: పేద ప్రజల అభ్యున్నతి కోసం గడ్డం వెంకటస్వామి (కాకా) నిరంతరం కృషి చేశారని మణికొండ మున్సిపల్ ఛైర్మన్ కస్తూరి నరేందర్, నార్సింగి మున్సిపల్ ఛైర్‌పర్సన్ నాగపూర్ణ అన్నారు. కాగా జయంతిని పురస్కరించుకుని ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మణికొండలో జరిగిన వేడుకల్లో కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, డీఈ సాయిశివ, ఏఈఈ సంజయ్, టీపీఓ సంతోష్‌సింగ్, నార్సింగి వేడుకల్లో కమిషనర్ క్రిష్ణమోహన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగల సాయన్న జీవితం ఆదర్శనీయం


చేవెళ్లలో నివాళులర్పిస్తున్న బొర్రా జ్ఞానేశ్వర్

చేవెళ్ల: పండుగల సాయన్న జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. చేవెళ్లలో సాయన్న విగ్రహావిష్కరణ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భీంభరత్, బైరిమోని మల్లేష్, మల్లేష్, నర్సింహులు, లింగం, శ్రీనివాస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి డబుల్ ఇళ్ల వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం

‘ఈనాడు’ కథనానికి స్పందన


పొక్లెయిన్‌తో డ్రైనేజీ పైపులైన్ పనులు చేస్తూ..

నార్సింగి, న్యూస్‌టుడే: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడక గదుల గృహసముదాయం వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను మున్సిపల్ అధికారులు కృషి చేస్తున్నారు. ఈ సమస్యపై శుక్రవారం ‘ఈనాడు’లో ‘రెండు పడకగదుల ఇళ్ల రోడ్డుపై మురుగు’ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ క్రిష్ణమోహన్‌రెడ్డి. డ్రైనేజి పైపులైన్ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని ఏఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. దీంతో 450 డయా పైపు, 150 మీటర్ల పొడవు పైపులైన్ వేయడానికి సమారు రూ.10లక్షలతో అంచనాలు రూపొందించి అందజేశారు. ఈ మేరకు వెంటనే పనులు చేపట్టేందుకు అధికారులు అనుమతించారు. దీంతో శనివారం పైపులైన్ నిర్మాణ పనులు మొదలుపెట్టారు. నాలుగు రోజుల్లో పనులు పూర్తి చేయిస్తామని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

నిరుపేదల ఆకలి తీర్చడం అద్భుతం: వీర్లపల్లి


రూ.10కే భోజనం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: నిరుపేదలకు నిత్యం నామమాత్రం రుసుముతో ఆకలి తీర్చడానికి చేస్తున్న కార్యక్రమం అద్భుతమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌లోని విజయనగర్‌కాలనీలో ఉపాధ్యాయవారధి (అన్నపూర్ణాలయం) రూ.10కే భోజనం కార్యక్రమ ద్వితీయవార్షికోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భోజనాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమ నిర్వాహకులతోపాటు ఇందుకు సహకరిస్తున్న దాతలు అభినందనీయులని అన్నారు. విశ్రాంత జీవితంను నిరుపేదల ఆకలి తీర్చడానికి ఉపయోగిస్తున్న ఉపాధ్యాయులతోపాటు బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు సురేష్‌కుమార్, ఆశంబాబు, బుచ్చయ్య, క్రాంతికుమార్, పాతూరి బ్రహ్మయ్య, బద్య, రమేష్, వెంకటయ్యతోపాటు దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో శ్యాంసుందర్‌రెడ్డి, విశ్వం, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్: పూజించే మార్గాలు ఏవైనా, ప్రార్థించే మతాలు ఏవైనా అందరి గమ్యం ఆధ్యాత్మికత ద్వారా శాంతిని పెంచడమేనని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌లో మక్కా యాత్రకు బయలుదేరుతున్న కాంగ్రెస్ సీనియర్‌నేత మహ్మద్ అలీఖాన్ బాబర్‌ను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నేతలు మన్సూర్ అలీఖాన్, ఎండీ ఖాజాపాష నిర్వహించిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

★ నిరుపేదల దైవంగా జి.వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. కాకా జయంతిని పురస్కరించుకుని పట్టణ ప్రభుత్వ కార్యాలయంలో ఆయనకు నివాళులర్పించారు. కార్యక్రమంలో చెన్నయ్య, తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, దంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళే కుటుంబ పెద్దగా డిజిటల్ కార్డు

కొత్తూరు, న్యూస్‌టుడే: మహిళే కుటుంబ పెద్దగా డిజిటల్ కార్డులు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు పురపాలక కేంద్రంలోని నాలుగో వార్డులో పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగుతున్న రేషన్ కార్డుల కుటుంబ డిజిటల్ సర్వేను శనివారం ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో భారాస సర్కారు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ఒక్కో అవసరానికి ఒక్కో కార్డు వాడకుండా అన్ని ఒకే కార్డులో వచ్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ కార్డుకు శ్రీకారం చుట్టబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సుదర్శన్‌గౌడ్, దేవేందర్, మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, నవీన్ చారి, మ్యాదరి శ్రీను, తేజ పాల్గొన్నారు.

తాత్కాలిక అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తూరు: జేపీ దర్గా శివారులోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో తాత్కాలిక పద్ధతిన అధ్యాపకుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ బాలాజీ శనివారం తెలిపారు. పీజీటీ సోషల్, పీజీటీ ఫిజికల్ సైన్స్, జేయల్ ఎకనామిక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తిగలవారు ఈ నెల 8 లోపు ధ్రువీకరణ పత్రాలతో నేరుగా విద్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపుదాం: పీవీఆర్


సభ్యత్వ నమోదులో పాల్గొన్న విష్ణువర్దన్‌రెడ్డి

కొందుర్గు, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దామని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సభ్యత్వ నమోదులో భాగంగా శనివారం కొందుర్గు మండలంలో విశ్వనాథ్‌పూర్, తంగెళ్లపల్లిలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ స్థాయిలో విరివిగా సభ్యత్వాలు నమోదు చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి, శివారెడ్డి, గోపాల్, పవన్, రామకృష్ణ, రఘునాథ్‌రెడ్డి, మల్లారెడ్డి, సత్తయ్య, శివరాములు పాల్గొన్నారు.

కేశంపేట: భాజపా మండల అధ్యక్షుడు రొల్ల రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో కేశంపేట మండలం మంగలగూడెంలో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర సర్కారు వివిధ పథకాల ద్వారా నిధులను అందిస్తోందని, వీటిని ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, అంజనేయులు, విజయ్‌కుమార్‌రెడ్డి, పవన్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడు చౌదరిగూడెం: భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అనిల్, రామ్, లక్ష్మణ్, రామకృష్ణ, ప్రశాంత్, కిషోర్ పాల్గొన్నారు.

సీఎంపై తప్పుడు పోస్టు పెట్టిన వ్యక్తి రిమాండ్

కొందుర్గు, న్యూస్‌టుడే: షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రీ కాశమోని రమేశ్‌ను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సామాజిక మాధ్యమం(వాట్సప్)లో అనుచిత పోస్టులు పెట్టాడనే కారణంతో అతడిపై సైబర్ నేరాల చట్టం కింద కేసు నమోదు చేశారు. శనివారం ఆయన్ను నాంపల్లి కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించింది.

అన్నపూర్ణదేవిగా అమ్మవారి దర్శనం


షాబాద్ మండలం తాళ్లపల్లిలో..


నందిగామలో పూజల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి


కొత్తూరులో సామూహిక కుంకుమార్చనలో మహిళలు


కాటేదాన్‌లోని పద్మశాలిపురం భూలక్ష్మమ్మ ఆలయంలో

కొత్తూరు, నందిగామ, షాబాద్, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడోరోజైన శనివారం అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. దేవాలయాలతో పాటు కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల అన్నప్రసాద వితరణ చేపట్టారు. నందిగామలో ఏర్పాటు చేసిన మండపం వద్ద షాద్‌నగర్‌కు చెందిన రవికుమార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. కొత్తూరులో అంభాభవాని సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు.

భూములు అన్యాక్రాంతమైనా పట్టింపు లేదా?


మాట్లాడుతున్న శ్రీరాంనాయక్

చేవెళ్ల, న్యూస్‌టుడే: కొండకల్ తండాలో పేద గిరిజనులకు చెందిన భూములు అన్యాక్రాంతమవుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం నాయక్ అన్నారు. శనివారం కొండకల్ తండాలో ఆయన పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. తాము దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములను స్థిరాస్తి వ్యాపారులు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయనకు తెలిపారు. తమ భూములపై ఇతరులకు హక్కులు కల్పిస్తూ పట్టాలిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తే భారీ అవకతవకలు బయటపడతాయన్నారు. అనంతరం శ్రీరాంనాయక్ మాట్లాడుతూ.. పేదల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ఈ విషయాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని భాజపా జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు నాయక్, పలు పార్టీల నాయకులు జగదీష్, రుద్రకుమార్, దేవేందర్, రవి, ప్రతాప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బీర్ల సురేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాల దగ్ధం

మొయినాబాద్: షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి గృహోపకరణాలు, నగదు దగ్ధమైన ఘటన మొయినాబాద్ మండలం మేడిపల్లిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ జి.పవన్‌కుమార్‌రెడ్డి వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కావలి యాదయ్య, కుటుంబసభ్యులతో కలిసి శనివారం ఉదయం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో ఇంట్లోని విద్యుత్తు పరికరాల్లో మంటలు రేగి సమీపంలోని బీరువాలు, ఫ్రిజ్, టీవీ, దుస్తులు, బీరువాలో దాచిన రూ.40 వేల నగదు కాలిపోయాయి.

వామ్మో.. వాయు కాలుష్యం!



నందిగామ, కొత్తూరు మండలాల శివారులో ఏర్పాటు చేసిన కేశ్రీ ఐరన్ పరిశ్రమ నిర్వాహకులు ఆకాశం మేఘావృతమైతే చాలు విచ్చలవిడిగా వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తున్నారు. దీంతో కాలుష్యపు పొగ పచ్చని పంట పొలాలను కమ్మేయడంతోపాటుగా.. చుట్టుపక్కల నివాసముంటున్న ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ముడుపుల మత్తులో ఉంటూ పరిశ్రమపై చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

–న్యూస్‌టుడే, నందిగామ

చిత్తూ చిత్తూల బొమ్మ.. శివుడీ ముద్దుల బొమ్మ

బండ్లగూడజాగీర్, నార్సింగి, చేవెళ్ల, న్యూస్‌టుడే: బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం పలు కళాశాలల్లో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు సందడి చేశారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ దుస్తులతో పాటలు పాడి దాండియా నృత్యం చేశారు. అనంతరం నీటి కొలనుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.


విజ్ఞాన్ కళాశాలలో బతుకమ్మలతో..


చేవెళ్లలోని వివేకానంద కళాశాలలో..


గండిపేట ఎంజీఐటీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు

లారీ బోల్తాపడి వ్యక్తి మృతి

చేగుంట: ఇనుప సామగ్రితో వెళ్తున్న వాహనం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని బోల్తాపడటంతో అందులో కూర్చున్న వ్యక్తి మృతిచెందిన ఘటన మెదక్ జిల్లా చేగుంట వద్ద శనివారం జరిగింది. చేగుంట ఎస్సై చైతన్యరెడ్డి తెలిపిన వివరాలు.. కర్నూలుకు చెందిన మంత్రియల్ల నాగయ్య (43).. రాజేంద్రనగర్ శివరాంపల్లిలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. అడ్డాకూలీగా పనులు చేస్తుంటాడు. గురువారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో పాత ఇనుమ సామాను తీసుకొచ్చేందుకు చిన్నలారీలో బయలుదేరాడు. రాత్రి అక్కడి నుంచి డ్రైవర్‌తో తిరిగి వస్తున్నారు. చేగుంట జాతీయ రహదారి బైపాస్ వంతెన వద్ద డ్రైవర్ అతివేగంగా నడిపి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టడంతో లారీ బోల్తాపడింది. క్యాబిన్‌లో కూర్చున్న నాగయ్య కింద పడటంతో తీవ్రంగా గాయపడి మృతిచెందాడు.

‘సక్రమంగా అందని పోషకాహారం’

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: షాద్‌నగర్ పురపాలికలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సమయానుకూలంగా పోషకాహారం పంపిణీ చేయడం లేదని భాజపా నాయకుడు మఠం రుషకేష్ ఆరోపించారు. అప్పుడప్పుడు చాలీచాలని విధంగా పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. ఐసీడీఎస్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

మహేశ్వరం

•మహేశ్వరం •ఇబ్రహీంపట్నం •కల్వకుర్తి

ప్రశంసా పత్రాల అందజేత



పెద్దఅంబర్‌పేట్ న్యూస్‌టుడే: ఆగస్టు 7న రవీంద్ర భారతిలో జరిగిన ప్రజా కళల పండగ సందర్భంగా కళాకారులకు అందజేయాల్సిన ప్రశంసా పత్రాలను శనివారం కుంట్లూర్‌లోని ఆర్‌ఎన్‌ఆర్ కాలనీలో ఆయా కళాకారులకు పజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, నాయకులు ముత్యాల యాదిరెడ్డి అందజేశారు.

గడ్డిఅన్నారం మార్కెట్ అభివృద్ధికి కృషి



మధుసూదన్‌రెడ్డిని సత్కరించి ఓ అభిమాని అందజేసిన జ్ఞాపికను ఇస్తున్న సీతక్క

అబ్దుల్లాపూర్‌మెట్: గడ్డిఅన్నారం మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని ఛైర్మన్ చిలక మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవీ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛైర్మన్ మధుసూదన్ రెడ్డికి ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గండిమైసమ్మ ఆలయం వద్ద పాలకవర్గాన్ని కలిసి అభినందించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, బి.దయానంద్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడారు. డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూమిలో మట్టి పక్కదారి

మహేశ్వరం, న్యూస్‌టుడే: సహజ వనరులను దోచుకోవడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమార్కులు యథేచ్ఛగా సహజ సంపదను తరలిస్తున్నారు. మండలంలోని తుమ్మలూరులోని సర్వే నం.315 ప్రభుత్వ భూమితోపాటు, గంగారం సర్వే నం.80లోని అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో ఈ దందా జరుగుతోంది. ప్రధానంగా మొరం, ఎర్రమట్టి తవ్వకాలు ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు తరలింపు యథేచ్ఛగా సాగుతోంది. వనరులను విధ్వంసం చేస్తున్న అక్రమార్కులు అందినకాడికి దోచుకుంటున్నారు. వాల్టా చట్టం ఉల్లంఘన జరుగుతున్నా.. పట్టించుకునే వారు కరవయ్యారు. అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మైనింగ్‌శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి ఉంది.



తుమ్మలూరు ప్రభుత్వ భూమిలో ఎర్రమట్టి తవ్వగా ఏర్పడిన గుంతలు

వెంచర్లకు తరలింపు..

మహేశ్వరం మండలంతో పాటు తుక్కుగూడ పురపాలిక పరిధిలో పలు వెంచర్లలో ఇళ్ల నిర్మాణాలు, పరిశ్రమలకు విక్రయిస్తున్నారు. రైతులకు నామమాత్రపు నగదు చెల్లించి యంత్రాలతో తవ్వకాలు జరపడంతో లోతైన గుంతలు ప్రమాదకరంగా మారుతున్నాయి. రోజుకు 150కి పైగా టిప్పర్లు ఇక్కడి నుంచి మట్టి, మొరంను తరలిస్తున్నాయి. మట్టి టిప్పర్‌కు రూ.5 నుంచి 8 వేలకు విక్రయిస్తుండగా, మొరం టిప్పర్‌కు రూ.5 వేలకు అమ్ముకుంటున్నారు.

ప్రమాదకరంగా గుంతలు..

తుమ్మలూరు గుట్టతో పాటు అసైన్డ్ భూముల్లో సుమారు 15 మీటర్ల లోతు వరకు గోతులు తవ్వారు. అక్కడే ఉన్న పలుగురాళ్ల గుట్టకు సంబంధించిన మొరం అక్రమార్కులు ఇష్టారీతిన తవ్వేశారు. రూ.కోట్లు కూడబెట్టిన సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామ యువకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది.

మూడు టిప్పర్లు స్వాధీనం.. కేసు నమోదు

తుమ్మలూరులో మట్టి అక్రమ తవ్వకాలపై మహేశ్వరం ఎస్సై మధుసూదన్ ఇటీవల దాడులు నిర్వహించారు. అక్కడ ఉన్న మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు. ఇక్కడ గతంలో మూడు సార్లు ఎస్‌వోటీ దాడులు చేసి వారిపై కేసులు నమోదు చేసిన తర్వాత నాలుగు రోజులు దందాను నిలిపేసి తిరిగి కొత్త ప్రాంతం నుంచి మట్టి, మొరాన్ని తరలిస్తున్నారు. మట్టి దందా మాఫియాకు స్థానిక నాయకులు, విధులు అధికారుల మద్దతుతోనే ఇలా జరుగుతుందని ఆయా గ్రామాల యువకులు చెబుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీరాజ్, మైనింగ్, నీటిపారుదలశాఖ, పోలీసు యంత్రాంగం స్పందించి అక్రమ మట్టి తరలింపునకు నిలిపివేయడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

బాలాపూర్: తెలంగాణ వైష్ణవ సేవా సంఘం నూతన పాలకవర్గం శనివారం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా చక్రవర్తుల కృష్ణమాచార్యులు, గౌరవాధ్యక్షుడిగా జగన్మోహనాచార్యులు, ఉపాధ్యక్షులుగా ఎస్.నర్సింహాచార్యులు, సి.మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా వి.రామమోహనాచార్యులు, కోశాధికారిగా కె.నర్సింహాచార్యులు, సంయుక్త కార్యదర్శిగా వి.శ్రీనివాసాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఆలయ కమిటీ బాధ్యతల స్వీకరణ



అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లిలోని స్వయంభు స్వర్గగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కమిటీ పాలకవర్గం శనివారం బాధ్యతలు స్వీకరించింది. ఛైర్మన్‌గా రాజు, వైస్‌ఛైర్మన్‌గా చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లుగా గ్యార దివ్య, నిరుడి రాజు, చెట్టిగారి రాజేష్, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఆలయ అర్చకులు గోవర్ధనం నవీన్‌కుమార్‌లతో దేవాదాయ శాఖ అధికారి ప్రణీత్ ప్రమాణ స్వీకారం చేయించారు.

న్యూస్‌టుడే, సరూర్‌నగర్, మీర్‌పేట, కందుకూరు

? సరూర్‌నగర్ డివిజన్‌లోని చెరకుతోట కాలనీలో వీధి శునకాల బెడద ఎక్కువగా ఉంది. – శీనయ్య, చెరకుతోట కాలనీ

✓ ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – సుజాత, ఉప కమిషనర్, సరూర్‌నగర్ సర్కిల్.

? మీర్‌పేట కార్పొరేషన్‌లోని రైతు బజార్ చౌరస్తా నుంచి బడంగ్‌పేట వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వర్షాలకు బీటీ కొట్టుకుపోయింది. – వై.రాజేందర్‌రెడ్డి, ప్రశాంతిహిల్స్

✓ వీలైనంత త్వరగా రహదారి మరమ్మతులు చేపడతాం. – దుర్గదీప్‌లాల్, మేయర్, మీర్‌పేట కార్పొరేషన్

? కందుకూరు-యాచారం దారిలో మీర్‌ఖాన్‌పేట బ్రిడ్జి సమీపంలో అసంపూర్తి రోడ్డు పనులతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. – కృష్ణ కురుమిద్ద

✓ ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతాం. – రవి ఏఈ ఆర్‌అండ్‌బీ

కడ్తాల్‌లో మంత్రి పొంగులేటి పర్యటన 7న

ఆమనగల్లు: కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ నెల 7న రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం తెలిపారు. కడ్తాల్ మండలం కేంద్రంలో కొత్తగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం భవనం ప్రారంభిస్తారని తెలిపారు. కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

రుణమాఫీపై ధర్నా చేసే అర్హత భారాసకు లేదు



కందుకూరులో కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, జంగారెడ్డి

కందుకూరు, న్యూస్‌టుడే: రైతు రుణమాఫీపై మాట్లాడే అర్హత, ధర్నా చేయడం మాజీ మంత్రులు కేటీఆర్, సబితారెడ్డిలకు లేదని కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు జంగారెడ్డి అన్నారు. శనివారం కందుకూరులో వారు మాట్లాడుతూ.. గత భారాస ప్రభుత్వంలో రూ.లక్ష వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పిన పాలకులు 50 శాతం మందికి కూడా రుణమాఫీ చేయలేదన్నారు. ప్రతాప్‌రెడ్డి, భూపాల్, శ్రీధర్, లచ్యా నాయక్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామికి ఘన నివాళి

పెద్దఅంబర్‌పేట్, న్యూస్‌టుడే: పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కార్యాలయంలో దివంగత నేత జీ.వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఛైర్‌పర్సన్ పండుగల జయశ్రీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ పాల్గొన్నారు.



పెద్దఅంబర్‌పేట్ పురపాలిక కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఛైర్‌పర్సన్ పండుగల జయశ్రీ

బాలాపూర్, న్యూస్‌టుడే: గడ్డం వెంకటస్వామి పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత కొనియాడారు. బడంగ్‌పేట కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ జి.రఘు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేటలో నివాళులర్పిస్తున్న మేయర్ పారిజాత తదితరులు

ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: జూలై నెలలో రంగారెడ్డి జిల్లాలో బదిలీలు, పదోన్నతులు పొందిన 15వందల మందికి పైగా ఉపాధ్యాయులకు నేటికి వేతనాలు జమకాలేదని తెలంగాణ పీఆర్టీయూ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి సత్తారి రాజిరెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు రావల్సిన వేతనాలు రాకపోవడంతో ఇంటి అద్దెలు, నెలసరి వాయిదాలు కట్టలేక లోన్ డిపాల్టర్లుగా మారిపోతున్నారని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి దసరా పండగ కంటే ముందుగానే వేతనాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

హైడ్రాతో పేదల జీవితాల్లో కల్లోలం

మంచాల, న్యూస్‌టుడే: హైడ్రా పేరుతో ప్రభుత్వం పేదల జీవితాల్లో కల్లోలం సృష్టించిందని భారాస జిల్లా నాయకులు బత్తుల మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఏదో బాగు చేస్తారని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే పేదల కన్నీళ్లు చూస్తున్నారన్నారు. హైడ్రా బాధితులకు భారాస అండగా ఉంటుందని అన్నారు.

మీర్‌పేటలో భాజపా సభ్యత్వ నమోదు



తిరుమలహిల్స్‌లో సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న సంజయ్, లక్ష్మీనారాయణ

మీర్‌పేట న్యూస్‌టుడే: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలో సిర్లాహిల్స్, తిరుమలహిల్స్ తదితర కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ భిక్షపతిచారి ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి సంజయ్ గణాటి, జిల్లా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. మీర్‌పేట భాజపా ఫ్లోర్ లీడర్ కె.గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ భీమ్‌రాజ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సోమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై దాడి చేసిన వారిని శిక్షించాలి



మాట్లాడుతున్న విశ్రాంత అదనపు డీజీపీ బాబురావు

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం డాగ్ బంగ్లా వద్ద గల ఎడ్యుకేషన్ ఛారిటబుల్ క్రిస్టియన్ ఫెలోషిప్ సెంటర్‌పై దాడి చేసి విద్యార్థులను గాయపర్చిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్రాంత అదనపు డీజీపీ కె.బాబురావు, సంఘాల నేతలు సుధీర్, ప్రభాకర్, సింగం విల్సన్, సీఏ డానియెల్, బెజవాడ రవీందర్, గడ్డం అశోక్, అరుణజ్యోతి, గొల్లపల్లి దయానంద్‌రావు తదితరులు మాట్లాడారు. సెప్టెంబరు 28న క్రిస్టియన్ ఫెలోషిప్‌లో కెరీర్ గైడెన్స్‌పై సదస్సు నిర్వహిస్తుండగా కొంత మంది మతం మార్పిడి చేస్తున్నారని ఆరోపిస్తూ మూకుమ్మడిగా దాడి చేశారని ఆరోపించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు.

భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రులు



ఆర్కేపురం: గరుడ వాహనంపై కొత్తపేట సంతానలక్ష్మీ



కుర్తాళం ఆర్కేపురం ప్రత్యంగిరా అమ్మవారు



ఆదిభట్ల: మంగళపల్లి పటేల్‌గూడలోని అమ్మవారి మండపంలో కుంకుమార్చనలో మహిళలు



నందివనపర్తి జ్ఞానసరస్వతి ఆలయంలో ..



ఇబ్రహీంపట్నం ఈశ్వర ఆంజనేయస్వామి ఆలయంలో..



ఆమనగల్లు కన్యకాపరమేశ్వరీదేవీ ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న ఆచారి, ఆర్యవైశ్యులు



తుర్కయంజాల్ హనుమాన్ ఆలయంలో ..



బడంగ్‌పేటలో అన్నపూర్ణదేవీ అలంకరణలో అమ్మవారు



మహేశ్వరంలో గాయత్రిదేవిగా అమ్మవారు



రావిర్యాలలో సూర్యగిరిరేణుక ఎల్లమ్మ ఆలయంలో..

జిల్లాలో 1,28,870 ఎకరాలు వరిసాగు



కర్కలపహాడ్‌లో వరిని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు

ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లాలో వానాకాలం సీజన్‌లో 1,28,870 ఎకరాల్లో వరిపంట సాగుచేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు తెలిపారు. కడ్తాల్ మండలం కర్కలపహాడ్‌లో వ్యవసాయశాఖ చేపట్టిన పంటల నమోదును శనివారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ. . జిల్లాలో పంటలసాగు వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో 1,28,870 ఎకరాల్లో వరిపంట సాగవుతుందని 2,96,000 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో 78 శాతం దొడ్డు రకాలు సాగుచేయడంతో 22 శాతం దిగుబడి వస్తుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారిణీ శ్రీలత, ఏఈవోలు రమేష్, అభినవ్, రైతులు పాల్గొన్నారు.

ఆగివున్న లారీని ఢీకొట్టి.. ద్విచక్రవాహనదారుడి మృతి

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: రోడ్డు పక్కన ఆగివున్న లారీని ఓ ద్విచక్రవాహన దారుడు ఢీకొట్టి అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు, ఆదిభట్ల పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన జాజుల హరీశ్(28) శనివారం రాత్రి నగరం నుంచి ఇబ్రహీంపట్నం వైపు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా.. మన్నెగూడ వద్ద రోడ్డు పక్కన ఆగివున్న లారీని వెనక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

మైనింగ్ వ్యాపారిపై దాడి.. నలుగురిపై కేసు

కడ్తాల్ (ఆమనగల్లు), న్యూస్‌టుడే: కారులో వెళ్తున్న మైనింగ్ వ్యాపారిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, కడ్తాల్ సీఐ శివప్రసాద్, వెల్దండ పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం రేమద్దులకు చెందిన పిట్ల కతాల్ అనే వ్యక్తి ప్రస్తుతం హైదరాబాద్ కొండాపూర్‌లో నివాసముంటున్నాడు. కడ్తాల్ మండలం సాలార్‌పూర్ శివారులో కొంతమంది వాటాదారులతో కలిసి మైనింగ్ వ్యాపారం చేస్తున్నాడు. వెల్దండ మండలం చొక్కన్నపల్లికి చెందిన ఈదులపల్లి జంగయ్య అనేవ్యక్తి తన ఇటాచీ యంత్రాన్ని కడ్తాల్ వద్ద జరుగుతున్న మైనింగ్ పనులు చేయటానికి కతాల్‌కు లీజుకు ఇచ్చారు. కతాల్ కొంతకాలంగా జంగయ్యకు లీజు డబ్బులు ఇవ్వకపోవడంతోపాటు ఇటాచీ యంత్రాన్ని అప్పగించకపోవడంతో జంగయ్య వెల్దండ ఠాణాలో కతాల్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో వెల్దండ పోలీసులు కతాల్‌పై కేసు నమోదు చేశారు. ఈ కేసుపై శనివారం కతాల్ వెల్దండ ఠాణాకు వెళ్లి తిరిగి వస్తుండగా కడ్తాల్ టోల్ ప్లాజా వద్దకు చేరుకొనే సమయంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు కతాల్ కారుపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. అతని కారులోంచి కతాల్‌ను బయటకు లాగి తమ కారులో ఎక్కించుకుని కొట్టుకుంటూ ఆమనగల్లు వైపు తీసుకెళ్లారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండకు సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వద్ద వదిలేసి వెళ్లిపోయారు. వెంటనే కడ్తాల్ ఎస్సై వరప్రసాద్ తమ సిబ్బందితో ఆసుపత్రి వద్దకు చేరుకొని కతాల్‌ను హైదరాబాద్ మాదాపూర్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కతాల్ చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై కతాల్ కుమారుడు పిట్ల శ్యామ్‌కుమార్ తన తండ్రిపై బద్రియాదవ్, నిజాం అనే వ్యక్తులతోపాటు మరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డట్లు కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్యామ్‌కుమార్ ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

అంబులెన్స్‌లో వేర్వేరు సమయాల్లో ముగ్గురు గర్భిణుల ప్రసవం

ఆమనగల్లు : ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లో శుక్రవారం రాత్రి ప్రసవానికి తరలిస్తుండగా ఒకే అంబులెన్స్‌లో వేర్వేరు సమయాల్లో ముగ్గురు గర్భిణులు పండంటి శిశువులకు జన్మనిచ్చారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ప్రేమలతను రాత్రి 7గంటలకు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ప్రసవించి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఆమనగల్లు పురపాలక సంఘం విఠాయిపల్లికి చెందిన దివ్యను రాత్రి 10 గంటలకు హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా కందుకూరు సమీపంలోకి చేరుకోగానే అంబులెన్స్‌లోనే ప్రసవించి మగశిశువుకు పురుడుపోసింది. కడ్తాల్ మండలం గానుగుమర్లతండాకు చెందిన అఖిలను అర్ధరాత్రి 2 గంటలకు హైదరాబాద్‌లోని కోఠి ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ప్రసవించి మగ శిశువుకు జన్మనిచ్చింది. ముగ్గురు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ అంబులెన్స్‌లో ప్రసవం చేసిన ఈఎంటీ రమేష్‌బాబు, పైలెట్ చంద్రశేఖర్‌ను వైద్యులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

సందడిగా బతుకమ్మ ఉత్సవాలు



నాగారం శ్రీవిద్యావికాస్ హైస్కూల్లో..



ఆర్కేపురంలోని శివాని మహిళా కళాశాలలో..

IN THE COURT OF THE HONBLE PRINCIPAL DISTRICT JUDGE, R.R.DISTRICT, AT:: L.B.NAGAR
I.A. No.1314 OF 2024
in
ASSR. No. 4056 OF 2024

Between:
Gonnoju Sharada. ...Petitioner/Appellant
And
T.S.Mohan and others ...Respondents/Respondents

To,
1. T.S.Mohan, S/o. Late T.Seshadri Iyengal Age: 68 years, Occ: House Hold, R/o. Plot No.18, Subramanya Nagar Colony, Saidabad. (Respondent No.1)
2. Narsimha Reddy, S/o Hanmanth Reddy, R/o Flat No. 303, Kumara Ratnam Enclave, Tarnaka, Secundrabad. (Respondent No.2)
3. N.Bala Swamy, S/o. Brahmaiah, R/o. H.No. 10-59/1, Prashanti Nagar, Balapur X Road, Ranga Reddy District, Telangana State -500097. (Respondent No.3)

The above named Petitioner/ Appellant has filed above appeal against the order of the Hon'ble III Addl. Junior Civil Judge, R.R. District at L.B.Nagar in OS No.292 of 2018. The above I.A.No.1314 of 2024 in ASSR No.4056 of 2024 is posted on 22.10.2024. The above named Respondent No.1 to 3 are hereby directed to appear before the Hon'ble Principal District Judge, R.R.District at L.B.Nagar on 22.10.2024 at 10.30 am by person or through your pleader, failing of which the matter will be decided on merits.

#BY ORDER OF THE COURT#
M/s. B.SRINIVASULU,
Asma Begum Associates & Advocates
C/o. Flat No.211, Santhosh Plaza Apartments, N.S.Road, Vinay Nagar Colony, Saidabad, Hyderabad-500 059 Cell No.98490 97394

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT KHAMMAM
O.S.No. 76 / 2022

Between:
Bandaru Ravinder Reddy S/o. Chandra Reddy, Age:35, R/o. Kakaravai Village, Thirumalayapalem Mandal, Khammam District. .. Petitioner/Plaintiff
And
1) Doggala Venkat Reddy S/o. Ram Reddy, Eluvarigudem, Thirumalayapalem Mandal, Khammam District R/o. H.No.13-1-114/A, Road No.14, Sainagar, Peddathanda, Khammam City & District, Pin 507003.
2) Kondam @ Doggala @ Dongala Swetha, D/o. Doggala Venkat Reddy W/o. Kondam Rajeswar Reddy, age 38 years, Presently R/o. 20-6-151, Sri Ramnagar Road No.4, Dhamsalapuram, Khammam City & District Pin 507003.
3) Doggala Veena @ Dongala Veena D/o. Doggala @ Dongala Venkatram Reddy, Hyderabad R/o. H.No.13-1-114/A, Road No.14, Sainagar, Peddathanda, Khammam City & District.
4) Mummadi @ Doggala @ Dongala Sruthi D/o. Doggala @ Dongala Venkat Reddy, W/o. Mummidi Bhaskar Reddy, Plot No.52, 53, Brundavan Colony, Beside Sloka School, Manneguda, Turkayamjal, Hyderabad. R/o. 13-1-114/A, Road No.14, Sainagar, Pedda Thanda, Khammam City & District.
Respondents/Defendants

To
D.4) Mummadi @ Doggala @ Dongala Sruthi D/o. Doggala @ Dongala Venkat Reddy, W/o. Mummidi Bhaskar Reddy, Plot No.52, 53, Brundavan Colony, Beside Sloka School, Manneguda, Turkayamjal, Hyderabad, Rangareddy District, Telangana.

NOTICE

As per orders of Humble Court order in I.A.2/2024 dated 24-7-2024 the above matter stand posted to your appearance on 18-10-2024 at 10.30 AM. before the above humble court for your answers to filed above suit against you, therefore you do hereby required to appear in person or through your counsel for filing answers or else on your absence in the above suit, the Humble court decides the above suit on its merits.

Sd/- G.Govardhan, Advocate
Mamillagudem, Khammam,
Mobile: 9912644374.

ఖైరతాబాద్
•ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

నిరుద్యోగ సమస్యపై 27, 28 తేదీల్లో రాష్ట్రస్థాయి కార్యశాల

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ఈ నెల 27, 28 తేదీల్లో పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యశాలను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు పిలుపునిచ్చారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యశాల గోడ పత్రికను విడుదల చేసిన వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ.. దేశంలో ప్రధానంగా నిరుద్యోగ సమస్య అధికమైందని, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కాలయాపనతో దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని విమర్శించారు. అన్ని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడానికే ఈ నెల 27, 28 తేదీల్లో పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహిస్తున్నామన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, కునుకుంట్ల శంకర్, బిజ్జ శ్రీనివాసులు, టి.సత్య ప్రసాద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

యతి నర్సింహానంద్ సరస్వతిపై చర్యలు తీసుకోండి: ఎంఐఎం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: మహ్మద్ ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన యతి నర్సింహానంద్ సరస్వతిపై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో ఉన్న నగర కమిషనర్ సీవీ ఆనంద్‌ను శనివారం ఆయన తన పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి వెళ్లి కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇదే తరహా వ్యాఖ్యల నేపథ్యంలో గతంలో అరెస్టయిన అతడిని మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయవద్దని సూచించి కోర్టు బెయిలు మంజూరు చేసిందన్నారు. అయినా పద్ధతి మార్చుకోకుండా ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా, తప్పుగా, అసభ్యంగా ప్రవక్త గురించి ఆయన మాట్లాడుతున్నారన్నారు. అతడి బెయిలును వెంటనే రద్దు చేయాలని, సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించాలన్నారు. అతడి వ్యాఖ్యలను యూట్యూబ్, సామాజిక మాధ్యమాల్లో తొలగించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

బంజారాహిల్స్ న్యూస్‌టుడే :

? బంజారాహిల్స్ రోడ్డు నం.10లోని పంచవటికాలనీ పార్కు పక్కనే చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. దుర్వాసన కారణంగా ఆ దారిన ముక్కుమూసుకొని వెళ్లాల్సి వస్తోంది. - రామాంజనేయులు, స్థానికుడు, బంజారాహిల్స్

✓ సమస్య మా దృష్టికి రాలేదు. పారిశుద్ధ్య సిబ్బందిని హెచ్చరించి చెత్తను తరలించి సమస్య పరిష్కరిస్తాం. - అమిత్, పారిశుద్ధ్య సూపర్‌వైజర్, సర్కిల్-18

? బంజారాహిల్స్ ఉదయనగర్ బస్తీలోని సాయిబాబా దేవాలయం వద్ద పలు వీధిదీపాలు పగటి సమయంలో వెలుగుతున్నాయి. - రవి, స్థానికుడు, బంజారాహిల్స్

✓ దీనిపై మాకెవరూ ఫిర్యాదు చేయలేదు. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. - సుష్మ, మున్సిపల్ ఏఈ (విద్యుత్ విభాగం), సర్కిల్-18

థర్మల్ స్టేషన్ జెన్‌కోనే నిర్మించాలి

ఖైరతాబాద్: రామగుండం థర్మల్ స్టేషన్ (ఆర్టీపీఎస్)ను సింగరేణి, జెన్‌కో జాయింట్ వెంచర్‌గా కాకుండా జెన్‌కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ (టీజీపీఈజేఏసీ) డిమాండ్ చేసింది. కొద్ది రోజులుగా రోజూ మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా చేస్తున్న సంస్థ ఉద్యోగులు శనివారం విద్యుత్ సౌధలో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. జేఏసీ ఛైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్‌రావు తదితరులు మాట్లాడారు. ధర్నాలో వైస్ ఛైర్మన్ వజీర్, జేఏసీ నేతలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి ధ్రువపత్రాల అందజేత

యూసుఫ్‌గూడ: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను, ధ్రువపత్రాలను యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ శనివారం లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు సంతోష్, నర్సింగ్‌రావు, శరత్, రేణుక, అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహనగర్‌లో డిజిటల్ సర్వే

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: జీహెచ్‌ఎంసీ సర్కిల్ నం.19 పరిధిలో అధికారులు పైలట్ ప్రాజెక్టు కింద యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీనరసింహనగర్‌ను ఎంపిక చేశారు. రెండు రోజులుగా అధికారులు స్థానికంగా ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. 11 బృందాలు, ఒక్కో బృందంలో నలుగురు సిబ్బంది చొప్పున మూడు రోజులపాటు వివరాలు సేకరిస్తున్నట్లు ఉప కమిషనర్ జకియా సుల్తానా తెలిపారు.

బతుకమ్మ నిమజ్జన కొలను సందర్శన

బోరబండ: యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కులో బతుకమ్మలను నిమజ్జనం చేసే కొలనును జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 ఉప కమిషనర్ జకియా సుల్తానా శనివారం సందర్శించి పరిశీలించారు. మహిళలకు ఇబ్బంది కలగకుండా నిమజ్జన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే పండగ



రవీంద్రభారతి ప్రాంగణంలో లంబాడీ నృత్యం, మధుర డాన్స్


హిమాయత్‌నగర్ న్యూచైతన్య జూనియర్ కళాశాలలో..


అంబేడ్కర్ వర్సిటీలో..

న్యూస్‌టుడే బృందం: దసరా నవరాత్రి వేడుకల్లో ఎక్కడ చూసినా బతుకమ్మలు కనువిందు చేస్తున్నాయి. రవీంద్రభారతి ప్రాంగణంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటాయి. బెంగాలి, లంబాడి, మధుర సంప్రదాయంలో ముస్తాబైన మహిళలు బతుకమ్మలతో ఆడిపాడారు. మింట్‌కాంపౌండ్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్‌లో మహిళా ఉద్యోగులు ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి దనసరి సీతక్క పాల్గొని బతుకమ్మ ఆడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రహ్మత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో బతుకమ్మ వేడుకల్లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.


టీజీఎస్పీడీసీఎల్‌లో మంత్రి సీతక్క, ఉద్యోగినులు

మహిళల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ వేడుక


వేడుకల్లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డిలు

ఫిలింనగర్, న్యూస్‌టుడే: ఖైరతాబాద్ నియోజకవర్గ భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో బంజారాహిల్స్ సాగర్ సొసైటీలోని మైదానంలో బతుకమ్మ సంబురాలు శనివారం రాత్రి వైభవంగా సాగాయి. మహిళలు, యువతులు రంగు రంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆడిపాడారు. ఈ వేడుకల్లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. మహిళల ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని, ప్రత్యేకతను చాటిచెప్పేది బతుకమ్మ పండగని అన్నారు. భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా. ఎన్. గౌతంరావు, నియోజకవర్గ భాజపా కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మహిళా మోర్చ నాయకులు పల్లె వీణారెడ్డి, శిల్పారెడ్డి, కృష్ణవేణి, నీరజ, మాధవి, వీణమాధురి తదితరులు పాల్గొన్నారు.

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం



కార్ పింగ్ యాప్ ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, రఘురామ్

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: కృత్రిమ మేధస్సు సాంకేతికతను అత్యున్నత రీతిలో వినియోగించుకోవడంతో పాటు రాబోయే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సమాచార, సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ది సౌత్ ఫస్ట్ డాట్ కామ్ సంస్థ మూడో వార్షిక సమావేశం శనివారం తాజ్ కృష్ణలో జరిగింది. 'దక్షిణ్ డైలాగ్స్' (పీపుల్ అండ్ టెక్నాలజీ) అనే అంశంపై దీనిని నిర్వహించారు. దీనిలో తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రభుత్వాలకు చెందిన ప్రముఖులతో పాటు విద్యావేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని అనేక అంశాలపై చర్చించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.. నగరానికి చెందిన కార్ పింగ్ సంస్థ రూపొందించిన యాప్‌ను ఆ సంస్థ వ్యవస్థాపకుడు రఘురాం మహంకాళితో కలిసి ఆవిష్కరించారు. సౌత్ ఫస్ట్ డాట్ కాం వ్యవస్థాపకుడు జీఎస్ వాసు, తమిళనాడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డా. పళనివేల్ త్యాగరాజన్, కేరళ పరిశ్రమల మంత్రి పి. రాజీవ్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు బీవీఆర్ మోహన్ రెడ్డి, ఫణీంద్ర సామ, శరత్ బచ్చే గౌడ, ఆచార్య పీజే నారాయణన్, ఆచార్య రమేష్ లోగనాథన్, సతీష్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చరవాణులకే పరిమితం కావద్దు


పురస్కారం అందజేస్తున్న అజయ్ మిశ్రా, తారిఖ్ అన్సారీ

రాయదుర్గం, న్యూస్‌టుడే: యువత చరవాణులకే పరిమితమవుతూ మానవ సంబంధాలకు దూరమవుతున్నారని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా అన్నారు. రాయదుర్గం టీహబ్‌లో శనివారం రాత్రి తెలంగాణ బ్లాగర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐకాన్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. యూట్యూబర్లు, బ్లాగర్లు, పారిశ్రామికవేత్తలు, సినీ, సంగీతం, టెలివిజన్, కళలు, లైఫ్‌స్టైల్ వంటి రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారీ, ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త మహ్మద్ ఖలీకుర్ రెహమాన్, తెలంగాణ బ్లాగర్స్ కమ్యూనిటీ వ్యవస్థాపకుడు అబ్దుల్ ముయిద్, బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ జూబ్లీహిల్స్ గ్రేటర్ అధ్యక్షురాలి నియామకం



యూసుఫ్‌గూడ: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జూబ్లీహిల్స్ గ్రేటర్ అధ్యక్షురాలిగా శ్రీకృష్ణానగర్‌కు చెందిన **సిద్ధి స్వాతి** నియమితులయ్యారు. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులను క్లబ్ ప్రతినిధులు గంప నాగేశ్వర్‌రావు, నర్సింహగుప్త చేతుల మీదుగా అందుకున్నారు.

షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: హిమాయత్‌నగర్ డివిజన్‌కు చెందిన సుస్రత్ బేగం, ఫరీదాబేగం, తాహెరా బేగం, మర్రి రాజకుమారిలకు శనివారం హిమాయత్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మీగౌడ్ చేతుల మీదుగా షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, వీఆర్వో విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

గంజాయి స్వాధీనం.. ముగ్గురి అరెస్టు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: సముద్ర ప్రాంతంలో పండించే విలువైన గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురిని హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జూబ్లీహిల్స్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. జూబ్లీహిల్స్ అబ్కారీ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం రాత్రి జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 36లో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే మాదాపూర్ వైపు నుంచి రెండు ద్విచక్రవాహనాలపై వస్తున్న ముగ్గురిని అనుమానంతో నిలువరించారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 3.2 కిలోల గంజాయి, 34 గ్రాముల ఒసియన్ హైబ్రిడ్ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు.

తాజ్‌కృష్ణలో ఆకృతి ఎలైట్ ప్రదర్శన


ఆభరణాలను చూపుతున్న శశినెహతా

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణలో మూడు రోజుల ఆకృతి ఎలైట్ వస్త్రోత్పత్తుల ప్రదర్శన కొనసాగుతోంది. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, ఉత్పత్తులను ఏర్పాటుచేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వస్త్రోత్పత్తిదారులు తమ ప్రాంతాల్లో పేరుగాంచిన దుస్తుల రీతులను ఇక్కడ ప్రత్యేకంగా ప్రదర్శించారు. చేనేత, ఖాదీ వస్త్రాలతోపాటు డిజైనర్ దుస్తులు, శుభకార్యాలకు అనుగుణంగా ఉండే దుస్తులు, గృహాలంకరణ ఉత్పత్తులను ఏర్పాటుచేశారు. ప్రదర్శన నిర్వాహకురాలు శశినెహతా మాట్లాడుతూ ఈ నెల 6 ఆదివారం వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని, ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

శాసనసభ పూర్వ ఉపకార్యదర్శి దంపతులకు సన్మానం


శ్రీరామచంద్రరావు దంపతులను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగుల ప్రతినిధులు

బోరబండ, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభ పూర్వ ఉపకార్యదర్శి తుర్లపాటి శ్రీరామచంద్రరావు దంపతులను విశ్రాంత ఉద్యోగుల సంఘం రాజీవ్‌నగర్ శాఖ తరపున శనివారం ఘనంగా సన్మానించారు. మూడు దశాబ్దాల క్రితం పదవీ విరమణ పొందిన ఆయనకు 89 ఏళ్లు నిండిన సందర్భంగా సంఘం అధ్యక్షుడు పి.ఎస్.జి.కృష్ణశర్మ, సహ అధ్యక్షుడు ఎన్.భుజంగరావు, కోశాధికారి ఎం.బద్రుద్దీన్ సన్మానించి అభినందనలు తెలిపారు. నాటకరంగంలో శ్రీరామచంద్రరావు చేసిన సేవలను కొనియాడారు.

అన్నపూర్ణాదేవి నమోస్తుతే


శ్రీనగర్‌కాలనీ ఆలయంలో అన్నపూర్ణదేవిగా..


యూసుఫ్‌గూడ బస్తీలో..

యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వివిధ ఆలయాల్లో అమ్మవార్లను ప్రత్యేక అలంకారాల్లో కొలువుదీర్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్‌లోని తన ఇంటి స్థలంలో అన్నపూర్ణ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి పూజలు చేశారు. జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. వీటిలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంతో పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే మాగంటితోపాటు కార్పొరేటర్లు

సందడిగా సెయింట్ ఫ్రాన్సిస్ స్నాతకోత్సవం


పట్టా ప్రదానం చేస్తున్న దానకిషోర్, చిత్రంలో దేవసేన, ప్రిన్సిపల్ ఉమాజోసెఫ్

సోమాజిగూడ, న్యూస్‌టుడే: సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. శనివారం కుందన్‌బాగ్‌లోని కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ అభివృద్ధి ముఖ్య కార్యదర్శి దానకిషోర్ విద్యార్థినులకు గ్రాడ్యుయేట్ పట్టాలు ప్రదానం చేశారు. 2021 నుంచి 2024 బ్యాచ్‌లకు చెందిన 40 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. కళాశాల పూర్వ విద్యార్థి, ఐఏఎస్ అధికారి దేవసేన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఆఫర్ కంటే సివిల్ సర్వీసెస్ ఎంచుకోవడం ఎంతో బాగుందని చెప్పారు. అనంతరం ప్రిన్సిపల్ ఉమా జోసెఫ్ యువ గ్రాడ్యుయేట్లతో ప్రమాణం చేయించారు. మొత్తం 998 మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు పొందారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మురుగు సమస్యపై జలమండలి ఎండీ సీరియస్


ఓల్డ్ సీబీఐ క్వార్టర్స్‌లో పరిశీలిస్తున్న ఎండీ అశోక్‌రెడ్డి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఖైరతాబాద్‌లోని ఓల్డ్ సీబీఐ క్వార్టర్స్‌లో నెలకొన్న మురుగు సమస్యపై జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. రాష్ట్ర సచివాలయం, జలమండలికి కూతవేటు దూరంలో ఉన్న కాలనీలో సీవరేజీ సమస్య పరిష్కారానికి నోచుకోకుండా ఉండటంపై శనివారం ఉదయం స్వయంగా కాలనీని సందర్శించారు. సమస్య ఏమిటి, పరిష్కార మార్గమేంటని అక్కడే అధికారుల నుంచి సమాచారం రాబట్టారు. స్థానికులూ వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎండీ ఎదుట ఏకరవు పెట్టారు. కాలనీ నుంచి ఐమ్యాక్స్ దాకా ఉన్న పైపులైన్ మార్గాన్ని, ఐమాక్స్ ముందున్న లేక్‌వ్యూ పార్కులోని నీటి కొలను దుర్గంధం అవుతున్న తీరునూ పరిశీలించారు. వెంటనే సీవరేజీ పైపులైన్ మార్గం మొత్తం బకెట్ విధానంలో క్లీన్ చేయాలని ఆదేశించారు. ఆ మేరకు సాయంత్రం అధికారులు బకెట్‌తో క్లీనింగ్ మొదలు పెట్టారు. ఇది పరిష్కారమైతే పార్కులోకి మురుగు చేరే సమస్య పరిష్కారం కానుంది. కాలనీని సందర్శించిన వారిలో జలమండలి జీఎం జాన్ షరీఫ్, డీజీఎం సరిత, మేనేజర్ నదీమ్, నాయకులు ఉన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి కాకా కృషి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలు ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో జరిగాయి. సంస్థ ఎండీ అశోక్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలహీన వర్గాల అభ్యున్నతికి కాకా ఎంతో కృషిచేశారని కొనియాడారు.


జి.వెంకటస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆమ్రపాలి

సంస్థ ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్లు స్వామి, సుదర్శన్, విజయరావు, సీజీఎం చంద్రజ్యోతి, జీఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న మాజీ కేంద్ర మంత్రి జి. వెంకటస్వామి విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలి నివాళులర్పించారు.


వెంకటస్వామి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ కేశవరావు, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్యే కూనంనేని

'అధికారులే.. సీఎం మాట తప్పేలా చేస్తున్నారు'


సచివాలయం వద్ద సాష్టాంగ నమస్కారం చేస్తున్న మాదిగ దండోరా నాయకులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వచ్చిన తీర్పునకు వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డి అమలుచేస్తామని మాటివ్వగా.. ఆ హామీని అమలు చేయకుండా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సతీష్ మాదిగ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం చట్టపరమైన చిక్కులు వస్తాయని చెబుతున్నారని, అదే నిజమైతే మొత్తం ఉపాధ్యాయ ఉద్యోగాల్లో ఎస్సీల వాటాను పక్కనబెట్టి మిగతా ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ శనివారం సచివాలయం వద్ద నేలపై పడుకుని సాష్టాంగ నమస్కారం చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టండి, అదే సమయంలో ఇతర సామాజిక వర్గాల వారి ఉద్యోగాలు ఆపొద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 9న ఎస్సీలకు కాకుండా మిగతా అందరికీ నియామక పత్రాలు ఇవ్వాలని, వర్గీకరణ ప్రకారం ఎస్సీల ఉద్యోగాలు తర్వాతైనా భర్తీ చేయాలని కోరారు. తెలంగాణ మాదిగ దండోరా నాయకులు శ్యాంసుందర్ మాదిగ, బొల్లె సైదులు మాదిగ, మంకాళి రాంచందర్ మాదిగ, ప్రసన్న, చెన్నయ్య, మెంటేపల్లి రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సమాజహితంలో పాత్ర పోషించండి



పట్టాలు స్వీకరించిన విద్యార్థులతో వద్దిరాజు, బాలకృష్ణ, రాఘవేంద్రరావు, బీపీ పడాల, విద్య తదితరులు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్‌లోని దసపల్లా హోటల్‌లో రూట్స్ కొలిజియమ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. చదువు పూర్తి చేసిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో ఆనందాన్ని పంచుకున్నారు. వీరిని ఉద్దేశించి వద్దిరాజు మాట్లాడుతూ విజయవంతంగా చదువులు పూర్తి చేసుకుని పట్టాలు స్వీకరించిన విద్యార్థులు సమాజహితంలో తమ వంతు పాత్రను పోషించాలన్నారు. ఐఆర్ఎస్ అధికారి బత్తుల బాలకృష్ణ, బొందాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఛైర్మన్ బొందాడ రాఘవేంద్రరావు, రైట్స్ కొలిజియమ్ ఛైర్మన్ బీపీ పడాల, ప్రిన్సిపల్ జి.విద్య తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి

ఆరోగ్యంపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న డీసీ రమేశ్

బాలానగర్: పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని మూసాపేట ఉప కమిషనర్ ఎ.రమేశ్ అన్నారు. శనివారం బాలానగర్ సీఐటీడీ సమావేశ మందిరంలో ఆరోగ్య అవగాహన, వైద్య శిబిరం ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, సహాయ వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు జమీల్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ జోన్ డీసీ డి.ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఒప్పంద సహాయ అధ్యాపకుల నిరసన



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూహెచ్ ఒప్పంద సహాయ అధ్యాపకులు శనివారం తమ డిమాండ్ల సాధనకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కళాశాల స్పందన బ్లాక్ ముందు ప్లకార్డులు పట్టుకొని ఆందోళన చేశారు. ఆరేళ్ల క్రితం జారీ చేసిన జీవో 11ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు సవరించాలని, బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రాజేష్‌ఖన్నా, దేవేందర్, రాజేష్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రేపటితో ముగియనున్న పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూలో జరుగుతున్న పార్ట్‌టైం పీహెచ్‌డీ ఇంటర్వ్యూలు సోమవారంతో ముగియనున్నాయి. మూడు రోజులుగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తుండగా.. శనివారం 61మందికి 58మంది హాజరయ్యారు. మొత్తం 205మందిని ఇంటర్వ్యూలకు పిలవగా.. 10మంది హాజరుకాలేదు. దీంతో వీరికి మరోసారి అవకాశం ఉండదని, చేసుకోవాలంటే మళ్లీ ఇందుకోసం నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిందేనని వర్సిటీ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ జి.కృష్ణమోహన్‌రావు తెలిపారు. చివరిరోజు 63మందిని ఇంటర్వ్యూలకు పిలిచామని పేర్కొన్నారు.

కేపీహెచ్‌బీ డీఐ, ట్రాఫిక్ సీఐ బదిలీ

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ డీఐ మధుసూదన్, ట్రాఫిక్ సీఐ గండికోట వెంకట్‌ను సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి బదిలీ చేశారు. మధుసూదన్ సెంట్రలైజ్డ్ కాల్ డేటా ఎనాలసిస్ టీమ్(సీఏటీ), వెంకట్ వీఆర్, సీపీవో, సైబరాబాద్‌కు బదిలీ అయ్యారు. స్పెషల్ బ్రాంచ్, మేడ్చల్ జోన్, సైబరాబాద్ నుంచి వి.జానయ్య కేపీహెచ్‌బీ ట్రాఫిక్‌కు బదిలీపై రానున్నారు.

ఉలికిపడకే మనసా.. కుదుటపడేలా భరోసా

ప్రతి వ్యక్తికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యం. ఉరుకుల పరుగుల జీవితంలో తీవ్ర ఒత్తిడి కారణంగా చాలామంది ఏదో ఒక మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. దానిని నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్ర కుంగుబాటుకు దారి తీసి చివరికి ఆత్మహత్యలకు కారణమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రవారం నుంచి ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించనున్నారు.

ప్రారంభమైన ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు


ఈనాడు, హైదరాబాద్



ఈ లక్షణాలు ఉంటే..

● అతిగా భయపడటం, ఆందోళన, అనుమానం ● తనలో తాను నవ్వుకోవడం, మాట్లాడుకోవడం ● నిరాశ, నిస్సహాయతతో కూడిన అనుభూతి ● చిరాకు, మతిమరుపు, అల్ప స్వభావం ● ప్రతికూల ఆలోచనలు నియంత్రించలేకపోవడం ● ఆకలి, నిద్రలేమి, లైంగిక నిరాసక్తి ● మంచి చెడుల మధ్య విచక్షణ జ్ఞానం కోల్పోవడం ● ఎవరికి వినిపించని మాటలు తనకి వినిపించడం ● సమాజానికి దూరంగా ఉండటం.

సామాజిక బిడియంతో చాలామంది మానసిక ఇబ్బందులను బయటకు చెప్పుకొనేందుకు ఇష్టపడరని, చికిత్సతో నివారించవచ్చునని పేర్కొంటున్నారు.

మానసిక రుగ్మతలకు కారణాలు...

● న్యూరో ట్రాన్స్‌మీటర్లు.. నాడికణాలు ఒకదానితో మరొకటి సంకేతాలు పంపించుకోవడంలో సహాయపడతాయి. వీటిలో సమతుల్యం లోపిస్తే మానసిక సమస్యలకు దారితీస్తుంది.

● కుటుంబంలో ఒకరికి మానసిక అనారోగ్య లక్షణాలు ఉంటే మిగతా సభ్యులు కూడా వాటి బారిన పడే అవకాశం ఎక్కువ. అయితే అందరిలో ఈ సమస్య వస్తుందని కచ్చితంగా చెప్పలేం.

● అంటురోగాలు, మెదడు భాగాల్లో లోపాలు కూడా మానసిక రుగ్మతలకు దారితీస్తాయి. వ్యక్తి ఆలోచన విధానం, పరిసరాలు, పరిస్థితులు, అలవాట్లు, రోగాలు కూడా దోహదం చేస్తాయి.

● మానసిక సమస్యల్లో కుంగుబాటు, తీవ్రమైన ఆత్రుత, బైపోలార్ డిజార్డర్, మానియా, స్కిజోఫ్రీనియా ప్రధానమైనవి.

భయపడొద్దు.. బయటపడొచ్చు..

– అనిత రాయిరాల, సూపరింటెండెంట్

మారుతున్న జీవనశైలి, ఒంటరి జీవితాలతో చాలామంది మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుంగుబాటు పెద్ద ముప్పుగా మారుతోంది. వ్యాధి తీవ్రతకు అనుగుణంగా మందులు వాడటం చాలా ముఖ్యం. కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపి, ఇంటర్ పర్సనల్ థెరపీలతో నయం చేయవచ్చు. ఈ వారోత్సవాల ద్వారా ప్రజలకు మానసిక సమస్యలపై చైతన్యం చేయడంతోపాటు చికిత్సలు అందిస్తాం.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.1.5 లక్షల విరాళం సమకూరింది. హైదరాబాద్‌కు చెందిన గోపిశెట్టి చంద్రశేఖర్ ఆ మొత్తాన్ని ఆలయ కార్యాలయంలో శనివారం అందజేశారు. సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం.. దాతకు స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రం ఇచ్చారు.

పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: టెక్ మహీంద్రా ఫౌండేషన్, నియోకర్సర్ ఆధ్వర్యంలో పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీస్ ఇన్సూరెన్స్, ఎంఎస్ ఆఫీస్, టైపింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, జావా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్, ఇంటర్వ్యూ స్కిల్స్ తదితరాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18నుంచి 28ఏళ్ల మధ్య వయసు కలిగిన నిరుద్యోగ యువత అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 15వ తేదీలోగా ప్రశాంత్‌నగర్ సోనీ కాంప్లెక్స్‌లోని సంస్థ చిరునామాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 77995 94242 నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

అమ్మవారి ఉత్సవం.. భక్తుల సంబరం


గాయత్రీదేవిగా కూకట్‌పల్లి చిత్తారమ్మ


కేపీహెచ్‌బీ బస్టాప్ వద్ద చిన్నారులు, యువతులు

కూకట్‌పల్లి, మూసాపేట, కేపీహెచ్‌బీకాలనీ: నియోజకవర్గం పరిధిలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారు ఆలయాల్లో గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. అభిషేకం, అర్చనలు, సామూహిక కుంకుమార్చన, హోమం తదితర పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెంపుల్ బస్టాప్ వద్ద చిన్నారులు, యువతల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.


వైష్ణవిదేవిగా మూసాపేట రేణుకా ఎల్లమ్మ

విద్యుదాఘాతంతో లైన్‌మెన్‌కు గాయాలు

మూసాపేట, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో కరెంట్ శాఖ లైన్‌మెన్‌కు గాయాలయ్యాయి. కూకట్‌పల్లి ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపిన ప్రకారం..బోరబండకు చెందిన మహ్మద్ ఇలియాస్(38) విద్యుత్తు శాఖ బాలాజీనగర్ సెక్షన్‌లో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్యూజు పోవడంతో మరమ్మతులు చేయడానికి ఇలియాస్ శనివారం ఉదయం వచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్యూజ్‌ను సరిచేస్తున్న సమయంలో అనుకోకుండా విద్యుత్తు సరఫరా జరగడంతో కిందపడ్డాడు. ఎడమచేతికి ఫ్రాక్చర్ అవడంతోపాటు ఇతర శరీర భాగాల్లో స్వల్ప గాయాలయ్యాయి. బాధితుడు చికిత్స పొందుతున్నాడు. అయితే ట్రాన్స్‌ఫార్మర్‌కు సరఫరా నిలిపివేసినప్పటికీ ఎక్కడి నుంచి కరెంట్ సరఫరా అయిందనే విషయం ఇంకా స్పష్టం కాలేదు.

మొదలైంది బతుకమ్మ.. కోనేరులు సిద్ధం కాలేదమ్మా!


అపరిశుభ్రంగా రంగధాముని చెరువు కోనేరు


ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట బోయిని చెరువు కోనేరు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. కానీ పనులను పూర్తిచేయాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితమయ్యారు. దీంతో మురికి కూపంగా ఉన్న కోనేరుల్లోనే మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్నారు. నిధుల ఆమోదం.. టెండర్ల ప్రక్రియ ఎప్పుడో పూర్తయినా కోనేరులను సిద్ధం చేయడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదు.

రూ.40 లక్షల ఆమోదం

కూకట్‌పల్లి జోన్ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్లలో బతుకమ్మ ఏర్పాట్లకు రూ.40 లక్షలు మంజూరయ్యాయి. పండుగ ప్రారంభానికి ముందే ఈ నిధులొచ్చాయి. వాస్తవంగా బతుకమ్మ పండుగ కూకట్‌పల్లిలో గతనెల 30నే ప్రారంభమైంది. మిగతా అన్ని ప్రాంతాల్లో ఈనెల 2న అమావాస్య నుంచి మొదలయ్యాయి. వేడుకలు 10 రోజులపాటు కొనసాగుతాయి.

నిదానంగా పనులు

బతుకమ్మ వేడుకల్లో భాగంగా ప్రతిరోజు మహిళలు ఆడి, పాడి బతుకమ్మలను చెరువులు, కోనేరుల్లో నిమజ్జనం చేస్తారు. ఇందుకోసం అన్ని చెరువులు.. కోనేరులను శుభ్రం చేసి సిద్ధం చేయాలి. ఇది కూడా వేడుకల ప్రారంభం రోజుకు ముందే చేయాల్సి ఉండగా వేడుకలు మొదలై 4 రోజులైన తర్వాత నిదానంగా పనులు మొదలుపెట్టారు. వినాయక విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో చెరువులు, కోనేరులు అపరిశుభ్రంగా మారాయి. చెరువుల వద్ద విగ్రహాల వ్యర్థాలు చాలావరకు తొలగించినప్పటికీ చెత్త, వ్యర్థాలతో అధ్వానంగానే కనిపిస్తున్నాయి.

● రంగధాముని చెరువులో సంచులకొద్ది వ్యర్థాలు బయటికి వస్తున్నాయి. కోనేరులోని నీటిని తొలగించినప్పటికీ.. శుభ్రం చేసి రంగులు వేయాల్సి ఉండగా.. ఆ దిశగా పనులు మొదలుకాలేదు.

● ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేట బోయిని చెరువు కోనేరు కనీసం నీటిని తీయకపోవడంతో.. మొదటి రోజు నుంచి ఇప్పటివరకు మహిళలు మురికినీటిలోనే బతుకమ్మలను నిమజ్జనం చేస్తూ వచ్చారు. ఇప్పటికే బతుకమ్మలతో నిండిపోయిన కోనేరును ఇప్పుడు శుభ్రం చేస్తుండడం గమనార్హం.

● హైదర్‌నగర్ డివిజన్ అంబీర్ చెరువు కోనేరులోనూ పరిశుభ్రతను తాజాగా చేపట్టారు. ఈ విషయంలో పనులు ఆలస్యంగా చేస్తుండడంపై కూకట్‌పల్లి జోన్ ఎస్ఈ చిన్నారెడ్డి ఏఈలపై మండిపడ్డారు. బురద, వ్యర్థాల వలన మహిళలకు ఇబ్బంది కలుగుతుందని ముందే నిధులిచ్చినా ఆలస్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పూర్తిచేయాలని ఆదేశించినట్లు ఎస్ఈ చెప్పారు.

గొడవ పడిన విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: అకారణంగా కళాశాలలో గొడవ పడిన ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. జేఎన్‌టీయూహెచ్ కళాశాల కెమికల్ ఇంజినీరింగ్ ద్వితీయ ఏడాది చదువుతున్న ఇద్దరు విద్యార్థులు వాహనం విషయంలో కొట్టుకున్నారు. దీన్ని సీరియస్‌గా పరిగణించిన ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి విచారణ కమిటీ వేయగా వారి నివేదిక ఆధారంగా ఒక విద్యార్థిని మూడు, మరో విద్యార్థిని రెండు వారాల పాటు కళాశాల నుంచి సస్పెండ్ చేశారు. కళాశాలలో కొట్లాటలకు ఆస్కారం ఉండదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

అక్రమ షెడ్డు తొలగించాలని వినతి



ఫతేనగర్, న్యూస్‌టుడే: ఫతేనగర్ హిందూ శ్మశానవాటిక స్థలంలో ఏర్పాటుచేసిన అక్రమ షెడ్డును తొలగించాలని స్థానికులు అధికారులను కోరారు. శనివారం వారు బాలానగర్ తహసీల్దారు శ్రీనివాస్, మూసాపేట సర్కిల్ డీసీ రమేశ్, సనత్‌నగర్ ఠాణాలో వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. హరిప్రసాద్, సత్యనారాయణ, నందు, దాస్, రాము పాల్గొన్నారు.

వెంకటస్వామి జయంతి


జోనల్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

కూకట్‌పల్లి: దివంగత మాజీ ఎంపీ వెంకటస్వామి జయంతి వేడుకలు శనివారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జరిగాయి. అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బతుకమ్మ వేడుకలు.. అతివల ఆటపాటలు


చాక్లెట్లతో ప్రత్యేక అలంకరణ


కూకట్‌పల్లి గ్రామంలో మహిళల సందడి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి గ్రామంలో శనివారం ఆరోరోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. హనుమాన్ దేవాలయం మైదానంలో మహిళలు ఆడి, పాడి సందడి చేశారు. అనంతరం ఊరేగింపుగా పీఎన్ఎం ఉన్నత పాఠశాలకు చేరుకొని అక్కడ కొంతసేపు ఆడి.. పాడి రంగధాముని చెరువులో నిమజ్జనం చేశారు. కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి.వెంకటయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయినులు, విద్యార్థినులు బతుకమ్మలతో అలరించారు.


కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

కేపీహెచ్‌బీలో కొమ్మల పంచాయితీ


ధర్మారెడ్డికాలనీ ఫేజ్-1లో 15 రోజులుగా పేరుకున్న కొమ్మలు

కేపీహెచ్‌బీకాలనీ: జీహెచ్ఎంసీలోని విభాగాల మధ్య సమన్వయం లేకుండా పోతోంది. ఒకరిపై ఒకరు నెట్టుకోవడంతో కొమ్మల వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. పారిశుద్ధ్య, ఉద్యాన విభాగాల మధ్య ఫిర్యాదుల పరంపర కొనసాగుతోంది. ఫలితంగా రోజుల తరబడి పేరుకున్న కొమ్మల వ్యర్థాలు తడిచి పురుగులు, ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయి. మూసాపేట సర్కిల్ అధికారులపై కాలనీలవాసులు అసంతృప్తిగా ఉన్నారు.

ఉద్యానవన విభాగంపై పారిశుద్ధ్యం గుర్రు

2 నెలల కాలంలో వర్షాలకు కాలనీ పరిధిలో 100 చెట్లకుపైగానే ధ్వంసమయ్యాయి. కొన్ని నేలమట్టం కాగా మరికొన్ని విరిగిపడ్డాయి. విద్యుత్తు శాఖ, డీఆర్ఎఫ్ సిబ్బంది తొలగించారు. పలుచోట్ల వ్యర్థాలు అలానే ఎండిపోయాయి. ధర్మారెడ్డికాలనీ ఫేజ్-1లోని ఆలయం రోడ్డులో 15రోజుల క్రితం విరిగిపడిన చెట్టుకొమ్మ నేటికీ తరలించలేదు. ఆరోఫేజ్ ఇండోర్ స్టేడియం గేటు వద్ద ఇదే పరిస్థితి. ఈ ఫిర్యాదులన్నీ పారిశుద్ధ్య విభాగానికి అందుతున్నా తమ వద్ద వాహనాలు లేవంటూ సిబ్బంది చేతులెత్తేయడంతో తీవ్రతరంగా మారుతోంది. ఉద్యానవన విభాగం వద్ద వాహనాలున్నాయని వారికి చెప్పినా తొలగించడం లేదని పారిశుద్ధ్య సిబ్బంది చెబుతున్నారు. ఇటీవల తొమ్మిదోఫేజ్ మైదానంలో పేరుకున్న కొమ్మల కుప్పలను తొలగించాలని అధికారులకు వరస ఫిర్యాదులు వెళ్తేనే అవి తొలగాయి.


ఆరోఫేజ్ ఇండోర్ స్టేడియం అనుకుని..

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

క్యూఆర్ కోడ్‌తో కుటుంబ సభ్యుల వివరాలు



తెల్లాపూర్ ఎంఐజీ కాలనీలో ఇంటింటి కుటుంబ డిజిటల్ సర్వేలో డా. సంగీత

రామచంద్రాపురం రూరల్: రాష్ట్రవ్యాప్తంగా 238 ప్రాంతాల్లో కుటుంబ డిజిటల్ సర్వే ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ సంగీత అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి ఎంఐజీ కాలనీ మూడో వార్డులో కుటుంబ డిజిటల్ సర్వేను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయ కార్యాలయంలో ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు దేవుజ, హరిశంకర్‌గౌడ్, తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చరవాణులకే పరిమితం కావద్దు'



పురస్కారం అందజేస్తున్న అజయ్ మిశ్రా, తారిఖ్ అన్సారీ

రాయదుర్గం: యువత చరవాణులకే పరిమితమవుతూ మానవ సంబంధాలకు దూరమవుతున్నారని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా అన్నారు. రాయదుర్గం టీహబ్‌లో శనివారం రాత్రి తెలంగాణ బ్లాగర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐకాన్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఆయన పురస్కారాలు అందజేశారు. యూట్యూబర్లు, బ్లాగర్లు, పారిశ్రామికవేత్తలు, సినీ, సంగీతం, టెలివిజన్, కళలు, లైఫ్‌స్టైల్ వంటి రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రదానం చేశారు. రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారీ, మహ్మద్ ఖలీకుర్ రెహమాన్, అబ్దుల్ ముయిద్, డైరెక్టర్ సంజనాషా పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే



సర్కిల్ కార్యాలయంలో పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే గాంధీ, ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

మియాపూర్, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ గాంధీ అన్నారు. రూ.4 కోట్లతో చేపట్టనున్న మియాపూర్ మంజీరా రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ పూజిత, మాదాపూర్ కార్పొరేటర్, నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు జగదీశ్వర్‌గౌడ్ తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

వివేకానందనగర్‌కాలనీ: మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్‌కాలనీ డివిజన్ ఏఎస్‌రాజునగర్‌లో మరమ్మతులను పర్యవేక్షించారు.

మాదాపూర్: చందానగర్ సర్కిల్ కార్యాలయంలో రూ.29.80 లక్షలతో చేపట్టిన కార్యాలయ మరమ్మతులు, లిఫ్ట్ నిర్మాణం, ప్రహరీ పనులకు ఎమ్మెల్యే గాంధీ, ఉప కమిషనర్ మోహన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

చందానగర్: హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంద వారాలుగా అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. శనివారం హుడా కాలనీలో వందో అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరై కొండావిజయ్‌కుమార్‌తో కలిసి భోజనం వడ్డించారు.

సంక్షేమ రంగానికి ప్రాధాన్యం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: సంక్షేమ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రామచంద్రాపురం మండల కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. మున్సిపల్ ఉపాధ్యక్షుడు రాములుగౌడ్, కౌన్సిలర్లు శంషాబాద్ రాజు, రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధు,పుష్ప, తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డి, ఆర్ ఐ శ్రీకాంత్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే : పటాన్‌చెరు మహంకాళి దేవాలయంలో శనివారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేతోపాటు, మనోహర్‌రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సఫాన్‌దేవ్, ప్రకాషరావు, మాణిక్ ప్రభులు సత్కరించారు.

కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామికి నివాళులు


రాయదుర్గం, న్యూస్‌టుడే : సైబరాబాద్ కమిషనరేట్ సమావేశ మందిరంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతి నిర్వహించారు. అదనపు డీసీపీ రవిచందన్ రెడ్డి నివాళులు అర్పించారు.

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పించారు. మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

మద్యందుకాణం పర్మిట్ గదిలో వ్యక్తి మృతి

పటాన్‌చెరు అర్బన్: మద్యం దుకాణం పర్మిట్ గదిలో మద్యం తాగి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఎస్సై అభిమాన్‌సింగ్ కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌నకు చెందిన శ్రీనివాస్(40) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం రాత్రి ఇస్నాపూర్‌లో మద్యం దుకాణం పర్మిట్ గదిలో మద్యం తాగి పడిపోయాడు. స్థానికులు చూసేసరికి చనిపోయాడు.

ముగిసిన జి-స్పార్క్ 2024 సదస్సు



బుక్‌లెట్ విడుదల చేస్తున్న డా.రంగారెడ్డి, బి.జె.రావు, డాక్టర్లు గోవింద్‌హరి, గురు ఎన్ రెడ్డి, రఘు ఎన్ రెడ్డి

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో జి-స్పార్క్ 2024 పేరిట "ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్, కంట్రోల్ అండ్ యాంటీమైక్రోబియల్ స్టీవార్డ్‌షిప్" అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల సదస్సు శనివారం ముగిసింది. ఇన్ఫెక్షన్ల నివారణ, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) నియంత్రణకు రాష్ట్రాలు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి హైదరాబాద్ డిక్లరేషన్ పేరిట రెండు శ్వేతపత్రాలను విడుదల చేశారు. ఏఎంఆర్, ఇన్ఫెక్షన్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి 21 సిఫార్సులను చేశారు. సదస్సులో భాగస్వాములైన పలు సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఏఎంఆర్ నియంత్రణలో ఉత్తమ సేవలు అందిస్తున్న వైద్యులకు, ఆసుపత్రులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో సదస్సు ఛైర్మన్ డా.రంగారెడ్డి, వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ బి.జె.రావు, డా.గోవింద్ హరి, డాక్టర్ గురు ఎన్ రెడ్డి, డా.రఘు ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు అలెన్: పుల్లెల గోపీచంద్



మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో అలెన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తున్న గోపీచంద్

మాదాపూర్, న్యూస్‌టుడే: నీట్, జేఈఈ శిక్షణ సంస్థల్లో ఒకటైన అలెన్ కెరియర్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్‌కు కార్యకలాపాలను విస్తరించింది. దక్షిణ భారతదేశంలోని పలు నగరాల్లో శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్న అలెన్ తదుపరి గమ్యంగా హైదరాబాద్‌ను ఎంచుకుంది. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఐదు అలెన్ శిక్షణ కేంద్రాలను శనివారం మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలెన్ కెరియర్ ఇన్‌స్టిట్యూట్ క్రమశిక్షణకు మారుపేరు అని అన్నారు. అలెన్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా శిక్షణ సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలను ప్రారంభించడం శుభపరిణామన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, అక్షర విద్యాసంస్థల ఛైర్మన్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ పోటీ పరీక్షల శిక్షణకు అలెన్ విశిష్టమైన సంస్థ అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అలెన్-అక్షర విద్యాసంస్థలు కలిసి పనిచేయనున్నాయని చెప్పారు. విద్యార్థులకు మేలు చేకూర్చడమే తమ లక్ష్యమన్నారు. అలెన్ సంస్థల సీఈఓ నితిన్ కుక్రేజా మాట్లాడుతూ తొలి దశలో భాగంగా ఐదు క్యాంపస్‌లను ప్రారంభించామన్నారు. వచ్చే మూడేళ్లలో 20 వేల మంది విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. అర్జున్ అవార్డు గ్రహీత అనుప్‌కుమార్, అలెన్ సౌత్ ఇండియా హెడ్ మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDCHAL

E.A No. 04 of 2024
IN
E.P.No. 78 of 2022

Between:

Sara Ramulu Goud
...Petitioner/Decree Holder

AND

Smt. M. Satyamma & Others
...Respondents/Judgment Debtor

Smt. Sujatha
...Respondent/Proposed JDR No.5

NOTICE

To
Smt. M. Sujatha, W/o. Krishna aged about 36 years, Occ: Housewife, R/o. H.No.2-25/6, Beside KTS School, Gowtham Nagar, Patancheru Village and Mandal, Sangareddy District-502324
...Respondent/Proposed JDR No. 5

Please take notice that the above named Petitioners/Decree holder filed an application in E.A.No.04 of 2024 in E.P.No. 78 of 2022, against the respondent/proposed JDR No. 5 herein to implead in the above said suit proceedings and the above said application is posted on 28-10-2024 at 10:30 AM for your appearance and answer if any.

Therefore, I hereby requested you to appear in the above said application proceedings in E.A. No. 04 of 2024 in E.P.No. 78 of 2022 on the file of Hon'ble Prl. Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal either in person or through an advocate on 28-10-2024 at 10:30 A.M., otherwise the matter will be decided in your absence as per law.

//By Order of Hon'ble Court//

Sd/- **PUSHADAPU SUBBA RAO**, Advocate
R/o. H.No. 5-270/02, Chandra Nagar, Chintal, Hyderabad - 500054
Ph: 9440346561

ఎంఎస్ఎంఈలకు దన్నుగా సీజీటీఎంఎస్ఈ



ఎంఎస్ఆర్‌కే మూర్తి

రాయదుర్గం: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమల వృద్ధిలో క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్(సీజీటీఎంఎస్ఈ) కీలకంగా నిలుస్తోందని ఆ సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎంఎస్ఆర్‌కే మూర్తి అన్నారు. రాయదుర్గం టీహబ్‌లో శనివారం ఆ సంస్థపై అవగాహన, అంకుర సంస్థలకు ప్రోత్సాహంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(సిడ్ బీ) ఆధ్వర్యంలో తమ సంస్థ ఆవిర్భవించిందన్నారు. ఎంఎస్ఎంఈల నిర్వాహకులు బ్యాంకు రుణాలకు హామీలు, ఏమైనా తనఖా పెట్టలేని పరిస్థితిలో ఉంటారని, అలాంటి స్థితిలో తమ సంస హామీ ఇచ్చి రుణాలను మంజూరు చేయిస్తుందన్నారు. అందుకు రుణం పొందే సంస్థల నుంచి నిర్ణీత రుసుం సేకరిస్తామన్నారు. గరిష్ఠంగా రూ.5 కోట్ల వరకు రుణానికి హామీ ఇస్తామన్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.6 లక్షల కోట్ల రుణాలకు హామీ ఇచ్చామని చెప్పారు. గత ఏడాదిలో రూ.2 లక్షల కోట్ల లోన్లకు గ్యారంటీ ఇచ్చామన్నారు. వచ్చే ఏడాదిలో రూ.3 లక్షల కోట్లకు హామీ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. పలువురు అంకుర సంస్థల నిర్వాహకులు ప్రసంగించారు.

గీతం పూర్వ విద్యార్థినికి మూడు గిన్నిస్ అవార్డులు

పటాన్ చెరు: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రీ శ్రీవాస్తవ 3 గిన్నిస్ రికార్డులు సాధించారు. గతంలో గీతం ప్రాంగణంలో 3400 ఓరిగామి పేపర్‌తో తయారుచేసిన నెమళ్లు, 4,400 ఓరిగామి చొక్కాలు, 3200 ఓరిగామి పందుల బొమ్మలను తల్లి కవిత జోహ్రి శ్రీ వాస్తవ, తండ్రి అనిల్ శ్రీ వాస్తవ లతో కలిసి తయారుచేసి ప్రదర్శించారు. శనివారం అదనపు ఉప కులపతి డీఎస్ రావు, డీవీఎస్ఆర్ రావు శివాలి జోహ్రీ శ్రీవాస్తవను అభినందించారు.

అలరించిన అన్నమయ్య సంకీర్తనా గానం



కీర్తనలు ఆలపిస్తున్న గాయకులు

మాదాపూర్, న్యూస్‌టుడే: దసరా నవరాత్రుల సందర్భంగా అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న నాదబ్రహ్మోత్సవంలో భాగంగా శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన భక్తి సంగీత కార్యక్రమం అలరించింది. గాయని కవితా చక్ర తన బృందంతో కలిసి అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. వేంకటేశ్వరస్వామిని ఆరాధిస్తూ వారు ఆలపించిన కీర్తనలు అందరినీ భక్తిసాగరంలో ముంచెత్తాయి. చూడరమ్మ సతులాల, తందనాన అహి, తిరుమగలగిరిరాయ... వంటి కీర్తనలను వినసొంపుగా ఆలపించి ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథి సినీనటుడు తనికెళ్ల భరణి విచ్చేసి గాయనీగాయకులను అభినందించారు. ప్రముఖ దంత వైద్యురాలు డా.సునీత నల్లూరికి "దరహాస శిల్పిని", దంతవైద్యులు డా.రామకృష్ణ నల్లూరికి "దంత ధన్వంతరి" బిరుదులను అన్నమాచార్య భావనా వాహిని తరుపున డా.శోభరాజు అందజేశారు.


సమ్మోహనం...శాస్త్రీయ నృత్యాభినయం



శాస్త్రీయ నృత్యప్రదర్శనలు

మాదాపూర్, న్యూస్‌టుడే: పల్లె అందాలు సింగారించుకున్న శిల్పారామంలో శనివారం సాయంత్రం కళాకారుల శాస్త్రీయ నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. లయబద్ధంగా పాదాలు కదుపుతూ, చక్కటి హావభావాలను ప్రదర్శిస్తూ కళాకారులు చేసిన నృత్యం సమ్మోహనంగా సాగింది. బెంగళూరు నుంచి విచ్చేసిన ఆశకుమార్ బృందం భరతనాట్య నృత్యాంశాలతో అందరినీ అలరించారు. వారు ప్రదర్శించిన రాజరాజేశ్వరి అష్టకం, ఘం గణపతి అంశాలు నయనానందకరంగా సాగాయి. నగరానికి చెందిన ఎంఎస్ఎల్ ప్రవీణ బృందం కూచిపూడి నృత్యంతో కనువిందు చేశారు. వినసొంపైన కీర్తనలకు అనుగుణంగా కళాకారులు చూడముచ్చటైన నృత్యాభినయంతో చూపరులను మంత్రముగ్ధుల్ని చేశారు.





కాంటినెంటల్ ఆసుపత్రికి పురస్కారం

మాదాపూర్: గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని కాంటినెంటల్ హాస్పిటల్‌కు బెస్ట్ హాస్పిటల్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన జి- స్పార్క్ సదస్సులో శనివారం అవార్డును ప్రకటించారు. ఆసుపత్రిలో పాటిస్తున్న ఇన్ఫెక్షన్ నివారణ, నియంత్రణ చర్యలకు పురస్కారం దక్కింది. జి-స్పార్క్ సదస్సు ఛైర్మన్ డా. రంగారెడ్డి, వైస్ ఛైర్మన్ బి.జె.రావు చేతుల మీదుగా కాంటినెంటల్ హాస్పిటల్స్ వ్యవస్థాపక ఛైర్మన్ డా. గురు ఎన్ రెడ్డి, డా. రఘు ఎన్ రెడ్డి అవార్డును అందుకున్నారు.

తాజ్‌కృష్ణలో ఆకృతి ఎలైట్ ప్రదర్శన



ఆభరణాలను చూపుతున్న శశినెహతా

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణలో మూడు రోజుల ఆకృతి ఎలైట్ వస్త్రోత్పత్తుల ప్రదర్శన కొనసాగుతోంది. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, ఉత్పత్తులను ఏర్పాటుచేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వస్త్రోత్పత్తిదారులు తమ ప్రాంతాల్లో పేరుగాంచిన దుస్తుల రీతులను ఇక్కడ ప్రత్యేకంగా ప్రదర్శించారు. చేనేత, ఖాదీ వస్త్రాలతోపాటు డిజైనర్ దుస్తులు, శుభకార్యాలకు అనుగుణంగా ఉండే దుస్తులు, గృహాలంకరణ ఉత్పత్తులను ఏర్పాటుచేశారు. ప్రదర్శన నిర్వాహకురాలు శశినెహతా మాట్లాడుతూ ఈ నెల 6 ఆదివారం వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుదని, ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు.



కుత్బుల్లాపూర్


మాట్లాడుతున్న ఏసీపీ రాములు, సీఐలు

ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రోత్సవాలు మండపాల నిర్వాహకులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని పేట్‌బషీరాబాద్ ఏసీపీ కె.రాములు సూచించారు. పేట్‌బషీరాబాద్ ఠాణాలో శనివారం మండపాల నిర్వాహకులు, డీజే యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో డీజేలు వాడొద్దన్నారు. పేట్‌బషీరాబాద్ సీఐ కె.విజయవర్ధన్, శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై ఎంపీ సమీక్ష


కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఈటల రాజేందర్


షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 10 లక్షల సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గాజులరామారంలోని మహారాజా గార్డెన్ ఫంక్షన్‌హాలులో శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ భాజపా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఎక్కువ మొత్తంలో సభ్యత్వాలను నమోదు చేయాలని సూచించారు.

ఇరవై ఏళ్లు నిండకుండానే చోరీల బాట

ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తూ జల్సాలు

నిజాంపేట, న్యూస్‌టుడే: పట్టుమని 20 ఏళ్లు నిండని కుర్రాళ్లు ముఠాగా ఏర్పడి ఖరీదైన బైక్‌ల చోరీలకు పాల్పడుతున్నారు. దొంగిలించిన వాహనాలను అమ్మి..వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. వారి వ్యవహారాన్ని బాచుపల్లి పోలీసులు ఆటకట్టించారు. ముగ్గురి నుంచి 8 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వారిలో ఓ మైనర్ ఉండటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు గ్రామానికి చెందిన పామర్తి హిమాన్షు (19) నిజాంపేట భండారీ లేఅవుట్‌లో, మధ్యప్రదేశ్‌కు చెందిన బాగేలి అనిల్ (19) బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లో ఉంటున్నారు. నిజాంపేటకే చెందిన మరో బాలుడు (16)తో స్నేహం కుదిరింది. వీరంతా విద్యార్థులైనా జల్సాలకు అలవాటు పడ్డారు. ఖరీదైన బైక్‌లు ఎక్కడ పార్కింగ్ చేసి ఉన్నా.. నిమిషాల్లోనే మాయం చేస్తారు. ఇప్పటి వరకు నగరంలోని వేర్వేరు ఠాణాల పరిధిలో వాహనాలను ఎత్తుకెళ్లి సరదాలు తీర్చుకుంటున్నారు. తాజాగా కేపీహెచ్‌బీకాలనీ ఠాణాలో 6, బాచుపల్లి, రామచంద్రాపురం ఠాణాల్లో ఒక్కోటి చొప్పున 8 ఖరీదైన బైక్‌లు దొంగిలించారు. వాటి విలువ రూ.12 లక్షలకు పైనే ఉంటుంది. శనివారం బాచుపల్లి చౌరస్తాలో పోలీసులకు చిక్కారు. సరైన పత్రాలు లేకపోవడంతో విచారించగా.. వారి బాగోతం వెలుగులోకి వచ్చింది. వాహనాలను స్వాధీనం చేసుకుని హిమాన్షు, అనిల్‌ను న్యాయస్థానంలో హాజరుపరచగా.. బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించారు. బాచుపల్లి డీఐ తిమ్మప్ప, సీఐ ఉపేందర్‌ల బృందాన్ని కూకట్‌పల్లి ఏసీపీ కె.శ్రీనివాసరావు అభినందించారు.

ఉలికిపడకే మనసా.. కుదుటపడేలా భరోసా


ఈనాడు, హైదరాబాద్

ప్రారంభమైన ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

ప్రతి వ్యక్తికి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యం. ఉరుకుల పరుగుల జీవితంలో తీవ్ర ఒత్తిడి కారణంగా చాలామంది ఏదో ఒక మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. దానిని నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్ర కుంగుబాటుకు దారి తీసి చివరికి ఆత్మహత్యలకు కారణమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రవారం నుంచి ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించనున్నారు.

ఈ లక్షణాలు ఉంటే..

● అతిగా భయపడటం, ఆందోళన, అనుమానం ● తనలో తాను నవ్వుకోవడం, మాట్లాడుకోవడం ● నిరాశ, నిస్సహాయతతో కూడిన అనుభూతి ● చిరాకు, మతిమరుపు, అల్ప స్వభావం ● ప్రతికూల ఆలోచనలు నియంత్రించలేకపోవడం ● ఆకలి, నిద్ర లేమి, లైంగిక నిరాసక్తి ● మంచి చెడుల మధ్య విచక్షణ జ్ఞానం కోల్పోవడం ● ఎవరికి వినిపించని మాటలు తనకి వినిపించడం ● సమాజానికి దూరంగా ఉండటం.

సామాజిక బిడియంతో చాలామంది మానసిక ఇబ్బందులను బయటకు చెప్పుకొనేందుకు ఇష్టపడరని, చికిత్సతో నివారించవచ్చునని పేర్కొంటున్నారు.

మానసిక రుగ్మతలకు కారణాలు...

● న్యూరో ట్రాన్స్‌మీటర్లు.. నాడికణాలు ఒకదానితో మరొకటి సంకేతాలు పంపించుకోవడంలో సహాయపడతాయి. వీటిలో సమతుల్యం లోపిస్తే మానసిక సమస్యలకు దారితీస్తుంది.

● కుటుంబంలో ఒకరికి మానసిక అనారోగ్య లక్షణాలు ఉంటే మిగతా సభ్యులు కూడా వాటి బారిన పడే అవకాశం ఎక్కువ. అయితే అందరిలో ఈ సమస్య వస్తుందని కచ్చితంగా చెప్పలేం.

● అంటురోగాలు, మెదడు భాగాల్లో లోపాలు కూడా మానసిక రుగ్మతలకు దారితీస్తాయి. వ్యక్తి ఆలోచన విధానం, పరిసరాలు, పరిస్థితులు, అలవాట్లు, రోగాలు కూడా దోహదం చేస్తాయి.

● మానసిక సమస్యల్లో కుంగుబాటు, తీవ్రమైన ఆత్రుత, బైపోలార్ డిజార్డర్, మానియా, స్కిజోఫ్రీనియా ప్రధానమైనవి.

భయపడొద్దు.. బయటపడొచ్చు..

– అనిత రాయిరాల, సూపరింటెండెంట్

మారుతున్న జీవనశైలి, ఒంటరి జీవితాలతో చాలామంది మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుంగుబాటు పెద్ద ముప్పుగా మారుతోంది. వ్యాధి తీవ్రతకు అనుగుణంగా మందులు వాడటం చాలా ముఖ్యం. కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ, ఇంటర్ పర్సనల్ థెరపీలతో నయం చేయవచ్చు. ఈ వారోత్సవాల ద్వారా ప్రజలకు మానసిక సమస్యలపై చైతన్యం చేయడంతోపాటు చికిత్సలు అందిస్తాం.

సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు

షాపూర్‌నగర్: గాజులరామారం డివిజన్ సుభాష్‌చంద్రబోస్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరయ్యాయి. స్థానికంగా పలు వీధుల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. బస్తీ వాసులు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొలను హనుమంత్‌రెడ్డిని ఆశ్రయించారు. ఆయన సమస్యను మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లడంతో రూ.15 లక్షలు మంజూరు చేయించారు. శనివారం బస్తీ వాసులు హనుమంత్‌రెడ్డిని సన్మానించారు.

పోలీసులకు వినతులు

షాపూర్‌నగర్: డీజేలను నిషేధిస్తూ పోలీసులు తీసుకున్న నిర్ణయంతో.. డీజేపై ఆధారపడ్డ వేలాదిమంది రోడ్డున పడతామని కుత్బుల్లాపూర్ మండల మైఫ్రెండ్స్ సౌండ్ అండ్ లైటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పోలీసులకు వినతిపత్రాలు సమర్పించారు.

వెంకటస్వామి జయంతి

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి జయంతిని శనివారం జగద్గిరిగుట్టలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆక్రమణల కూల్చివేత

షాపూర్‌నగర్: గాజులరామారం దేవేందర్‌నగర్‌లోని మద్దెలకుంటలో వెలిసిన ఆక్రమణలను శనివారం మండల రెవెన్యూ, నీటిపారుదల శాఖ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నేలమట్టం చేశారు. స్థానికంగా 335 సర్వే నెంబరులో 11 ఎకరాల విస్తీర్ణంలో మద్దెలకుంట చెరువు విస్తరించి ఉంది. ఈ స్థలంలో కొంత పట్టాభూమి ఉన్న వ్యక్తి.. ఏడాదికాలంగా కుంటను పూడ్చి ప్రహరీ నిర్మించారు. కొంతస్థలంలో నిర్మాణాలు వెలిశాయి. శనివారం ప్రహరీని నేలమట్టం చేశారు. ఇదే స్థలంలోని పలు నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఆర్ఐ ఖలీం, నీటిపారుదల శాఖ ఏఈ రామారావు పాల్గొన్నారు.

తాగిన మైకంలో చేయి కోసుకున్న యువకుడు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: తాగిన మైకంలో ఓ యువకుడు చేయి కోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. జగద్గిరిగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. వెంకటేశ్వరనగర్ నివాసి సాయికుమార్(23) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం రాత్రి మత్తులో తన చేయి కోసుకుని వీధులగుండా నడుచుకుంటూ వెళ్లాడు. తీవ్ర రక్తస్రావంతో ఓ ఇంటి ఎదుట అపస్మారక స్థితిలో పడిపోయాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు.

యువతి అదృశ్యం

దుండిగల్, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులు కిరాణా దుకాణానికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఓ యువతి అదృశ్యమైంది. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సతీష్ తెలిపిన వివరాలు.. రాజస్థాన్ రాష్ట్రం పాలీ జిల్లాకు చెందిన యువతి కుటుంబ సభ్యులతో కలిసి 9 నెలల క్రితం నగరానికి వలస వచ్చి సారెగూడెంలో నివాసముంటున్నారు. వీరు గణేష్ విగ్రహాలు తయారు చేస్తుంటారు. ఈ నెల 4న మధ్యాహ్నం కుటుంబ సభ్యులు గండిమైసమ్మ చౌరస్తాలోని కిరాణా దుకాణానికి వెళ్లారు. వారు తిరిగి ఇంటికి వచ్చేసరికి యువతి ఇంట్లో కనిపించలేదు. స్థానికంగా గాలించినా ఆచూకీ లభించకపోవడంతో ఫిర్యాదు చేశారు.

సంజయ్‌గాంధీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు నేడు

షాపూర్‌నగర్: రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీ నగర్ (గుబురుగుట్ట) సంక్షేమసంఘం ఎన్నికలు ఆదివారం జరుగనున్నాయి. మొత్తం 690 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. సంక్షేమసంఘం అధ్యక్షుడి కోసం ఏర్వ సత్యనారాయణ, బండారు నారాయణ, ఆంజనేయులు పోటీపడుతున్నారు.

పూలు పేర్చి.. ఆడిపాడి

ఘనంగా బతుకమ్మ వేడుకలు

దుండిగల్, కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మలను రకరకాల పూలతో అందంగా తీరిదిద్దుతున్నారు. రాయల్ డిగ్రీ కళాశాలలో బతుమ్మవేడుకలు అలరించాయి. తీరొక్క పూలతో బతుమ్మలను అలంకరించారు. విద్యార్థినులు, అధ్యాపకులు ఆటపాటలతో సందడిచేశారు. ఆకర్షణీయంగా తీర్చిద్దిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల డైరెక్టర్లు సీహెచ్ గోవింద రెడ్డి, ఎన్.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీఎం కళాశాలలో


మల్లంపేటలో బతుకమ్మల నిమజ్జనం


చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాలలో..


చింతల్ రాయల్ డిగ్రీ కళాశాలలో..

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన కౌన్సిలర్



దుండిగల్, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ భారాస నాయకుడు, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ తన జన్మదినం సందర్భంగా శనివారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. ఆయన ఆశీస్సులు పొందినట్లు తెలిపారు.

వైద్య కళాశాలకు మృతదేహం



నిజాంపేట, న్యూస్‌టుడే: అనారోగ్యంతో చనిపోయిన మహిళ మృతదేహాన్ని, ఆమె కుటుంబసభ్యులు వైద్య కళాశాలకు అందజేశారు. మియాపూర్ పరిధి మదీనాగూడకు చెందిన సంఘమనేని హన్మంతరావు భార్య విజయలక్ష్మీ (78) శనివారం మృతిచెందారు. విద్యార్థుల పరిశోధనల నిమిత్తం కుటుంబసభ్యులు ఆమె మృతదేహానికి బాచుపల్లిలోని మమత వైద్యకళాశాలకు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికృష్ణ, వైస్ ప్రిన్సిపల్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

షాపూర్‌నగర్, దుండిగల్, పేట్‌బషీరాబాద్, నిజాంపేట, జీడిమెట్ల న్యూస్‌టుడే: కత్బుల్లాపూర్ పరిధిలోని పలు దేవాలయాల్లో దశరా ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మహిళలు కుంకుమ పూజలు చేస్తున్నారు. పలు దేవాలయాల్లో సామూహిక పారాయణం చేస్తున్నారు. గురువారం ఆలయాలు, మండపాల్లో అన్నపూర్ణ మాతగా అలంకరించారు. గాజులరామారంలోని చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారిని శనివారం అన్నపూర్ణాదేవిగా అలంకరించారు.


అన్నపూర్ణాదేవిగా చిత్తారమ్మ


వైష్ణవీదేవి అలంకరణలో వెన్నెలగడ్డ పోచమ్మ


కుమారిదేవి అలంకారంలో..


బాచుపల్లి సాయి అనురాగ్‌కాలనీలో


ఎన్సీఎల్ కాలనీ నార్త్ నోబుల్ పార్కులో..


దుండిగల్‌లో పూజలు చేస్తున్న గణపతి సచ్చిదానంద స్వామీజీ


చింతల్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..


పేట్‌బషీరాబాద్‌లోని రామాలయంలో..


కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

మెట్రో సాధించే వరకు పోరాటం: ఎమ్మెల్యే


క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యుడు వివేకానంద్‌తో మెట్రో సాధన సమితి నేతలు

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: కేసీఆర్ తలపెట్టిన నార్త్ సిటీ మెట్రో సాధించే వరకు పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ తెలిపారు. మేడ్చల్ మెట్రో సాధన సమితి నేతలు ఆదివారం జీడిమెట్ల గాంధీ విగ్రహం వద్ద మహాధర్నా తలపెట్టారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మద్దతు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదారాబాద్ నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేసీఆర్.. జేబీఎస్ మీదుగా తూంకుటం, ప్యారడైజ్ మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైల్ విస్తరణ చేయాలని భావించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. మెట్రో సాధన కోసం తనవంతు కృషి ఉంటుందని హామీ ఇచ్చారు.

కాటమయ్య కిట్లు అందజేత

పేట్‌బషీరాబాద్: కుల వృత్తులను నమ్ముకున్న వారికి గత భారాస ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్, బాచుపల్లి, దుండిగల్ మండలాలకు చెందిన 14 మంది కల్లుగీత కార్మికులకు జిల్లా ఎక్సైజ్ శాఖ ద్వారా కాటమయ్య కిట్లు మంజూరయ్యాయి. క్యాంపు కార్యాలయంలో శనివారం వాటిని లబ్ధిదారులకు అందజేశారు. ఎక్సైజ్ సీఐ యాదయ్య, బీసీ కార్పొరేషన్ అధికారులు, గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.